నిజాల నిగ్గు తేల్చే

# చర్చ

తెలుగు దిన పత్రిక

తెలంగాణ , సంపుటి : 28 సంచిక : 58 ఆదివారం, నవంబర్ 23, 2025 , పేజీలు - 12 వెల : 2/-


**నిత్యసత్యం**

అసూయతో బతికేవారికి
సరైన నిద్ర ఉండదు.
అహంకారంతో బతికేవారికి
సరైన మిత్రులుండరు.
అనుమానంతో బతికేవారికి
సరైన జీవితమే ఉండదు.


## విలేకరులు కావలెను

నిజాల నిగ్గు తేల్చే చర్చ తెలుగు దిన పత్రిక

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155




సత్యసాయి ఆశిస్సులతో

## అగ్రస్థానానికి భారత్

**సత్యసాయి విద్యాసంస్థ స్నాతకోత్సవంలో ఉపరాష్ట్రపతి**

**సాయ సమాధి వద్ద నివాళి అర్పించిన రాధాకృష్ణన్**

**పుట్టపర్తి,నవంబర్ 22 :** సత్యసాయి ఆశీస్సులతో 2047 నాటికి భారత్ అగ్రస్థానానికి చేరుతుందని ఆశిస్తున్నట్టు ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ తెలిపారు. సత్యసాయి విద్యాసంస్థ స్నాతకోత్సవంలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవంలో ఉప రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నవంబర్ 22 విశిష్టత గురించి సీఎం చెప్పగానే వస్తానని చెప్పా. ఇప్పటికే దేశంలో ముగ్గురు ప్రముఖులు పుట్టపర్తిని

మిగతా2లో...

విశ్వప్రేమకు ప్రతిరూపం

## సత్యసాయి

**● సాయి బోధనలు లక్షల మందికి మార్గనిర్దేశనం**

**● పుట్టపర్తి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము**



**పుట్టపర్తి,నవంబర్ 22 :** సత్యసాయి మహాసమాధిని దర్శించుకోవడం తన అదృష్టమని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో నిర్వహించిన శ్రీసత్యసాయి శత జయంతి వేడుక ల్లో ఆమె పాల్గొన్నారు. సాయి కుల్వంత్ హాలులో సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్న అనతంరం రాష్ట్రపతి ప్రసంగించారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారు. ఆయన బోధనలు లక్షల మందికి మార్గం చూపాయి. ఆయన సందేశంతో కోట్ల మంది భక్తులు మానవ సేవ చేస్తున్నారు. సత్యసాయి ట్రస్టు ద్వారా ఎంతో మందికి వైద్య సేవలు అందించారు. ఈ ట్రస్టుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపు తున్నానని రాష్ట్రపతి అన్నారు. పుట్టపర్తి సత్యసాయి

మిగతా2లో...

పెన్నే కదాని తృణీకరిస్తే

## గన్నై కూల్చింది

**కవులు, కళాకారులతోనే తెలంగాణ సాకారం**

**ఉద్యమకారులను నాటి పాలకులు విస్మరించారు**

**చదువుకోని అందెశ్రీ రాష్ట్ర గీతం అందించిన ఘనుడు**

**ఆయన లేకుండా తెలంగాణ ఉద్యమసభలు లేవు**

**అందెశ్రీ సంస్మరణ సభలో సిఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,నవంబర్ 22:** తెలంగాణ మలిదశ ఉద్యమంలో కవులు, కళాకారులు కీలక పాత్ర పోషించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వారే ముందుండి ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లారని అన్నారు. వారు లేకుంటే తెలంగాణ లేదని అన్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పా టు చేసిన అందెశ్రీ సంతాప సభలో సీఎం ప్రసంగి ంచారు. ఉద్యమానికి కవులు,

మిగతా2లో...

తెలంగాణలో డిసిసి అధ్యక్షుల

## నియామకాలు

**ఎమ్మెల్యేలకు పలుచోట్ల పార్టీ అధ్యక్ష బాధ్యతలు**




**రాష్ట్రపతికి గవర్నర్,**

## సిఎంల వీడ్కోలు

**రేవంత్‌తో మధ్యప్రదేశ్ సిఎం యాదవ్ భేటీ**



**హైదరాబాద్,నవంబర్ 22 :** హైదరాబాద్‌లో రాష్ట్రపతి దరౌపది ముర్ము పర్యటన ముగిసిం ది. ఒకరోజు పర్యటన కోసం వచ్చిన ఆమె శనివారం మధ్యాహ్నం ఇక్కడి నుంచి పుట్టపర్తికి

మిగతా2లో...

ప్రపంచ సంరక్షుడిగా

## హిందూ సమాజం

**● హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచానికే ప్రమాదం**

**● ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్**



**ఇంఫాల్,నవంబర్ 22:** ప్రపంచాన్ని నిలబెట్టడం లో హిందూ సమాజం కీలకమని రాష్ట్రీ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచానికే ఉనికి ఉండదని పేర్కొన్నారు. ప్రపంచంలోని ప్రతి దేశం అన్ని రకాల పరిస్థితులను చూసిందని, యునాన్ (గ్రీస్) మిస్ర్ (ఈజిప్టు), రోమ్ వంటి సామ్రాజ్యా లు, నాగరికతలు కనుమరుగైనా హిందూ సమాజం చెక్కుచెదరలేదని చెప్పారు. జాతుల మధ్య ఘర్షణలతో ఇటీవల కాలంలో అట్టుడికిన మణిపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మోహన్ భాగవత్ మాట్లాడుతూ, హిందూ సమాజం ధర్మానికి ప్రపంచ సంరక్షుడిగా ఉందన్నారు. భారత్ అంటే అమర నాగరికతకు పేరని, సమాజంలో అలాంటి నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నందునే హిందూ కమ్యూనిటీ చెక్కుచెదరకుండా ఉందని,

మిగతా2లో...



## దేశ అభివృద్ధిలో మైలురాయి

**- కొత్త లేబర్‌కోడ్‌పై చంద్రబాబు వ్యాఖ్య**

**అమరావతి, 22 :** కొత్త లేబర్ కోడ్స్.. భారత అభివృద్ధి దిశలో మైలురాయి అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. 1991 ఆర్థిక సంస్కరణల తర్వాత అత్యంత కీలక మార్పులుగా ఇవి నిలుస్తాయని చెప్పారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా

మిగతా2లో...

స్థానిక ఎన్నికల్లో 50శాతం మించకుండా

## రిజర్వేషన్లు

**- పంచాయితీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ**

**హైదరాబాద్,నవంబర్ 22:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై జరుగుతున్న చర్చకు రేవంత్ సర్కార్ తెర దింపింది. తాజాగా ఇందుకు సంబంధించిన జీవోను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లు ఖరారు చేసింది. ఈ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా మార్గదర్శకాలు జారీ చేసింది. రిజర్వేషన్ల ఖరారు కోసం పంచా యతీ రాజ్ శాఖ జీవో విడుదల చేసింది. పంచాయతీరాజ్ జీవో ప్రకారం రిజర్వేషన్ల ను జిల్లా కలెక్టర్లు ఖరారు చేయనున్నారు. 50శాతం రిజర్వేషన్లు

మిగతా2లో...

## అన్నపూర్ణ స్టూడియోను సందర్శించిన భట్టి

**- ఫిల్మ్, మీడియాలో విద్యార్థుల సృజనాత్మకతకు ఫిదా**

**- అక్కినేని నాగార్జున దంపతుల పట్టుదలకు అభినందన**



**హైదరాబాద్,నవంబర్ 22 :** 2047నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉం దని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈ లక్ష్యంలో చిత్ర పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ భవిష్యత్తును నిర్మించడంలో చిరంజీవి, అక్కినేని నాగార్జున వంటి సీనియర్ సినీ దిగ్గజాల మద్దతు కోసం మేము ఎదురుచూస్తున్నామని అన్నారు. మంగళవారం అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్ ఫిల్మ్ / మీడియాను సందర్శించి విద్యార్థుల సృజనాత్మకతను ప్రశంసించారు. 1970లో కనీస మౌలిక సదుపాయాలు లేని ఈ ప్రాంత ంలో దిగ్గజ అక్కినేని నాగేశ్వరరావు అన్నపూర్ణ స్టూడియోలను ఎలా స్థాపిం చారో, అప్పటి నుండి అది హైదరా బాద్‌లోని అత్యంత ముఖ్యమైన సాం స్కృతిక మరియు సినిమాటిక్ ల్యాండ్ మార్క్‌లలో ఒకటిగా ఎలా ఎదిగిందో గుర్తుచేసుకుంటూ, సంస్థ యొక్క గొప్ప వారసత్వాన్ని భట్టి విక్రమార్క ప్రశంసించారు. అన్నపూర్ణ కళాశాలలో ప్రపంచ స్థాయి చలనచిత్ర విద్య ద్వారా ఈ దార్శనికతను ముందుకు తీసుకెళ్లడంలో నాగార్జున అక్కినేని, అమల అక్కినేని విజన్ ను ఆయన అబినందించారు.

మిగతా2లో...

అవయవాల ఇన్ఫెక్షన్ తో

## యువతి మృతి...

**- వరస మరణాలతో అంబేద్కర్ నగర్ కాలనీ విలవిల**

**- మృతులపై ఆరా తీయని ప్రభుత్వ యంత్రాంగం**




కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీకి చెంది న నక్క మోషే (లేటు ), నక్క సుజాత దంపతుల కుమార్తె నక్క బ్లెస్సి (18సం") అవయవాల ఇన్ఫెక్షన్ తో శుక్రవారం మృతి చెందింది.

మావోయిస్టు పార్టీకి

## మరో భారీ షాక్

**వరుస ఎన్‌కౌంటర్ల తరవాత 37మంది లొంగుబాటు**

**లొంగిపోయిన వారిలో కేంద్రకమిటీ సభ్యులు ఆజాద్**

**గణపతి తదితరులంతా అజ్ఞాతం వీడి రావాలన్న డిజిపి**



## పెన్నే కదాని తృణీకరిస్తే గన్నై కూల్చింది

(మొదటి పేజీ తరువాయి)

కళాకారులు ఇచ్చిన ఊపుతోనే తెలంగాణ సాకారమైందని, ఇది ఎవరూ కాదనలేని నిజమన్నారు. అంతేగాకాకుండా వారే తెలంగాణ ఉద్యమాన్ని భుజాన వేసుకుని మోసారని అన్నారు.. ఎన్నడూ బడికి వెళ్లని అందెశ్రీ అద్భుతమైన జయజయహే తెలంగాణ పాట రాశారు. బడికి వెళ్ళని అందె శ్రీ రాసిన జయ జయ హే తెలంగాణ గీతం రాసిన చరిత్ర తెలంగాణకు ఉంది అని రేవంత్ తెలిపారు. బాధతో.. ఉద్వేగంతో చెప్తున్నా.. తెలంగాణ రాష్ట్ర ప్రజలు జయ జయ హే తెలంగాణ పాటకు గౌరవం దక్కాలని కోరుకున్నారు. ఉద్యమంలో ప్రతి నాలుక మీద, ప్రతి వేదిక మీద జయ జయ జయహే తెలంగాణ పాట నిలిచింది.. తెలంగాణ గీతం స్ఫూర్తి నింపిన కవులు, రచయితలను కించపరిచే విధంగా గత పాలకుల చర్యలు ఉన్నాయని సీఎం రేవంత్ అన్నారు.అందెశ్రీ పాట లేకుండా తెలంగాణ ఉద్యమంలో ఒక్క సభ కూడా జరగలేదని గుర్తు చేశారు. ఊరూరా పాటలతో అందెశ్రీ ఉద్యమానికి ఊపిరిలూదారని అన్నారు. కానీ, తెలంగాణ సాకారమైన తర్వాత ఆ పాట మూగబోయింది. ఆయనను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పాలకుల దృష్టిలో పదేళ్లు మూగబోయి ఉండొచ్చు కానీ.. తెలంగాణ ప్రజల గుండెల్లో నిత్యం గానమై నిలిచిందన్నారు. . తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వారిని కనుమరుగు చేసే ప్రయత్నం ఆనాడు జరిగిందన్నారు. కవి రాసే పెన్నుల మీద మన్ను కప్పితే.. అవి గన్నులై మొలకెత్తుతాయ్.. మీ గడీలను కుప్పకూలుస్తాయ్ అన్న నినాదాన్ని అందెశ్రీ నిజం చేశారని సిఎం రేవంత్ అన్నారు. ప్రజలు కోరుకున్న జయ జయహే తెలంగాణను.. రాష్ట్ర గీతంగా ప్రకటించడమే కాకుండా.. ప్రతి బడిలో పాడాలి, పాఠ్య పుస్తకాల్లో రాయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. తెలంగాణ ప్రజలు ఎంత అమాయకంగా కనిపిస్తారో.. అంత చైతన్యవంతులని తెలంగాణ ఉద్యమమే రుజువు చేసిందన్నారు.ఈ గడ్డ మీద ప్రజలు అహంకారాన్ని, అధిపత్యాన్ని సహించలేరని, అందుకు నడుస్తున్న చరిత్రే సాక్షాత్కారమని అన్నారు. ఎన్ని వజ్రాలు ఉన్నా.. కోహినూరు వజ్రం ప్రత్యేకం. అలాగే ఎందరు కవులు ఉన్నా.. డా.అందెశ్రీ ప్రత్యేకంఅని సీఎం అన్నారు. తెలంగాణ ప్రాంతం ఎంత ప్రేమ చూపిస్తుందో.. అంతే పోరాటాన్ని కూడా చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలు, కవులు, కళాకారులూ ఎన్నో పోరాటాలు చేశారు.. గతంలో నిజాం సర్కార్ వాళ్ళను సైతం ఎదురొడ్డి పోరాడిన చరిత్ర తెలంగాణకు ఉందని సీఎం చెప్పారు.

## స్థానిక ఎన్నికల్లో 50శాతం మించకుండా రిజర్వేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

దాటకుండా ఎస్సీ , ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది. తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన ఈ జీవో ప్రకారం బీసీలకు సర్పంచ్, వార్డు స్థానాల్లో 23 శాతం రిజర్వేషన్లు దక్కనున్నాయి. ఇదిలావుంటే వచ్చే వారంలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. జిల్లా స్థాయిలో ఎన్నికల ఏర్పాట్లు, అధికారులు చేపట్టాల్సిన బాధ్యతలు, భద్రతా చర్యలు, పోలింగ్ ఏర్పాట్లపై ఈ సమావేశంలో స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, ఈసీ చర్యలు అధికార యంత్రాంగాన్ని ఉత్సాహపరుస్తున్నాయి. మరోవైపు.. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సన్నాహాలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇటీవల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ రాణి కుమిదిని, చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ.. గత ఎన్నికల నిర్వహణలో ఎదురైన అనుభవాలను పరిగణనలోకి తీసుకుని, శాంతిభద్రతల నిర్వహణ సులభతరం చేయడానికి ప్రతి జిల్లాలో ఎన్నికలను మూడు దఫాలుగా నిర్వహించాలని ప్రతిపాదించారు. అంతేకాకుండా ఒక ప్రాంతంలోని ఎన్నికలు పూర్తయిన తర్వాత, మరొక ప్రాంతంలో ఎన్నికలకు మధ్యలో రెండు రోజుల విరామం ఉండాలని డీజీపీ అభిప్రాయపడ్డారు. ఈ విరామం వలన సిబ్బందికి, భద్రతా బలగాలకు తగిన సమయం లభిస్తుందని, బందోబస్తు నిర్వహణ మరింత సమర్థవంతంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికలు పూర్తయిన రోజు ఫలితాలు సాయంత్రం ప్రకటిస్తున్న నేపథ్యంలో ర్యాలీలు నిర్వహించే అవకాశం ఉన్నందున రెండు రోజుల విరామం అవసరమని స్పష్టం చేశారు.

## మావోయిస్టు పార్టీకి మరో భారీ షాక్

**హైదరాబాద్,నవంబర్ 22 :** మావోయిస్టు పార్టీకి మరో భారీ షాక్ తగిలింది. వరుస ఎన్‌కౌంటర్ల తరవాత తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట 37 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 25 మంది మహిళా మావోలు ఉండగా.. 12 మంది పురుషులు ఉన్నారు. లొంగిపోయిన వారిలో మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులు వంటి పలువురు అగ్రనేతలు ఉన్నారు. లొంగుబాటు సందర్భంగా మావోయిస్టుల నుంచి పోలీసులు భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. 303 రైఫిల్స్, జీ-3 రైఫిల్స్, ఎకె47లు, భారీగా బు÷-లలెట్స్ స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యల సాంబయ్య అలియాస్ ఆజాద్, నారాయణ అలియాస్ రమేశ్, సోమ్‌దా అలియాస్ ఎర్ర ఉన్నట్లు డీజీపీ వెల్లడించారు. మిగతా 34 మంది మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారని తెలిపారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు డివిజనల్ కమిటీ సభ్యులు, తొమ్మిది మంది ప్రాంతీయ కమిటీ సభ్యులు, 22 మంది దళ సభ్యులు ఉన్నట్లు చెప్పారు. అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు వీరంతా జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకొచ్చినట్లు డీజీపీ వెల్లడించారు. లొంగిపోయిన వారంతా తమ ఆయుధాలను కూడా అప్పగించినట్లు తెలిపారు. 37 మందికి తక్షణ సాయం కింద ఒక్కొక్కరికి రూ.25 వేలు అందజేశారు. ఆజాద్‌పై రూ.20 లక్షలు, అప్పాస్ నారాయణపై రూ.20 లక్షల రివార్డు ఉంది. వీరితోపాటు లొంగిపోయిన మావోయిస్టులందరిపైనా కలిపి మొత్తం రూ.1.41కోట్ల రివార్డు ఉంది. ఆ మొత్తాన్ని వారికే అందజేస్తాం అని తెలిపారు. తెలంగాణకు చెందిన వారికి ప్రభుత్వం ఇస్తున్న పునరావాస ప్యాకేజీ అందిస్తాం. మిగతావాళ్లు కూడా తొందరగా లొంగిపోవాలని సూచిస్తున్నాం అన్నారు. తెలంగాణకు చెందిన మరో 59 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారు. వారిలో ఐదుగురు కేంద్ర కమిటీ సభ్యులు ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, పాక హనుమంతు అలియాస్ గణెళిశ్,బడె చొక్కారావు అలియాస్ దామోదర్ ఉన్నారు. అంతేకాకుండా రాష్ట్ర కమిటీలో 10 మంది ఉన్నారు. వీళ్లంతా వీలైనంత త్వరగా లొంగిపోవాలని సూచిస్తున్నాం అని డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. మావోల లొంగుబాటు సందర్భంగా ఆయన పలు అంశాలు వివరించారు. ఏ రకంగా బయటికి వచ్చినా.. మావోయిస్టులను అన్ని విధాలుగా ప్రభుత్వం చూసుకుంటుందని డీజీపీ అన్నారు. మీడియా ద్వారా వచ్చినా, ప్రభుత్వ ఉద్యోగులు ద్వారా వచ్చినా, రాజకీయ నాయకుల ద్వారా వచ్చినా తాము స్వాగతిస్తామని డీజీపీ పేర్కొన్నారు. మావోయిస్టులు పార్టీ పరంగా విబేధాలు, ఆరోగ్య కారణాలు, ఇలా అనేక కారణాలతో బయటికి వస్తున్నారని డీజీపీ తెలిపారు. 'తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడుగా ఉన్న ఆజాద్ 30 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్నాడు. ములుగు జిల్లాకు చెందిన ఆజాద్ మీద రూ.20లక్షల రివార్డ్ ఉంది. అప్పాసి నారాయణ మీద రూ.20లక్షలు రివార్డ్ ఉంది. మిగతా వారికి రూ.25 వేలు చొప్పున ఇస్తున్నామని డీజీపీ తెలిపారు. 11 నెలల్లో 465మంది మావోయిస్టులు లొంగిపోయారని, వీరిలో 59మంది తెలంగాణకు చెందిన వారని డీజీపీ వెల్లడించారు.

## 5లక్షల కోట్ల భూములకు రెక్కలు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలో.. అజామాబాద్ పారిశ్రామిక భూములను క్రమబద్ధీకరించినప్పుడు.. ఎస్ఆర్ఓ రేట్ల కంటే 100శాతం నుంచి 200 శాతం అధికంగా వసూలు చేయాలని ఒక చట్టం చేశాం. కానీ, కాంగ్రెస్ కేవలం 30 శాతానికే అప్పగించాలని చూస్తోంది. 7 రోజుల్లో దరఖాస్తులు 7 రోజుల్లో ఆమోదాలు 45 రోజుల్లో పూర్తి క్రమబద్ధీకరణ ఎవరికి లాభం చేకూర్చడానికి ఈ వేగవంతమైన పక్రియ అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు తీరని నష్టం చేస్తున్నారు. రెండు సంవత్సరాల బ్జడెట్‌కు సరిపడా నిధులు వచ్చే నిర్ణయాన్ని ఏకపక్షంగా ఎలా తీసుకుంటారని నిలదీసారు. మంత్రిమండలి, అసెంబ్లీలో చర్చించకుండా ఎలా నిర్ణయం తీసుకుంటారు? రూ.లక్షల కోట్ల విలువైన భూములను ఆగమేఘాల మీద ఎలా అప్పగిస్తారు? రెండు నెలల్లోనే పక్రియ అంతా పూర్తి చేయటం వెనుక కుట్ర ఏమిటి? భూములను బహిరంగ మార్కెట్‌లో వేలం వేస్తే.. రూ.5లక్షల కోట్లు వస్తాయి. ప్రభుత్వ అవసరాలకు కూడా భూమి లేకుండా ఎలా విక్రయిస్తున్నారు.

## రాష్ట్రపతికి గవర్నర్, సిఎంల వీడ్కోలు

(మొదటి పేజీ తరువాయి)

బయలుదేరి వెళ్లారు. బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సిఎం రేవంత్ రెడ్డిలు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సిఎం ము÷-మకు జ్ఞాపికను బహూకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మేయర్ విజయలక్ష్మి కూడా పాల్గొన్నారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లో సిఎం రేవంత్‌ను మధ్యప్రదేశ్ సిఎం మోహన్ యాదవ్ కలుసుకున్నారు. మర్యాదపూర్వకంగానే కలిసినట్లు తెలిపారు. యాదవ్‌ను సిఎం సాదరంగా ఆహ్వానించారు.

## 9 మంది నాన్ కేడర్ ఎస్పీల బదిలీ

**హైదరాబాద్, నవంబర్ 22 :**తెలంగాణలో తొమ్మిది మంది నాన్ క్యాడర్ ఎస్పీలను ప్రభుత్వం శనివారం బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇంటెలిజెన్స్ ఎస్పీలుగా పీ కరుణాకర్, ఎస్వీఎన్ శివరామ్, ఆర్ జగదీశ్వర్‌రెడ్డిని బదిలీ చేసింది. సైబరాబాద్ ఎస్‌బీ డీజీపీగా వైవీఎస్ సుధీంద్ర, సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీగా సాయిశ్రీ నియామకమయ్యారు. హైదరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీగా వి అరవింద్ బాబు, వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీగా ధార కవిత, గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్‌గా రవీందర్‌రెడ్డి, సీఐడీ ఎస్పీగా ఎన్ అశోక్ కుమార్ బదిలీ నియామకమయ్యారు. ఇది లా ఉండ గా శుక్రవారం ప్రభుత్వం 32 మంది ఐపీఎస్ అధికా రులను బదిలీ చేసిన విషయం తెలిసిందే. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ప్రభుత్వం ఉన్నతాధి కారుల బదిలీలు చేపట్టింది. 32 మంది అధికారులను బదిలీ చేస్తూ సీఎస్ రామకృష్ణారావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## పోలీసుల విచారణలో సహకరించని రవి

### విదేశీ సంస్థలపై సంబంధాలపై మౌనం

### మూడోరోజు ముగిసిన విచారణ




**హైదరాబాద్, నవంబర్ 22 :**సినిమాల పైరసీ కేసులో ఐ బొమ్మ ఇమంది రవి పోలీసుల విచారణ శనివారం మూడో రోజు ముగిసింది. ఐదు రోజుల కస్టడీలో భాగంగా ఇమంది రవికి ఏజెంట్లు, గేమింగ్ యాప్‌ల నిర్వాహకులతో ఉన్న సంబంధాలపై పోలీసులు ఆరా తీశారు. పైరసీకి ఎవరు సహకారం అందిస్తున్నారు.. తెర వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారనే విషయాలపై పోలీసులు ప్రశ్నించారు. సైబర్ నేరాలకు ఐ బొమ్మ సైట్‌ను నేరగాళ్లు వేదికగా మలుచుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. సినిమాల సేకరణ, సైట్‌లో అప్‌లోడ్‌కు సంబంధించిన వివరాలను పోలీసులు అడిగి తెలుసుకున్నారు. అయితే, విచారణలో పోలీసులకు రవి సహకరించడం లేదని సమాచారం. పోలీసులు అడిగిన ప్రశ్నలకు పొంతనలేని సమాధానాలు చెబుతున్నాడని తెలిసింది. యూజర్ ఐడీ, పాస్‌వర్డులు అడిగితే గుర్తు లేదు.. మరిచిపోయానని రవి సమాధానం చెప్పినట్లు సమాచారం. ఎథికల్ హ్యాకర్ల సహాయంతో హార్డ్‌డిస్కులు, పెన్ డ్రైవ్‌లను పోలీసులు ఓపెన్ చేస్తున్నారు. ఫ్రాన్స్, నెదర్లాండ్‌లో మెయిన్ సర్వర్లు ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు. బ్యాంక్ ఖాతాల విషయంలోనూ రవి నోరువిప్పలేదని.. రవి అకౌంట్ల వివరాలు ఇవ్వాలని పలు బ్యాంకులకు పోలీసులు మెయిల్ పంపారు.

## విశ్వప్రేమకు ప్రతిరూపం సత్యసాయి

(మొదటి పేజీ తరువాయి)

బాబా బోధనలు ఎంతోమందని ప్రభావితం చేశాయని అన్నారు. లక్షలాది మందికి మార్గం చూపాయని వ్యాఖ్యానించారు. పుట్టపర్తికి వచ్చిన రాష్ట్రపతికి సీఎం, మంత్రులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పుట్టపర్తిలోని పూర్ణచంద్ర ఆడిటోరియంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ముర్ము పాల్గొన్నారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారని కొనియాడారు. బాబా సందేశంతో కోట్లాదిమంది భక్తులు మానవ సేవ చేస్తున్నారని ప్రశంసించారు. సత్యసాయి ట్రస్టు ద్వారా ఎంతో మందికి వైద్య సేవలు అందించారని కీర్తించారు. ఈ ట్రస్టుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నానని ద్రౌపది ముర్ము పేర్కొన్నారు ఆమె వెంట ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఉన్నారు. అంతకుముందు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి చంద్రబాబు, లోకేశ్ ఘన స్వాగతం పలికారు.

## సత్యసాయి ఆశిస్సులతో అగ్రస్థానానికి భారత్

(మొదటి పేజీ తరువాయి)

సందర్శించారు. సమాజ సేవ కోసం సత్యసాయిబాబా నాయకులను తయారు చేశారు. విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలని లోకేశ్ ఆహ్వానించగానే అందరూ స్వాగతించారు. విద్యార్థులు దేశ నాయకులుగా ఎదుగుతారనేందుకు ఇదే నిదర్శనం. జీవితంలో ప్రతి రోజూ చాలా కీలకం. మానవ జీవితాలు యాంత్రికంగా, ఆధ్యాత్మికంగా సాగుతున్నాయి. విద్యాసంస్థ ద్వారా క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం నేర్పుతున్నారు. విద్యార్థులకు నైతిక విలువలు నేర్పే కేంద్రంగా సత్యసాయి విద్యాసంస్థ విలసిల్లుతోందని ఉప రాష్ట్రపతి అన్నారు. అంతకుముందు శ్రీ సత్యసాయి శతజయంతి వేడుకల్లో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పాల్గొన్నారు. సత్యసాయి మహా సమాధి వద్ద నివాళులర్పించారు. ఆయన వెంట సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్ తదితరులు ఉన్నారు. అనంతరం.. పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవంలో ఉపరాష్ట్రపతి పాల్గొన్నారు.వ్యక్తిత్వ కేంద్రంగా సత్యసాయి వర్సిటీ నిలుస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 'సత్యసాయి వర్సిటీ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుంది. ప్రత్యేక ఆశయంతో సత్యసాయిబాబా భూమిపైకి వచ్చారు. సత్యసాయి.. భగవాన్ సాయి సిద్ధాంతం వ్యాప్తి చేశారు. క్రమశిక్షణ, ప్రేమ, సేవాభావం కలిగి ఉండాలని చెప్పారు. భారత్.. వేల ఏళ్లుగా ఆధ్యాత్మిక భావనలతో వర్ధిల్లుతోంది. వసుదైక కుటుంబం.. ప్రపంచమంతా ఒకే కుటుంబం అనేది మన సంస్కృతిలో ఉంది. సత్యసాయి విద్యాసంస్థ నైతికత, విలువలతో కూడి ఉంటుంది. విద్యార్థులకు ఆధ్యాత్మికత, సేవాభావాన్ని విద్యాసంస్థ నేర్పిస్తుంది. అందరినీ ప్రేమించాలి.. సేవ చేయాలి అనేది భగవాన్ సాయి సిద్ధాంతం. సహాయ గుణం కలిగి ఉండాలే కానీ, ఎవరినీ నొప్పించవద్దనేది సిద్ధాంతం. సత్యం, ధర్మ, శాంతి, ప్రేమ, అహింస అనే ఐదు సూత్రాలు చెప్పారని సీఎం అన్నారు.

## తెలంగాణలో డిసిసి అధ్యక్షుల నియామకాలు

**న్యూఢిల్లీ,నవంబర్ 22 :** తెలంగాణలో స్థానిక ఎన్నికలకు సిద్ధమవుతున్న వేళ కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. ఖాళీగా ఉన్న డిసిసి పదవులను భర్తీ చేసింది. క్షేత్రసత్యాయిలో ప్రజలను సమీకరించేందుకు ఎమ్మెల్యేలకు పలుచోట్ల బాధ్యతలు అప్పగించింది. ఈ క్రమంలో తెలంగాణ డీసీసీలకు కొత్త అధ్యక్షులను ఏఐసీసీ ప్రకటించింది. 30 జిల్లాలకు డీసీసీ అధ్యక్షులను నియమించి వారి పేర్లను విడుదల చేసింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పరిధిలోని జిల్లాల కాంగ్రెస్ కమిటీలకు నూతన అధ్యక్షులను నియమిస్తూ వారి పేర్లు వెల్లడించింది. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడి ఆమోదం మేరకు ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపారు. ఇందులో ఆదిలాబాద్ – డాక్టర్ నరేష్ జాదవ్,ఆసిఫాబాద్ – ఆత్రం సుగుణ, భద్రాద్రి కొత్తగూడెం –దేవి ప్రసన్న, భువనగిరి – బీర్ల ఐలయ్య, గద్వాల – రాజీవ్ రెడ్డి, హన్మకొండ – ఇనిగాల వెంకట్రామి రెడ్డి, హైదరాబాద్ – సయ్యద్ ఖలీద్ సహిపుల్ల జగిత్యాల – నందయ్య, జనగాం – ధన్వంతి, జయశంకర్ – భూపాల పల్లి కరుణాకర్,కామారెడ్డి – మల్లికార్జున ఆలెలను నయిమించారు. ఇందులో కొందరు కార్పోరేషన్ ఛైర్మన్లు కూడా ఉన్నట్లు తెలుస్తోంది.

## ప్రపంచ సంరక్షుడిగా హిందూ సమాజం

(మొదటి పేజీ తరువాయి)

హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచమే ఉనికి కోల్పోతుందని అన్నారు. ఇండియాలో ఉన్నవారంతా హిందువు లేనని, హిందూ వారసత్వానికి చెందినవారే ముస్లింలు, క్రిస్టియన్లని చెప్పారు. దేశ పటిష్టతకు ఆర్థిక స్వావలంభన చాలా కీలకమని మోహన్ భాగవత్ అన్నారు. దేశ నిర్మాణంలో మిలటరీ సామర్థ్యం, నాలెడ్జ్ కెపాసిటీకి సమ ప్రాధాన్యత ఉందని చెప్పారు. దేశ నిర్మాణం జరగలాంటే బలం కావాలని, బలం అంటే ఆర్థిక సామర్థ్యమని చెప్పారు. ఆధిపత్యం అనే పదానికి ఒక్కోసారి విపరీత అర్థం వస్తుందన్నారు. అయితే మన దేశ ఆర్థిక వ్యవస్థ ఎవరిపైనా ఆధారపడకూ దదని అన్నారు. ఇదేమంత కష్టమైన పని కూడా కాదని చెప్పారు. నక్సలిజం తగ్గుముఖం పట్టడంపై మాట్లాడుతూ, నక్సలిజాన్ని ఇంకెంత మాత్రం సహించేది లేదని సమాజం నిర్ణయించుకోవడమే ఇందుకు కారణమని అన్నారు. బ్రిటిష్ వారిపై జరిగిన స్వాతంత్ర్య పోరాటాన్ని ఈ సందర్భంగా ఆయన ఉదహరించారు. 'బ్రిటిష్ సామ్రాజ్యంలో రవి అస్తమించడు. కానీ ఇండియాలో వారి సూర్య డు అప్పటికే అస్తమించాడు. 90 ఏళ్లపాటు ప్రయత్నాలు సాగించాం.

## దేశ అభివృద్ధిలో మైలురాయి

(మొదటి పేజీ తరువాయి)

పోస్టు చేశారు. వీటితో ఉద్యోగుల భద్రత మరింత బలోపేతమవుతుందని, వేతనాల హామీ ఉంటుందని పేర్కొన్నారు. కార్మికుల గౌరవం, హక్కులకు ప్రాముఖ్యత లభిస్తుందని వివరించారు. గిగ్ వర్కర్లకు ప్రత్యేక రక్షణతో పాటు మహిళలకు మరింత సమానత్వం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. భారత కార్మిక విధానాలను అంతర్జాతీయ ప్రమాణాలకు సమీపంలోకి తీసుకువచ్చే కీలక అడుగు అని వివరించారు. ఈ చరిత్రాత్మక సంస్కరణను ఆమోదించిన ప్రధాని నరేంద్ర మోదీకి అభినందనలు తెలిపారు.

## అన్నపూర్ణ స్టూడియోను సందర్శించిన భట్టి

(మొదటి పేజీ తరువాయి)

రూపొందించిన రోల్ నంబర్ 52ని నేను చూశాను. నాకు ఎంతగానో నచ్చింది, మనసుని హత్తుకునే మంచి సినిమా తీసినందుకు దర్శకుడిని వారి టీమ్ ను అభినందిస్తున్నాను. అన్నపూర్ణ కళాశాలలో ఎందరో ప్రతిభావంతులు, వారి ప్రతిభ గురించి అక్కినేని నాగార్జున స్వయంగా నాతో మాట్లాడారు, అదే నన్ను ఇన్స్పైర్ చేసింది. మీ అందరిని కలవడానికే ఇక్కడికి వచ్చానని అన్నారు. అక్కినేని నాగార్జున మాట్లాడుతూ ' నా తండ్రి తెలుగు చిత్ర పరిశ్రమను చెన్నై నుండి హైదరాబాద్‌కు తరలి వచ్చినపుడు ఆయన విజన్ కు అనుగుణంగా అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించబడింది. నేడు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో భారతదేశంలోని అత్యుత్తమ సంస్థలలో అన్నపూర్ణ స్టూడియోస్ ఒకటిగా నిలిచింది.

నిజాలు నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక

ఆదివారం,
నవంబర్ 23, 2025



## నిరుపేద మహిళ వైద్య చికిత్సకై ఎమ్మెల్యే చేయుత



చర్చ, జగిత్యాల : బీర్పూర్ మండలం లోని తుంగూరు గ్రామానికి చెందిన మహిళ నరాల సంబంధిత వ్యాధితో బాధప డుతుండగా జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ చేయూతను అందిఒచారు. తుంగూరు గ్రామానికి చెందిన ఉయ్యాల సుజాత నరాల సంభంధిత వ్యాధితో బాధపడుతున్నట్లు స్థానికుల ద్వారా సమాచారం చేరింది. వెంటనే ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి 3 లక్షల విలువైన ఎల్.వో.సి.ని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ భాదితురాలు సుజాత కు అందజేశారు.

## గ్రామల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం





చర్చ ప్రతినిధి నవంబర్ 22 యాదాద్రి భువనగిరి జిల్లా :-గ్రామల అభివృద్ధే ధ్యేయం అని గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు అన్నారు,శనివారం నాడు రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామంలో 10:00 లక్షలు వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డు ను ప్రారంభించి., సిరిపురం గ్రామంలో 12:00 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవనం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసి., 15:00 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సి.సి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి.,భోగారం గ్రామంలో రూ. 05:00 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి.సి రోడ్డు నిర్మాణ పనులకు శంకు స్థాపన చేసి., నీర్నేముల గ్రామంలో 30:00 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన చేశారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, చైర్మన్ నంద్యాల బిక్షంరెడ్డి, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## చెక్ డ్యాం కూల్చివేసిన గుర్తు తెలియని దుండగులు

**ఇసుక మాఫియా పనేనంటూ గ్రామస్తుల ఆందోళన**





చర్చ, ఓదెల:ఓదెల మండలం గుంపుల గ్రామంలో శ్రీ రామభద్ర దేవాలయం సమీపంలో మానేరు వాగుపై సాగు నీటి అవసరాల కోసం మూడు సంవత్సరాల క్రితం19 కోట్ల రూపాయలతో నిర్మించిన చెక్ డ్యాం ను నిన్న అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు ద్వంసం వేశారు..దీంతో దిగువకు బారీ స్థాయి నీరు వృదా పోతుంది.సాగు నీటి అవసరాలు, పక్కనే దేవాలయం ఉండటంతో ఇక్కడ చెక్ డ్యాం నిర్మాణం చేపట్టారు.

గతంతో ఇక్కడ ప్రభుత్వం ఇసుక రీచ్ లు ఏర్పాటు చెయగా ఇసుక రవాణా యదేచ్ఛగా కొనసాగేది.ఇప్పుడు చెక్ డ్యాం నిర్మాణం చేయడంతో నిండు కుండలా నీరు ఉండటం ఇసుక రవాణాకు బ్రేక్ పడింది.ఇది ఇసుక దొంగల పనేనంటూ గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నిండు కుండలా ఉన్న చెక్ డ్యాం కూల్చడం వలన సాగు నీటి ఎద్దడి ఎర్పడే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెక్ డ్యాం కూల్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ,తిరిగి చెక్ డ్యాం మరమత్తులు చేసి రైతులను ఆదుకోవాలని మాజీ సర్పంచ్ ఉప్పుల.సంపత్ కుమార్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## చెక్ డ్యాం కూల్చివేసిన గుర్తు తెలియని దుండగులు

- ఇసుక మాఫియా పనేనంటూ గ్రామస్తుల ఆందోళన





చర్చ, ఓదెల:ఓదెల మండలం గుంపుల గ్రామంలో శ్రీ రామభద్ర దేవాలయం సమీపంలో మానేరు వాగుపై సాగు నీటి అవసరాల కోసం మూడు సంవత్సరాల క్రితం19 కోట్ల రూపాయలతో నిర్మించిన చెక్ డ్యాం ను నిన్న అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు ద్వంసం వేశారు..దీంతో దిగువకు బారీ స్థాయి నీరు వృదా పోతుంది.సాగు నీటి అవసరాలు, పక్కనే దేవాలయం ఉండటంతో ఇక్కడ చెక్ డ్యాం నిర్మాణం చేపట్టారు.గతంతో ఇక్కడ ప్రభుత్వం ఇసుక రీచ్ లు ఏర్పాటు చెయగా ఇసుక రవాణా యదేచ్ఛగా కొన సాగేది .ఇప్పుడు చెక్ డ్యాం నిర్మాణం చేయడంతో నిండు కుండలా నీరు ఉండటం ఇసుక రవాణాకు బ్రేక్ పడింది.ఇది ఇసుక దొంగల పనేనంటూ గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నిండు కుండలా ఉన్న చెక్ డ్యాం కూల్చడం వలన సాగు నీటి ఎద్దడి ఎర్పడే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెక్ డ్యాం కూల్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ,తిరిగి చెక్ డ్యాం మరమత్తులు చేసి రైతులను ఆదుకోవాలని మాజీ సర్పంచ్ ఉప్పుల.సంపత్ కుమార్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## అంగన్వాడి కేంద్రం వద్ద కొండచిలువ కలకలం







చర్చ:- అశ్వారావుపేట :అశ్వారావుపేట మండలంలోని ఆసుపాక గ్రామ అంగన్వాడి కేంద్రం వద్ద భారీ కొండచిలువ ప్రత్యక్షమై గ్రామంలో తీవ్ర కలకలం రేపింది. అంగన్వాడి కేంద్రం వద్ద శుభ్రపరిచే పనులు జరుగుతుండగా కేంద్రం సమీపంలో సుమారు 7 అడుగుల పొడవు గల కొండచిలువను స్థానికులు గమనించారు. ఆ పాము కదలికలు చూసిన వారు భయాందోళనకు గురై కర్రలతో కొట్టి చంపేశారు.చిన్నారులు తరచుగా ఆ కేంద్రం వద్ద ఆడుకుంటూ తిరుగుతుండటంతో గ్రామస్థులు భయం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా అంగన్వాడి పరిసరాలను తరచూ శుభ్రపరచి తుప్పలను, చెత్త తొలగించాలని భద్రతా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు అంగన్వాడీ కేంద్రం చుట్టూ ప్రహరి నిర్మాణం చేపట్టి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలంటూ వారు విజ్ఞప్తి చేశారు.

# 23 నుంచి డిసెంబర్ 10 వరకు ఇంటింటి జనజాగరణ



చర్చ :-కరీంనగర్ జిల్లా టౌన్ :భారత్ ను విశ్వగురువుగా నిలిపే మహా యజ్ఞంలో పాల్గొనండి... రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంత సదస్యులు బూర్ల దక్షిణామూర్తిరాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రారంభించి 100 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా జన్మ శతాబ్ది ఉత్సవాలు దేశమంతా ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఈనెల 23వ తారీకు నుంచి డిసెంబర్ 10వ తారీకు వరకు ఇంటింటి జనజాగరణ కార్యక్రమాన్ని ఆర్ఎస్ఎస్ చేపట్టింది.ఇందులో భాగంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రామచంద్రపూర్ కాలనీలో ఇంటింటికి పంపిణీ చేసే కరపత్రాలు, స్టిక్కర్ లను స్థానిక హనుమాన్ ఆలయంలో ఉంచి పూజలు నిర్వహించారు. అనంతరం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రాంత కార్యకారిణి సదస్యులు బూర్ల దక్షిణామూర్తి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమర్థ భారతాన్ని నిర్మించే దిశగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పనిచేస్తుందని, డాక్టర్ కేశవ బలిరాం హెడ్గేవార్ స్థాపించిన ఆర్ఎస్ఎస్ నేటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని, ప్రపంచంలోనే అతిపెద్ద సామాజిక సేవా సంస్థగా రూపుదిద్దుకొని ముందుకు వెళుఒదన్నారు. హిందుత్వం జీవన పద్ధతి అని, ధర్మం ఆధారంగా సమాజాన్ని ఐక్యంగా ఉంచే ఒక విశాల భావన ఆర్ఎస్ఎస్ అనుసరిస్తుందని తెలిపారు.వ్యక్తి నిర్మాణమే దేశ నిర్మాణంగా భావిస్తూ సంఘ కార్య పద్ధతి ద్వారా భరతమాతను, భగవాధ్వజంను ప్రధాన ఆరాధ్య దైవాలుగా భావించి సామాజిక వికాసం దిశగా ఈ సంస్థ పనిచేస్తుందని పేర్కొన్నారు.సంఘ శతాబ్ది సందర్భంగా సమాజంలో సామాజిక సమరసత, పర్యావరణ పరిరక్షణ, కుటుంబ ప్రబోధన్ ప్రధాన అంశాలుగా సంస్కృతి పరిరక్షణ ధ్యేయంగా సంఘం ముందుకు వెళుతుందని, ప్రజలందరూ పంచపరివర్తనను పాటిస్తూ సామాజిక సమరసతకు తోడ్పడుతూ సాంస్కృతిక వికాసం తద్వారా దేశ పరమ వైభవ స్థితి సాధించుటకు భారత్ను విశ్వ గురువుగా నిలుపుటకు కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక మాజీ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ వేణు మాట్లాడుతూ...రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ధర్మ పరిరక్షణకు భారతీయ సాంస్కృతిక వికాసానికి అహర్నిశలు కృషి చేస్తుందని, మనుషుల మధ్య ప్రేమానుబంధాలను దేశభక్తిని నిర్మాణం చేస్తుందని వ్యక్తి నిర్మాణమే దేశ నిర్మాణంగా భావించి వ్యక్తి నిర్మాణం దిశగా ఆర్ఎస్ఎస్ కృషి చేస్తుందని తెలిపారు.

# కరీంనగర్ జిల్లాలో జాగృతిని బలోపేతం చేస్తాం

- ప్రజా సమస్యల పరిష్కారానికి జాగృతి పనిచేస్తుంది.
- ఇప్పుడు ఉన్న రాజకీయ పార్టీలకు దీటుగా జాగృతి నిర్మాణం.
- ఈ రాష్ట్రానికి కవితక్క నాయకత్వం వహించాలని ప్రజలు కోరుకుంటున్నారు.
- గుంజపడుగు హరిప్రసాద్
- జాగృతి జిల్లా అధ్యక్షులు



చర్చ :- కరీంనగర్ ప్రతినిధి :కరీంనగర్ జిల్లాలో జాగృతి మండలాల వారిగా కమిటీల ఎన్నికలను త్వరలోనే పూర్తి చెయ్యాలని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.అన్ని వర్గాలను కలుపుకొని జాగృతి కమిటీలు ఎన్నుకోవాలని వారు అన్నారు. ఈరోజు కరీంనగర్ లో జాగృతి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జిల్లా కార్యలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో జాగృతి బలోపేతానికి త్వరలోనే జిల్లాలో అన్ని మండల కమిటీలు పూర్తిచేయాలని ఆయా కమిటీల ఎన్నికల కోసం అన్ని మండలాలకు ఇంచార్జ్ లను నియమించడం జరిగిందని వారు అన్నారు.మండల ఇంచార్జ్ లు ఉన్న నాయకులు రేపటి నుండి వారికి కేటాయించిన మండలాలకు వెళ్ళి అయా మండలాల్లో ఉన్న జాగృతి పాత, కొత్త నాయకులను కలుపుకొని మండలాల మరియు గ్రామాల వారీగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రజలు పడుతున్న దీర్ఘకాలిక ఇబ్బందులను సమస్యలు తెలుసుకుని జిల్లా జాగృతికి నివేదించాలని వారు అన్నారు. గ్రామాలలో ఉన్న తెలంగాణ ఉద్యమకారులను, కుల సంఘాల నాయకులను, స్వచ్ఛంద సంస్థలలో పనిచేసే నాయకులను, సమాజ హితం కోసం ఆలోచించే మేధావులను, మహిళలను, విద్యార్థులను, యువకులను కలిసి వారి ఆలోచనలను, సూచనలు, సలహాలను తీసుకుని జాగృతి బలోపేతానికి కృషి చెయ్యాలని వారు అన్నారు. మండలంలో ఉన్నటువంటి సమస్యల పరిష్కారం కోసం పనిచేసి మంచి కమిటీల ఎన్నుకునే బాధ్యతలు కూడ ఇప్పుడు మండల ఇంచార్జ్ లపైన ఉంటుందని వారు అన్నారు.

జాగృతి మండల ఇంచార్జ్ వివరాలు
చొప్పదండి -రంగరవేణి లక్ష్మణ్.
చిగురుమామిడి- మేకల తిరుపతి.
తిమ్మాపూర్. గుండేటి తిరుపతి, యాకూబ్.
మానకొండూర్- కొత్తూరు రఘు, హుస్సేన్, వంగల విరాచారి
రామడుగు- అంకం శివరాణి,
సంగీతారెడ్డి
గంగాధర- శ్రీరాముల రమేష్, గర్షకుర్తి విద్యాసాగర్.
గన్నేరువరం - గాలిపెల్లి రత్నాకర్, దుర్శెట్టి లక్ష్మణ్,
హుజురాబాద్ - బుడిగె పర్శారం గౌడ్
జమ్మికుంట- పెండ్యాల మహేష్
శంకరపట్నం -చంటి శ్రీనివాస్

సైదాపూర్ -రాజ్ కుమార్, సురేందర్ రెడ్డి
ఇల్లందకుంట -ఎండి సల్మా, పోతల రూప, బండ అశోక్.
వీణవంక- కుతాడి శ్రీనివాస్
కరీంనగర్ అపర్ణ, రోజా రెడ్డి, నౌశీన్.
కొత్తపల్లి -ఎంఏ రాజీ, పుసాల పవన్.
తదితరులను మండల ఇంచార్జ్ లుగా వేయడం జరిగింది.

# గొర్రెల పెంపకం దారులకు వెన్నుదన్నుగా నిలవండి

- సహకార సంఘానికి మంచి పేరు తీసుకురండి..
- సంఘానికి ప్రభుత్వం నుంచి సహకారాలు అందేలా ప్రత్యేకంగా కృషి చేస్తా..
- గొర్రెల పెంపకం దారుల సమస్యల పరిష్కారానికి పాటుపడండి..
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు



చర్చ :- కరీంనగర్ ప్రతినిధి :కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జిల్లా యూనియన్ నూతన కమిటీ చైర్మన్, సభ్యులకు వెలిచాల అభినందనలు..గొర్రెల పెంపకం దారుల కు వెన్నుదన్నుగా నిలుస్తూ కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జిల్లా యూనియన్ తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలువాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం యూనియన్ నూతన కమిటీ చైర్మన్ భాష వేణి మల్లేష్ యాదవ్ తో పాటు సభ్యులు హైదరాబాదులో వెలిచాల రాజేందర్ రావు ను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేందర్ రావ్ నూతనంగా ఎన్నికైన చైర్మన్ తో పాటు సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వెలిచాల రాజేంద్రరావు మాట్లాడుతూ గొర్రెల పెంపకం దారుల సంఘానికి ప్రభుత్వం నుంచి పథకాలు ఇతరత్రా నిధులు పెద్ద మొత్తంలో మంజూరు అయ్యేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా గొర్ల పెంపకం దారుల సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు కరీంనగర్ జిల్లాకు పెద్ద సంఖ్యలో అందేలా సంబంధిత మంత్రి వాకటి శ్రీహరి తోనూ ప్రత్యేకంగా చర్చిస్తానని పేర్కొన్నారు. గొర్రెల పెంపకం దార్ల సమస్యల పరిష్కారానికి సహకార సంఘం చైర్మన్, సభ్యులు కలిసికట్టుగా కృషి చేయాలని సూచిఒచారు. మీ పరిధిలో పరిష్కారం కానీ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సంఘం నిబంధనలకు అనుకూలంగా బాధ్యత యుతంగా పనిచేస్తూ తెలంగాణ రాష్ట్రంలోనే అత్యుత్తమ సంఘంగా మంచి పేరు తీసుకురావాలని రాజేం దర్రావు సూచించారు. ఈ కార్యక్రమంలో గొర్రెల పెంపకం దా రుల సహకార సంఘం యూనియన్ నూతన కమిటీ చైర్మన్ భాష వేణి మల్లేష్ యాదవ్ తో పాటు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిశీలనకు ఇండియా హౌస్ బృందం పర్యటన





చర్చ:- అశ్వారావుపేట :మారుతున్న భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా విపత్తుల ప్రణాళిక కోసంవాతావరణ పరిస్థితులపై వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా బుక్ రూపొందించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచనలతో ముంబై కి చెందిన ఇండియా హౌస్ ప్రతినిధులు జాహ్నవి, సోనల్ ఘోడ్గే, డిప్యూటీ కలెక్టర్ మురళి జిల్లాలో పర్యటించారు. అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల సందర్శించిన ఈ బృందం పుట్టగొడుగుల పెంపకం, జీవ నియంత్రణ ఎరువుల పరిశోధనాలయాన్ని పరిశీలించారు. కళాశాలలో కొబ్బరి మరియు ఆయిల్ పామ్ లో పెంచుతున్న అంతర పంటల గురించి తెలుసుకున్నారు. పామాయిల్ ఫ్యాక్టరీలు, ఆయిల్ పామ్ నర్సరీలను సందర్శించిన బృందం జిల్లాలో సింగరేణి ఆధ్వర్యంలో నడుస్తున్న నర్సరీలను సైతం సందర్శించారు. గనుల తవ్వకాల వల్ల కోల్పోయిన అడవులను పునరుద్ధరించేందుకు చేపడుతున్న చర్యలను వాటి శాస్త్రీయ పద్ధతులను అడిగి తెలుసుకున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం సింగరేణి సంస్థ చేపడుతున్న నాణ్యత ప్రమాణాలపై కూడా ఈ బృందం అధ్యయనం చేసింది. కిన్నెరసాని అభయారణ్యంలో వన్యప్రాణుల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలపై వివరాలు తీసుకున్నారు. కిన్నెరసాని డ్యామ్ వద్ద నీటి నిల్వలు, వరద నియంత్రణ వ్యవస్థ, జలవనరుల నిర్వహణ విధానాలు మరియు డ్యామ్ భద్రతా ప్రమాణాలను బృందం సమీక్షించింది. జిల్లాలో అడవుల ప్రస్తుత పరిస్థితి, అక్రమ వృక్ష నరికివేత నియంత్రణ చర్యలు, వాతావరణ మార్పులతో సంభవించే సహజ విపత్తుల ప్రభావం, వరదలను నిరోధించే వ్యూహాలపై విస్తృతంగా చర్చించారు.

# కోర్టు తరలింపును ప్రభుత్వం విరమించుకోవాలి









చర్చ:- హుస్నాబాద్:హుస్నాబాద్ ఆర్డీవో కార్యాలయ ఏఓ కు వినతిపత్రం అందజేసిన బీజేపీ నాయకులు..ఈ రోజు హుస్నాబాద్ పట్టణంలోని ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ కోర్టు (న్యాయస్థానాన్ని) ప్రస్తుత స్థలం నుంచి మండలంలోని అటవీ ప్రాంతంలో నిర్మించాలని ప్రభుత్వం ప్రతిపాదించగా, జూనియర్ సివిల్ కోర్టును తరలింపు విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు బీజేపీ నాయకులతో కలిసి ఆర్డీవో కార్యాలయ ఏఓ గారికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయస్థానాన్ని మండలంలోని వేరే చోటుకు తరలించాలని, ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. కోర్టు తరలింపు విషయాన్ని బీజేపీ హుస్నాబాద్ పట్టణ పార్టీ తీవ్రంగా వ్యతిరికేస్తుంది. గత ఎన్నో ఎండ్లుగా హుస్నాబాద్ ప్రాంత ప్రజలకు అందుబాటులో ప్రస్తుత కోర్టు ఉందని, కోర్టును వేరే చోటుకు తరలించి, కొత్త నిర్మాణం చేయడం తగదని, ప్రజావసరాల దృష్ట్యా కోర్టును తరలించవద్దని డిమాండ్ చేశారు. హుస్నాబాద్ పట్టణంలోని ప్రస్తుత కోర్టు స్థలం 1.33 గుంటలు విశాలమైన స్థలం ఉంది. కానీ ప్రభుత్వం సబ్ కోర్టు మంజూరు అయితే మండల శివారులోని అటవీ ప్రాంతంలో స్థల పరిశీలన చేయడం హుస్నాబాద్ ప్రాంత న్యాయవాదులు, ప్రజలు, కక్షిదారలు ఇబ్బందులుపడి, రవాణా సౌకర్యాలు, వ్యయప్రయాసలు, దూరభారం ఉండే ఆస్కారం ఉంది. సిద్ధిపేట జిల్లా కోర్టు 27 గుంటల స్థలం, హుజూరాబాద్ కోర్టు 30 గుంటల స్థలంలో పట్టణంలోని నడిబొడ్డున తక్కువ స్థలంలో ఉన్నాయి. అక్కడ అద్భుతమైన అభివృద్ధి జరిగింది. హుస్నాబాద్ పట్టణంలోని కోర్టు వద్ద ఇప్పుడుప్పుడే అభివృద్ధి జరుగుతుంది. ఒక్కవేల సబ్ కోర్టు మంజూరైన ఇప్పుడు ఉన్న స్థలంలోనే అద్భుతమైన నిర్మాణం చేపట్టవచ్చు, ప్రజా అభిప్రాయం, ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని హుస్నాబాద్ కోర్టు తరలింపు విషయాన్ని విరమిఒచుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని, ప్రభుత్వాన్ని బీజేపీ హుస్నాబాద్ పట్టణ పార్టీ డిమాండ్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ మండల మాజీ అధ్యక్షుడు చెక్కబండి విద్యాసాగర్ రెడ్డి, హుస్నాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శులు వడ్డెపల్లి లక్ష్మయ్య, అకోజు అరుణ్ కుమార్, బొప్పిశెట్టి సాయిరామ్, కోశాధికారి బుర్ర రాజు, బీజేపీ సీనియర్ నాయకులు వరియోగుల అనంతస్వామి, ఆశాడపు శ్రీనివాస్, నారోజు నరేష్, లకవాత్ శారద నాయకులు బీసా శ్రీకాంత్, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిజాల నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక



# కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 26వ తేదీన జరిగే ధర్నాలు జయప్రదం చేయండి

- బుర్రి ప్రసాద్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు




చర్చ :-కరీంనగర్ :కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 26వ తేదీన కలెక్టరేట్ ముందు జరగబోయే ధర్నాలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ బుర్రి ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈరోజు స్థానిక ముకుందలాల్ మిశ్రా భవన్లో జరిగిన సంఘము ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోట్లుగా మార్చి కార్మికుల పనిగంటలు పెంచి శ్రమ దోపిడీ చేయడం కోసం కుట్ర పన్నింది అన్నారు. అదేవిధంగా దేశ సంపద ను ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయడానికి తమ అధికారాన్ని అంతా వినియోగిస్తుందని అన్నారు. అమెరికా సామ్రాజ్యవాదానికి తలలొగ్గి మన దేశంలోని రైతాంగానికి నష్టం చేకూర్చే విధంగా అమెరికా నుండి దిగుమతులపైన 12 శాతం సుంకాన్ని తగ్గించిందని, ఇది వ్యవసాయ రంగాన్ని మొత్తం సంక్షోభములోకి నెట్టే ప్రమాదం ఉంది. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకుండా వ్యవసాయ రంగానికి ఉన్న ఇన్పుట్ సబ్సిడీ మొత్తం తగ్గించి, కార్పోరేట్ సంస్థలకు వ్యవసాయ రంగాన్ని అప్పజెప్పేందుకు రంగం సిద్ధం చేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా వామపక్షాలు పోరాడి సాధించిన ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చి కార్మికులకు ఉపాధి దెబ్బతీసేందుకు బిజెపి ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. 7 కోట్ల మంది ప్రజల జాబు కార్డులను తొలగించింది. ఈ పది సంవత్సరాల కాలంలో ఉపాధిహామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం నిధుల్ని కోతలు విధిస్తూ వస్తుంది. ఆన్లైన్ ఫోటోల పేరుతో, కేవైసీ పేరుతో, ఆధార్ కార్డు లింక్ లేదన్న సాకులు చెప్పి 27 లక్షల జాబు కార్డ్ లను తొలగించింది. దీని ద్వారా ఉపాధి లేక పేద ప్రజలు రోడ్డున పడ్డారు. అందుకే దేశవ్యాప్తంగా కార్మిక వర్గం, రైతాంగం ,వ్యవసాయ కూలీలు కలిసి ఐక్యంగా ఈ బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సమరశీల పోరాటాలకు పిలుపునిచ్చింది. అందులో భాగంగానే ఈ నెల 26వ తేదీన జరగబోయే కలెక్టరేట్ ఆఫీస్ ముందు ధర్నాలకు వేల సంఖ్యలో ప్రజానీకం హాజరై బిజెపి ప్రభుత్వ అనుసరిస్తున్న విధానాలను తెప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కవ్వంపల్లి అజయ్ ,వడ్ల రాజు జిల్లా సహాయ కార్యదర్శి సుంకరి సంపత్ జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసులను మోసం చేస్తున్న బిఆర్ఎస్, కాంగ్రెస్

- బీఎస్పీ భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్
- బీఎస్పీలో 10 కుటుంబాలు చేరిక



చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం: ఉక్కు మహిళ, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి స్ఫూర్తితో మహిళలు బహుజన రాజకీయాల్లో శక్తివంతంగా పాల్గొనాలని, భారత భావితరాల ఉజ్వల భవిష్యత్తు కోసం బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి రావాలని భద్రాచలం నియోజకవర్గ బీఎస్పీ అధ్యక్షులు కొండా చరణ్ ఆకాంక్షించారు. చర్ల మండల కేంద్రంలోని బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఉప్పరిగూడెం పంచాయతీ మల్లారం గ్రామానికి చెందిన 10 కుటుంబాల వారు మండల నాయకుడు సోయం శ్రీమూర్తులు కృషితో మండల అధ్యక్షుడు పడగల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బీఎస్పీలో చేరారు. వీరికి కొండా చరణ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం చరణ్ మాట్లాడుతూ ఇంతమంది మహిళలు బీఎస్పీలో చేరడం శుభ పరిణామం అన్నారు. సమాజంలో సర్వసమానత్వం నెలకల్పడం కోసం, బహుజన్ సమాజ్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం, భారత సమాజంలో నెలకొన్న సామాజిక రుగ్మతలను రూపుమాపడం కోసం, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ప్రజలు, ఓసిలోని సమానత్వ, మానవతావాదులు ఐక్యం కావలసిన అవసరం ఉందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఆదివాసీలను నిరంతరం మోసం చేస్తున్న కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలను రానున్న ఎన్నికల్లో ఆదివాసి ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు వద్దిపేట చెక్ డ్యామ్ నిర్మిస్తామని, పోడు భూములకు పట్టాలు ఇచ్చి కేసులు కొట్టేస్తామని నాడు అన్నారని, నేటి వరకు కూడా పూర్తిస్థాయిలో ఆ పని జరగలేదని గుర్తు చేశారు. నిధులు మంజూరు చేయకుండా పంచాయతీ వ్యవస్థను నాశనం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రజలు గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, మండల కోశాధికారి ఎస్కే జహీరుద్దీన్ భాష, పార్టీ సీనియర్ నాయకులు కొండా కౌశిక్ తదితరులు పాల్గొన్నారు .

# మహిళల సాధికారతే రేవంత్ సర్కార్ లక్ష్యం

- చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి





చర్చ :- బ్యూరో కరీంనగర్ :మహిళా సాధికారతే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తున్నదని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ పునరుద్ఘాటించారు. శనివారం శంకరపట్నం మండల కేంద్రంలోని వెలుగు మండల సమాఖ్య ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని చెప్పారు. అందులో భాగంగా మహిళలకు ఉద్దేశించిన అనేక పథకాలను ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్నదని, చెప్పారు. ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించిందని, గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లు, సొంత ఇల్లు లేని మహిళలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నదని ఆయన వివరించారు. ఇందిరమ్మ పిల్ల లబ్ధిదారులుగా ఎంపికైన మహిళా గ్రూప్ సభ్యులకు ఆ గ్రూపుల ద్వారా రెండు లక్షల రూపాయల మేరకు రుణ సదుపాయం కూడా కల్పిస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు.కోటి మంది స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలని, పారిశ్రామికవేత్తలుగా వారిని తీర్చిదిద్దాలనే తలంపుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారన్నారు. మహిళలు అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలువాలన్నదే ప్రభుత్వం సంకల్పమన్నారు. అందుకే మహిళలకు ఆర్థికాభివృద్ధికి, వారి ఉన్నతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని చెప్పారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వలేదని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు మూడు పర్యాయాలు వడ్డీ లేని రుణాలు ఇచ్చామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. డబుల్ బెడ్ రూమ్ ల పేరిట నిరుపేదలను బీఆర్ఎస్ సర్కార్ వంచించిందని ఆయన విమర్శించారు.ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల ద్వారా సొంతింట కలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేస్తున్నదన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు బీఆర్ఎస్ పాలకులకు మనసు రాలేదని, కనీసం కార్డుల్లో పేర్ల నమోదుకు కూడా చేయించలేకపోయిందని ఆయన ఎద్దేవా చేశారు. అన్నివర్గాల ప్రజలకు మేలు చేకూర్చేలా పారదర్శకంగా పాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉప ముఖ్యకార్యనిర్వహణాధికారి టి.పవన్ కుమార్, మండల అభివృద్ధి అధికారి కృష్ణప్రసాద్, తహసీల్దార్ సురేఖ, పీడీ శ్రీధర్, ఏపీఎం శ్రీనివాస్, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బస్వయ్యగౌడ్, కొత్తగట్టు దేవస్థానం చైర్మన్ కోరెం శ్రీనివాస్ రెడ్డి, మాజీ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నాంపెల్లి తిరుపతి, పార్టీ నాయకులు బండారు తిరుపతి, గట్టు తిరుపతి, కవ్వ పద్మ, సిహెచ్ పద్మ, మొలంగూరి సదానందం, ఆడెపు అజయ్, చందు,రాజయ్య తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్ కు దూరంగా ఉండండి జీవితాలను కాపాడుకోండి





చర్చ:- హుస్నాబాద్ :సమాజంలో నెలకొని ఉన్న అనేక సామాజిక రుగ్మతలపై అవగాహన కల్పిస్తూనే సమాజాన్ని ముఖ్యంగా కుటుంబాన్ని యువత జీవితాలను నాశనం చేసే దిశలో డ్రగ్స్ మహమ్మారి వేగంగా వ్యాప్తి చెందుతున్న క్రమంలో డ్రగ్స్ కు దూరంగా ఉండాలని జీవితాలను కాపాడుకోవాలని డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్రను హుస్నాబాద్ నియోజకవర్గంలోని అనేక గ్రామాలను ఏడు మండలాలను లో నిర్వహించినది. ఆన్లైన్ గేమ్స్ కి దూరంగా ఉండాలని పిలుపునిచ్చి నారు చదువుకోవాలని జ్ఞానాన్ని పెంచుకోవాలని బుద్ధుడు, మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే, అంబేద్కర్ మండల్ వంటి మహనీయులు చరిత్రను అధ్యయనం చేయాలని గ్రామాలలో యాత్ర నిర్వహించినాము అదేవిధంగా భారతదేశంలో ప్రజాస్వామ్యం రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందని ప్రజలకు అవగాహన కల్పించే క్రమంలో సదస్సును నిర్వహించి నారు అదే క్రమంలో ఈరోజు శనివారం రోజున ఏడు మండలాల లో భారత రాజ్యాంగం విశిష్టత అనే అంశంపై వ్యాసరచన పోటీలను ఇంటర్మీడియట్ విద్యార్థులకు నిర్వహించినాము భారత రాజ్యాంగం వర్ధిల్లాలని జేఏసీ హుస్నాబాద్ నియోజకవర్గము కోరుకుంటూ పరిడవిల్లే విధంగా ఉండాలని సదస్సులను నిర్వహించబోతున్నాము .దీనికి యువత ,మహిళలు, కార్మికులు, రైతాంగం మద్దతు ఇవ్వాలని కోరుకుంటున్నాము. ఈ వ్యాసరచన పోటీలలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో కేజీబీవీ హుస్నాబాద్, అక్కన్నపేట, హుస్నాబాద్ బాలికల మైనారిటీ, ప్రభుత్వ బాలుర, బాలికల, జిల్లెలగడ్డ సాంఘిక సంక్షేమ, హుస్నాబాద్ మోడల్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు , హుస్నాబాద్ నియోజకవర్గం కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్,ప్రతినిధులు ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, కోడూరి శ్రీదేవి, ఉపన్యాసకులు అస్మా సహీన్, స్వాతి, అంజలి, వెంకన్న, అశోక్, నిర్మల దేవి, వెంకయ్య, సదానందం తదితరులు పాల్గొన్నారు

# బాల్య వివాహాలు చేస్తే చర్యలు తప్పవు







చర్చ,పెద్దపల్లి:జిల్లా మహిళా సాధికారత ఆధ్వర్యంలో పాలకుర్తి మండలంలోని జయ్యారం జిల్లా పరిషత్ హైస్కూల్ లో శుక్రవారం విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత మాట్లాడుతూ చిన్నవయసులో వివాహం చేయడం వల్ల అమ్మాయిలు మానసికంగా బలహీన పడతారని, బాల్య వివాహం వలన శారీరకంగా జరిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. మరియు బాల్య వివాహ నిషేధచట్టం గురించి బాల్య వివాహాల వల్ల చట్టపరమైన శిక్షల గురించి వివరించారు. బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 కి తెలియజేయాలని కోరారు. పోక్సో చట్టం,బాలల హక్కులు,బాల్య వివాహాలు,బాలకార్మిక వ్యవ స్థ మొదలైన వాటిపై అవగాహన కల్పించారు.బాలికలు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మహిళ హెల్ప్ లైన్ 181, జాతీయ అత్యవసర హెల్ప్ లైన్ 112, ఆంటీ డ్రగ్ 14446 లపై బాలికలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్ర మంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్. పురుషోత్తం, సోషల్ వెల్ఫేర్ సంపత్, అధ్యాపక బృందం విద్యార్థినులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుంది ఎమ్మెల్యే జారే







చర్చ, అశ్వారావుపేట:దమ్మపేట మండలం మొండివర్రె కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు పూర్తి కాబడిన ఇండ్లు పునాది దశలో ఉన్న ఇండ్లను పరిశీలించి పునాది దశలో ఉన్న ఇండ్ల నిర్మాణానికి త్వరలోనే పరిష్కారం చూపించనున్నట్లు పేర్కొన్నారు అనంతరం శ్రీరామపురం, లింగాలపల్లి, జమేదార్ బంజర, మందలపల్లి గ్రామపంచాయతీల పరిధిలో పలు గ్రామాలలో ఇటీవల 47 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లనుఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పని చేస్తుందని తెలియజేశారు అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళలా భావించి ప్రతి గ్రామాన్ని రాబోయే మూడు సంవత్సరాలలో ఏ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దటమే తన కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి మహిళా అధ్యక్షురాలు మచ్చల పార్వతి ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రభుత్వ అధికారులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఇంటి పట్టాల పంపిణీ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలి

- జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం: జీ.ఓ.నెం 76 ద్వారా ఇంటి పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికి ఇంటి పట్టాలు పంపిణీ చేయాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన కొత్తగూడెంలో విలేకరులతో మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణంలో ఎన్నో ఏళ్ళుగా నివాసముంటున్న వారికి యాజమాన్య హక్కులు కల్పించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం జీ.ఓ.76 ప్రవేశ పెట్టగా సుమారు 2 వేల మందికి పైగా దరఖాస్తులు చేసుకున్నారని, దరఖాస్తుతోపాటు డబ్బులు కూడా కట్టారని చెప్పారు. ఎన్నికల కోడ్ అమలులోకి రాగానే పట్టాల పంపిణీ ప్రక్రియను నిలిపివేశారని, ఎన్నికలు జరిగి 2 సంవత్సరాలు దాటినా నేటికీ పట్టాల పంపిణీ ప్రక్రియ ప్రారంభించకపోవడంతో ఇల్లులు కొనుగోళ్ళు, అమ్మకాలు జరగక ప్రజలు ఆర్థికంగా నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంటి పట్టాలు పంపిణీ చేయాలని, లేనియెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ పిఓ ఎమ్హెచ్ఎన్ డాక్టర్ సన జవేరియా తో కలిసి బుట్టి రాజారామ్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు





చర్చ :-కరీంనగర్ :హాజరు రిజిస్టర్,అవుట్ పేషెంట్ రిజిస్టరు లను ఇతర రికార్డులను వెరిఫై చేశారు. పట్టణ ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది పర్ఫామెన్స్ ని ఏఎన్ఎం వారీగా అన్ని ఆరోగ్య కార్యక్రమాల అమలు పనితీరును సమీక్షించారు.ఎన్ సి డి క్లినిక్ లో అసంక్రామిత వ్యాధుల బ్లూ మరియు రెడ్ రిజిస్టర్ లను అందులో నమోదైన అధిక రక్తపోటు మరియు షుగర్ వ్యాధిగ్రస్తుల వివరాల నమోదును పరిశీలించి వారికి మందులు ఇస్తున్న తీరును పరిశీలించారు.ఫార్మసీ స్టోర్స్ లో సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందుల నిల్వలను పరిశీలించారు. పిల్లల వ్యాధి నిరోధక టీకాలు నిల్వ ఉంచే ఐఎల్ఆర్ ను దాని రోజువారి టెంపరేచర్ రికార్డులను పరిశీలించారు. ఐఇసి బోర్డును పరిశీలిస్తూ దానిపై ప్రదర్శించిన అధిక రక్తపోటు షుగర్ వ్యాధి మందులకు సంబంధించిన వివరాల స్పెసిమెన్ లను పరిశీలించారు.ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులలో మహిళల రీస్క్రీనింగ్ 100% పూర్తి చేయాలన్నారు. రిఫరల్ కేసులను ఫాలో అప్ చేస్తూ వారికి అవగాహన కలిగించాలన్నారు.ఈ కార్యక్రమంలో పిఓ ఎమ్ హెచ్ఎన్ డాక్టర్ సన జవేరియా, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పద్మజ, సూపర్వైజర్ విజయలక్ష్మి మరియు సంబంధిత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గురువులు భావితరాల నిర్మాతలు విద్యా సదస్సు లో డా అట్ల శ్రీనివాస్ రెడ్డి

- హైదరాబాద్ బ్రహ్మకుమారిస్ లో విద్యా సదస్సు




చర్చ :- కరీంనగర్ :భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే గురువుల పాత్రపై గచ్చిబౌలి శాంతి సరోవర్లో శనివారం రోజున బ్రహ్మకుమారిస్ విద్యా విభాగం గురువులు భవిష్యత్ తరాల నిర్మాతలు అనే అంశం నిర్వహించిన విద్యా సదస్సు లో ప్రముఖ సైకాలజిస్ట్ డా. అట్ల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. అట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల మానసిక శ్రేయస్సు, కౌన్సిలింగ్ సేవల ప్రాముఖ్యత, పాఠశాలల్లో భావోద్వేగ సాధికారత వంటి అంశాలపై విద్యావ్యవస్థలో విలువలు, మానసిక ఆరోగ్యం, మారుతున్న విద్యా పద్ధతులు, ఆధునిక సాంకేతిక యుగంలో ఉపాధ్యాయుల పాత్ర వంటి కీలక అంశాలపై చర్చ జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, అడిషనల్ సెక్రటరీ బ్రహ్మకుమారిస్ బి.కే. మృత్యుంజయ, శాంతి సరోవర్ డైరెక్టర్ బ్రహ్మకుమారి కుల్ దీప్, సింపోజియం డైరెక్టర్ బ్రహ్మకుమారి అంజలి, సిగ్నేచర్ స్టూడియో సి.ఈ.ఓ. అంజలి మహేందర్, పలువురు విద్యావేత్తలు పాల్గొన్నారు.

నిజాలు నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక
ఆదివారం, నవంబర్ 23, 2025



# బిసిలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

- చర్ల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు



**చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం:** బీ సీ ల కు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ హామీని తుంగలో తొక్కి పంచాయతీ ఎన్నికలకు రావడం బిసిలను మోసం చేయడమేనని బీఆర్ఎస్ పార్టీ చర్ల మండల కన్వీనర్ దొడ్డి తాతారావు విమర్శించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 50 శాతం రిజర్వేషన్లు దాటకూడదని సుప్రీంకోర్టు తీర్పు ఉన్నప్పటికీ హడవుడిగా బిసిల ఓట్ల కోసం అసెంబ్లీలో తీర్మానం చేసారన్నారు. ఇప్పుడు కోర్టులో ఉందని మళ్లీ పాత రిజర్వేషన్లతో ఎన్నికలకు వస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీ పరంగా 42 శాతం బిసిలకు రిజర్వేషన్లు కలిపిస్తామని ఒకపక్క మాయమాటలు చెప్పడం వలన బిసిల మనోభావాలను దెబ్బతీస్తున్నదని అన్నారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ గుర్తు ఉండదని, బిసిలకు 42 శాతం ఇస్తామని హామీ ఇవ్వడం వారిని మోసం చేయడమేనన్నారు. బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పంచాయతీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ అంశాన్ని బీజేపీ ఎంపీలు పార్లమెంటులో ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీలు బీసీ లను మోసం చేస్తున్నాయని, ఈ రెండు పార్టీలు అధికారంలో ఉన్నప్పటికీ బీసీ రిజర్వేషన్‌కు బీఆర్ఎస్ కట్టుబడి ఉందన్నారు. అసెంబ్లీ తీర్మానం కూడా బీఆర్ఎస్ చేసిందేనని, మహిళ బిల్లు కూడా బీఆర్ఎస్ పోరాట ఫలితమేనని, బీసీ రిజర్వేషన్ ఇవ్వకపోతే మరొక పోరాటం తప్పదన్నారు.

## డీవైఎస్ఈ (ఈఅండ్ఎం) వెంకటరమణకు సన్మానం



**చర్చ, సింగరేణి కొత్తగూడెం:** కొత్తగూడెం ఏరియా స్టోర్స్‌కి రామగుండం%-%2 ఏరియా నుండి బదిలీపై వచ్చిన డీవైఎస్ఈ (ఈఅండ్ఎం) వెంకటరమణని సింగరేణి బిసి, ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ బ్రాంచ్ కార్యదర్శి సకినాల సమ్మయ్య ఆధ్వర్యంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కాసందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి మాట్లాడుతూ సింగరేణిలో బిసి, ఓబీసీ ఉద్యోగుల శాతం అధికంగా ఉన్నప్పటికీ ఆర్ఓఆర్ పద్ధతిలో అన్యాయం జరుగుతుందని తెలిపారు. అందరం కలిసికట్టుగా బీసీలకు రావాల్సిన హక్కులను సాధించుకోవడానికి మద్దతు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో జరిగే 42% శాతం బీసీల ఉద్యమం లో కూడా అందరం పాలుపంచుకొని బీసీల ఐక్యతను చాటాలన్నారు. సింగరేణి బిసి ఉద్యోగులు కూడా ముందుండి పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి సందబోయిన శ్రీనివాస్, ఎస్.నాగేశ్వరరావు, రాజాలపూడి సాంబమూర్తి, కమల్, కూసన నరేందర్, వేముల నరేష్, వినయ్, సుబ్రమణ్యం, పడాల కృష్ణ, అవినాష్, రాజేష్, ఉదయ్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా దుస్తులు బహుకరణ







**చర్చ, సత్తుపల్లి:** ఎస్ జి ఎఫ్ అండర్ 17 ఇయర్స్ ఖో ఖో బాలురు,బాలికల జిల్లా జట్లకు క్రీడా దుస్తులను క్రీడా చేయూత స్వచ్ఛంద సంస్థ అందించడం జరిగిందని క్రీడల కన్వీనర్ మండల విద్యాశాఖ అధికారి ప్రత్తిపాటి నివేదిత తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో భువనగిరి చౌటుప్పల్లో ఈ నెల 23,24,25 తేదీలలో. జరిగేటటువంటి 69వ తెలంగాణ రాష్ట్ర ఎ.జి.ఎఫ్ . ఖో ఖో పోటీలలో పాల్గొనే బాలుర జట్లకు బాలికల జట్లకు క్రీడా దుస్తుల అందించి క్రీడలకు ప్రోత్సహిస్తున్నటు వంటి క్రీడా చేయుత బాధ్యులు గూడూరు కోటిరెడ్డి, ఐలూరు వెంకటేశ్వర్ రెడ్డి, జంగా కోటి రెడ్డి,చేరుపల్లి శ్రీహరి,జి శ్యాంబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. క్రీడాకారులకు సహాయ సహకారాలు అందిస్తున్న పాఠశాలల క్రీడల సమాఖ్య కార్యదర్శి యాసా రామారావు ఖోఖో అసోసియేషన్ బాధ్యులు పుణ్యపుర్తి నరసయ్య, శ్రీ పవన్ కుమార్,బోడా భీమ, టీం కోచ్ సైదులు,కోటి సాంబశివరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, వ్యాయామ దర్శకులను అభినందించారు.ఈ సందర్భంగా క్రీడల కన్వీనర్ పత్తిపాటి నివేదిత, కార్యదర్శి పసుపులేటి వీరరాఘవయ్య క్రీడాకారులను అభినందించి ఆశీర్వదించినారు.

# మహిళల పట్ల గౌరవంతోనే ఇందిరమ్మ చీరల పంపిణీ ఎమ్మెల్యే జారే





**చర్చ:- అశ్వారావుపేట :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిర మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. దమ్మపేట అన్నపురెడ్డిపల్లి మండలాల్లోని మండల అభివృద్ధి అధికారి కార్యాలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు స్వయంగా చీరలను అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్థితి బలపడాలని వారి కుటుంబాలు అభివృద్ధి చెందాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు ప్రతి మహిళకు గౌరవం దక్కాలానే ఆలోచనతో ఇందిరమ్మ చీరలు పేరుతో ఆడబిడ్డలకు చీరలు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు అదేవిధంగా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో కలిసి స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరలను పంపిణీ చేశారు గ్రామీణ మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని కలెక్టర్ గారు ప్రత్యేకంగా వివరించారు. ఈ కార్యక్రమం లో స్వయం సహాయక సంఘాల మహిళలు స్థానిక అధికారులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచభూతాలు ఉన్నంతవరకు భూమ్మీద కమ్యూనిజం ఉంటుంది

- భద్రాచలం సభలో సాబీర్ పాషా




**చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం :** భద్రాచలంలో జరిగిన ప్రచారజాత ముగింపు సభలో సిపిఐ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడుతూ, ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ ఎర్రజెండా ఉంటుందని, భద్రాచలం డివిజన్లో అనేకమంది ఆదివాసులు గిరిజనులు, పేదల కోసం పోరాటాలు చేసిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీకి ఉందని, అలాగే మహిళలు, రైతులు, రైతు కూలీల కు అండగా ఈ జెండా ఉందని, అనేకమంది పేద రైతులకు భూమిని, ఇళ్ల స్థలాలను పంచిన చరిత్ర సిపిఐ పార్టీదని, అధికారంలో ఉన్న లేకపోయినా ప్రజలకు అండగా ఉండేది సిపిఐ జెండా అని ఈ సందర్భంగా అన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ముగింపు సభలకు విరాళాలు అందజేస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు.

# పంచ పరివర్తన్ తో సమాజంలో పరివర్తన

- గడప గడపకి పంచ పరివర్తన్ విషయాలు తెలియజేసేందుకే ఆర్ఎస్ఎస్ గృహ సంపర్క్ అభియాన్.
- పంచ పరివర్తనతో సమాజంలో మార్పు , చైతన్యం....
- ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ బాధ్యులు సీఏ నిరంజనాచారి , పాక సత్యనారాయణ, డాక్టర్ రమణాచారి..





**చర్చ :- బ్యూరో కరీంనగర్ :** శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పిలుపునిచ్చిన పంచ పరివర్తన్ విషయాలు సమాజంలో పరివర్తన తీసుకురావడానికి ఎంతగానో దోదపడతాయని , పంచ పరివర్తన్ తో సమాజంలో మార్పు , చైతన్యం పరివర్తన వస్తుందని ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ బాధ్యులు సీఏ నిరంజనాచారి, పాక సత్యనారాయణ, డాక్టర్ రమణాచారి అన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం రోజున గృహ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పట్టణంలోని పలు దేవాలయాల వద్ద స్వయం సేవకులు, ఆర్ఎస్ఎస్ బాధ్యులు ముందుగా పూజలు నిర్వహించి , గృహ సంపర్క్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ప్రోగ్రాం లో భాగంగా ఆయా ప్రాంతాల్లో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ బాధ్యులు సీఏ నిరంజనా చారి, పాక సత్యనారాయణ, డాక్టర్ రమణాచారి లు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వందేళ్లు పూర్తి పూర్తిచేసుకుని, నేడు ప్రపంచంలోనే అతిపెద్ద సామాజిక సంస్థగా రూపుదిద్దుకుందని తెలిపారు. సంఘం గురించి తెలుసుకోవాలనే ఆసక్తి సమా జంలో పెరిగిందన్నారు. ఆ దిశలోనే ఆర్ఎస్ఎస్ ప్రతి ఇంటికి చేరుకోవడానికి గృహ సంపర్క్ అభియాన్ పేరిట కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నేటి నుండి నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వయంసేవకులు గడప గడపకు వెళ్లి పంచ పరివర్తన్ విషయాలు సామాజిక సమరత, కుటుంబ ప్రబో ధన్ , పర్యావరణ పరిరక్షణ, సంస్కృతి , సాంప్రదాయాలు, పౌర నియమాలు అనే ఐదు విషయాలు, ప్రాముఖ్యత గురించి సవివరంగా తెలియజేస్తారన్నారు. సమాజంలో పరివర్తన తీసుకురావడానికి ఐదు విషయాలను పరిగణలోకి తీసుకొని ఆచరించినట్లయితే సమాజంలో మార్పు, చైతన్యం , పరివర్తన వస్తుందన్నారు. ముఖ్యంగా గత 100 సంవత్సరాలుగా సంఘము సమాజ పరివర్తన అనే మహా యజ్ఞాన్ని నిరంతరాయంగా హిందూ సంఘటన తో కొనసాగిస్తుందన్నారు . సంపూర్ణ సమాజాన్ని సంఘటితం చేయడం కోసం ఆర్ఎస్ఎస్ చేస్తున్న కృషి కి సమాజంలోని అన్ని వర్గాలు తోడ్పాటు అందించి నప్పుడే దేశం ఉన్నత స్థితికి చేరుకుంటుందని వారు ఈ సందర్భంగా తెలిపారు

# ప్రభుత్వ వైద్యశాలలో నామమాత్రపు రక్త పరీక్షలు

- ప్రభుత్వ ల్యాబ్ రిపోర్టు తప్పు
- ప్రైవేట్‌కు రక్త పరీక్ష కేంద్రాలకు వెళ్లాలని ప్రభుత్వ డాక్టర్ల సూచన
- థైరాయిడ్ రిపోర్టులో లోపాలు
- రిపోర్ట్‌లో ఎఫ్ టి 3, ఎఫ్ టి 4 మిస్సింగ్
- సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రిలో సంచలనం
- ప్రభుత్వ ల్యాబ్‌లపై చర్యలు శూన్యం







**చర్చ, సత్తుపల్లి:** పేద ప్రజల వైద్యానికి భరోసాగా నిలవాల్సిన ప్రభుత్వ ఆసుపత్రులు, వాటి అనుబంధ ల్యాబ్‌లు ఎంతటి నిర్లక్ష్యంతో పనిచేస్తున్నాయో తేటతెల్లం చేసే సంచలన ఘటన ఖమ్మం జిల్లా సత్తుపల్లి ఏరియాలో చోటుచేసుకుంది. థైరాయిడ్ సమస్య ఉందనే అనుమానంతో ప్రభుత్వ ఆసుపత్రిని ఆశ్రయించిన ఒక మహిళకు అత్యంత కీలకమైన రక్త పరీక్షల నివేదికను అక్కడి డాక్టరే తిరస్కరించడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశమైంది. డాక్టరే స్వయంగా ప్రభుత్వ ల్యాబ్ రిపోర్టు తప్పని, ప్రైవేటు ల్యాబ్‌లలో పరీక్షలు చేయించుకోవాలని సూచించడం ప్రభుత్వ వైద్య వ్యవస్థ పట్ల ప్రజలకున్న విశ్వాసాన్ని పూర్తిగా దెబ్బతీసింది.

### ప్రభుత్వ ల్యాబ్ రక్త పరీక్ష రిపోర్టును నమ్మని డాక్టర్

మండల పరిధిలోని కిష్టారం గ్రామానికి చెందిన యం.సుమలత (32 సం.) థైరాయిడ్ పరీక్షల నిమిత్తం బుధవారం (నవంబర్ 19, 2025) రక్త నమూనాను ప్రభుత్వాలు రక్త పరీక్ష కేంద్రంలో ఇచ్చింది. ఆసుపత్రి నిబంధనల ప్రకారం, ఈ నమూనాను ఖమ్మంలోని తెలంగాణ దయాగ్నస్టిక్స్ హబ్‌కు పంపించడం జరుగుతుంది రెండు రోజులు సమయం పడుతుందని సిబ్బంది తెలిపారు. సిబ్బంది తెలిపినట్లుగా రెండు రోజుల గడువు ముగియడంతో, శుక్రవారం (నవంబర్ 21, 2025) ఆమె ‘క్లినికల్ బయోకెమిస్ట్రీ - ప్రొఫైల్ - థైరాయిడ్’ నివేదికను అందుకుంది. రిపోర్టును పట్టుకొని డాక్టర్‌ను సంప్రదించగా, నాణ్యత లేని నివేదిక చూసి వైద్యులు సైతం నివ్వెరపోయారు. రోగ నిర్ధారణకు, చికిత్స ప్రారంభించడానికి అత్యంత కీలకమైన ఫ్రీ టి 3 (ఎఫ్ టి 3) మరియు ఫ్రీ టి 4 (ఎఫ్ టి 4) హార్మోన్ల వివరాలు ఆ నివేదికలో ఎక్కడా లేవు. కేవలం టెస్ట్ టి-3, టెస్ట్ టి-4, టెస్ట్ టి ఎస్ హెచ్ వంటి ప్రాథమిక అంశాలు మాత్రమే పొందుపరచబడ్డాయి. ఈ అసంపూర్తి సమాచారంతో ఖచ్చితమైన చికిత్స అందించలేమని డాక్టర్ స్పష్టం చేశారు.

### అదనపు భారం తప్పని నిస్సహాయత

ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న దయాగ్నస్టిక్ సేవలు సామాన్య ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడటం లేదనేది ఈ ఘటనతో మరోసారి రుజువైంది. డాక్టర్ చేతికి అందిన ప్రభుత్వ ల్యాబ్ రిపోర్టుపైనే పెన్నుతో చుట్టూ గీసి, ఎఫ్ టి-3, ఎఫ్ టి-4, టి ఎస్ హెచ్ పరీక్షలను వెంటనే ఖమ్మంలోని ప్రైవేట్ రక్త పరీక్ష కేంద్రాలలో చేయించుకోవాలని సూచించారు. డబ్బులు లేక ప్రభుత్వ ఆసుపత్రిని ఆశ్రయించిన పేద రోగి ఇప్పుడు ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వేలకు వేలు చెల్లించి ప్రైవేటు ల్యాబ్‌లలో పరీక్ష చేయించుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఒక వైపు రోగికి థైరా యిడ్ హార్మోన్ స్థాయిలు (టి-3 : 2.15 టెస్ట్ టఎన్ జి /ఎం ఎల్ ఊ అధికంగా ఉన్నట్లు రిపోర్టులో చూపించినప్పటికీ, నిఎ దిక పూర్తిగా లేకపోవడంతో, వైద్యం ఆలస్యమయ్యే ప్రమాదం ఏర్పడింది.

# అతివలు అన్నిరంగాల్లో ముందుండాలి

- చీరల పంపిణీలో ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి






**చర్చ :-కరీంనగర్ :** అతివలు అన్నిరంగాల్లో ముందుండాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. శనివారం మానకొండూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మహిళా ఉన్నతి-తెలంగాణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను జిల్లా అదనపు కలెక్టర్ అశ్వినీ తానాజీ తో కలిసి ఆయన మహిళలకు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పాటుపడుతున్నదని చెప్పారు. ఆర్థికంగా బలోపేతమయ్యేలా వారిని ప్రోత్సహిస్తున్నదన్నారు. స్వయం సహాయ సంఘాల ద్వారా మహిళలను కోటీశ్వరులను చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తున్నదని, ఆ క్రమంలో స్వయం సహాయక సంఘాలను ఆర్థిక పరిపుష్టి కల్పిస్తున్నదన్నారు. మహిళల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పట్టణాల్లో దినసరి కూలీ పనులు చేసుకునే మహిళలకు, షాపుల్లో పని చేసుకునే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం నెలకు 1500 వరకు ఖర్చు ఆదా అవుతుందని ఆయన చెప్పారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని ఆయన విమర్శించారు. ఏ వర్గం ప్రజలు కూడా సంతోషంగా లేరన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరిట పేదలను బీఆర్ఎస్ సర్కార్ మోసం చేయగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల ద్వారా నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నదన్నారు. అయినప్పటికీ ప్రతిపక్షాలు ఇందిరమ్మ ఇళ్ల దశలవారీగా బిల్లుల చెల్లింపు విషయంలో విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. కొత్త రేషన్ కార్డులు ఎందుకు ఇవ్వలేకపోయారని ఆయన ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ పాలనతో కాంగ్రెస్ పాలను బేరీజు వేసుకుంటే ప్రజలకు ఎవరి పాలన మంచిదో విదితమవుతుందన్నారు. ఇప్పటికైనా ప్రజలు ప్రతిపక్షాల మాటలకు మోసపోవద్దని, అన్ని విధాలుగా మంచి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి టి.పవన్ కుమార్, మండల అభివృద్ధి అధికారి వరలక్ష్మి,తహసీల్దార్ విజయ్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, సాయిరి దేవయ్య, బోళ్ల మురళీధర్, మ్యాడ తిరుపతిరెడ్డి, వాల అంజుత్ రావు, నాగిశెట్టి రాజయ్య, కనుకం కుమార్, బాకారపు రమేశ్, చలిగంటి ఓదెలు, సహదేవ్,గొల్లెన కొమురయ్య,బి.శ్రీధర్, శ్రీకాంత్, మడుపు ప్రేమ్ కుమార్, కోండ్ర సురేష్, ఇర్ఫాన్, శ్యాంకుమార్, కవిత,దూలం దేవేంద్ర, తమిశెట్టి రాజేశ్,బుర్ర చంద్రాకర్ తదితరులు పాల్గొన్నారు.

# 25 నుండి సెయింట్ మేరీస్ హై స్కూల్‌లో జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్







**చర్చ, కొత్తగూడెం:** జిల్లా స్థాయిలో ప్రభుత్వ, ప్రైవేట్, రెసిడెన్షియల్, అన్ని మేనేజ్‌మెంట్ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల సైన్స్ ఎగ్జిబిషన్ ఈనెల 25 నుంచి 27వ తేదీ వరకు కొత్తగూడెంలోని సెయింట్ మేరీస్ హై స్కూల్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి బి.నాగ లక్ష్మీ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్నీ యాజమాన్య పాఠశాలల్లో 6 నుండి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు ఈ సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొనడానికి అర్హులని పేర్కొన్నారు. ‘అభివృద్ధి చెందిన, స్వయం సమృద్ధి భారతదేశం కొరకు శాస్త్ర సాంకేతిక రంగాలైన సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణితం’ ప్రధాన అంశంతోపాటు సుస్థిర వ్యవసాయం, వ్యర్థాల నిర్వహణ మరియు ప్లాస్టిక్స్ కు ప్రత్యామ్నాయాలు, హరిత శక్తి /పునరుత్పాదక శక్తి, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, వినోద భరితమైన గణిత నమూనాలు, ఆరోగ్యం%-% పరిశుభ్రత, నీటి సంరక్షణ %-% నిర్వహణ వంటి ఉప అంశాలలో జూనియర్, సీనియర్ స్థాయి నూతన ఆవిష్కరణలను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆశ్రమ పాఠశాలలో ఒక్కొక్క ఉప అంశంలో జూనియర్, సీనియర్, ఐటిడిఎ గిరిజన పాఠశాలకు ప్రత్యేకంగా ఎంపిక ఉంటుందని, తప్పనిసరి ప్రతి ఆశ్రమ పాఠశాలలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈనెల 25వ తేదీ లోగా అన్ని యాజమాన్య పాఠశాలలు ఉప అంశాలలో, టీచర్ ఎగ్జిబిట్, సెమినార్, ఇతర అంశాలలో రిజిస్ట్రేషన్ చేయించుకొని, వారి యొక్క ప్రాజెక్టును గదుల్లో భద్రపంచుకోవాలని సూచించారు. సైన్స్ ఎగ్జిబిషన్‌తోపాటు ఇన్‌స్పైర్ అవార్డ్స్ ఎగ్జిబిషన్ ఉంటుందని, ఈ ఎగ్జిబిషన్‌కు జిల్లా స్థాయిలో ఎంపిక కాబడిన 114 మంది విద్యార్థులు పాల్గొంటారని వివరించారు. ఎంపికైన విద్యార్థులకు స్వంత బ్యాంకు ఖాతాలలో ప్రదర్శన కోసం ఒక్కొక్కరికి రూ.10 వేలు జమ చేయడం జరిగిందని, సంబంధిత స్కూల్ హెడ్మాస్టర్, గైడ్ టీచర్ శ్రద్ధ వహించి ప్రతి విద్యార్థి జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ ప్రదర్శనలో పాల్గొనే విధంగా చూడాలన్నారు. ఇతర వివరాలకు, సందేహాలకు జిల్లా సైన్స్ అధికారి బి.సంపత్ కుమార్, సెల్ నెంబర్ 9010043945ను సంప్రదించాలని కోరారు.

ఆదివారం,
నవంబర్ 23, 2025

నిజాల నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక



# 24 న జిల్లా కలెక్టరేట్ ముందు జరగనున్న ప్రగతిశీల ఐక్య రైతు సంఘం చేపట్టనున్న ధర్నాని జయప్రదం చేయండి

**– సిపిఐ(ఎం ఎల్) డివిజన్ నాయకులు సాయన్న**




**చర్చ బ్యూరో,భద్రాద్రి కొత్తగూడెం :** దుమ్ముగూడెం, చిన్నారుల గూడెంలో శనివారం రోజు ముఖ్య కార్యకర్తల సమావేశం కొరసారాంశెట్టి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన సిపిఐ ఎంఎల్ మాసులైన ప్రజాపద్దా డివిజన్ నాయకులు సాయన్న మాట్లాడుతూ ఈనెల 24వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ వద్ద జరగనున్న ప్రగతిశీల ఐక్య రైతు సంఘం చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన అన్ని రకాల పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కొనుగోలు కేంద్రాలు విస్తృతంగా ఏర్పాటు చేయాలని, రైతు పంటల బీమాను అమలు చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో గెలవడానికి ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని, రైతులు పండించిన పంటలను దళారులు దండుకుంటున్నారని, అతి తక్కువ రేటుకు కొనుగోలు చేస్తున్నారని, రైతులకు రైతుల నెత్తిన మోయలేని అప్పుల భారం పెడుతున్నారని, దళారులు కొనుగోలు చేయడం వల్ల రైతులకు కింటాకు 1000 రూపాయలు నష్టం వస్తుందని, అందుకనే ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు జాబితాలో పేర్లు వచ్చిన వారందరికీ ముగ్గు పోయించకుండా నిర్లక్ష్యం చేసిన పంచాయతీ కార్యదర్శులపై సంబంధిత అధికారులపై చర్య తీసుకోవాలని, త్వరలోనే ఎన్నికల కోడ్ వస్తుందని వస్తే జాబితాలో వచ్చిన పేర్లు ఎన్నికల కోడ్ పేరుతోనే అధికారులే ముగ్గు పోయకుండా అడ్డుపడతారని, అధికారుల నిర్లక్ష్యం వల్లనే నిరుపేదలకు వచ్చిన ఇల్లు నిలిచిపోతాయని, నిలిచిపోయిన ఇందిరమ్మ ఇల్లు ఆగిపోవడానికి కారణమైన అధికారులపై జిల్లా కలెక్టర్ గారు చర్య తీసుకోవాలని, భద్రాచలం నియోజకవర్గంలో ముగ్గులు పోయకుండా నిలిచిపోయిన ఇళ్లకు బాధ్యత అధికారులేనని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లపై రాజకీయ జోక్యం లేకుండా చేయాలని సాయన్న డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, రాజేష్, నాగేశ్వరావు, పున్నమ్మ, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇంకెన్నాళ్లీ వెతలు

- స్కూల్ ముందే ఎందుకీ నిర్లక్ష్యం..
- అధికారులకు పట్టింపు లేదా...
- ఇదే పాఠశాలలో 25 నుండి జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్










**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** అధికారులకు పాఠశాల విద్యార్థులంటే అంత చిన్నచూపేంటో అర్థం కావడంలేదు... నాలుగైదు రోజుల్లో పూర్తయ్యే రోడ్డును ఆరేళ్లుగా పట్టించుకోవడంలేదు. ఫలితంగా నిత్యం పాఠశాల విద్యార్థులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఎన్నిసార్లు అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా తమ సమస్యలను మాత్రం పట్టించుకోవడంలేదంటూ ఆ పాఠశాల విద్యార్థులు కన్నీటిపర్యంతం అవుతున్నారు. కొత్తగూడెం పట్టణంలోని సెయింట్ మేరీస్ పాఠశాల ఎదురుగా జాతీయ రహదారి విస్తరణ పనులు నిలిచిపోయి ఏళ్లు గడుస్తున్నాయి. అంతటా రోడ్డు, డివైడర్లు వేసినప్పటికీ స్కూల్ ముందుకు వచ్చేసరికి 100 మీటర్ల రహదారిని నిర్మించలేకపోతున్నారు. ఇది కాంట్రాక్టర్ నిర్లక్ష్యం అయితే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. లేదా అధికారులే మామూళ్లకు కక్కుర్తిపడి రహదారి నిర్మించకుండా వదిలేసిన కాంట్రాక్టర్‌పై చర్యలకు ఉపక్రమించడంలేదా అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు. వందల కిలోమీటర్ల రహదారులను రోజుల వ్యవధిలోనే నిర్మిస్తున్న ప్రస్తుత కాలంలో కేవలం 100 మీటర్ల రహదారిని మాత్రం ఆరేళ్లుగా నిర్మించకుండా వదిలేశారు. ఫలితంగా ట్రాఫిక్ సమస్య, వర్షం వచ్చినప్పుడు బురదమయంగా మారి విద్యార్థులు అవస్థలపాలవుతున్నారు. మరి ఇంకా ఎన్నాళ్లకు పనులు పూర్తి చేస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈనెల 25వ తేదీ నుండి జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలు సెయింట్ మేరీస్ పాఠశాలలో నిర్వహిస్తుండగా, అనేక పాఠశాలల విద్యార్థులు ఈ ఎగ్జిబిషన్‌కు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలి రానున్నారు. ఈ రహదారి ఇలాగే ఉంటే ఎగ్జిబిషన్‌కు వచ్చే విద్యార్థులు ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు లేకపోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల ప్రాణాలంటే ఎవరికీ లెక్కలేదని, కనీసం విద్యార్థి సంఘాలు కూడా పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందంటూ పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు.

**■ దేవుడా ఇంకెంతకాలం ఈ నరకయాతన..: నైనిక రజువా, విద్యార్థిని**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈనెల 25, 26, 27 తేదీల్లో జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించనున్నారు. ఈ పాఠశాలకు పెద్ద ఎత్తున విద్యార్థులు తరలిరానున్నారు. కానీ జాతీయ రహదారి శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల రోడ్డు పనులు నత్త నడకన సాగడంతో మేము పాఠశాలకు వచ్చి వెళ్లాలంటే ఎన్నో ఇబ్బందులు పడుతున్నాము. జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభానికి ముందే అధికారులు చర్యలు తీసుకొని రోడ్డు పనులను పూర్తి చేయిస్తే ఇక్కడ ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా ఉంటుంది.

**■ అధికారుల నిర్లక్ష్యం.. విద్యార్థుల ప్రాణాల పాలిట శాపంగా మారింది: ఎస్.కె హనీ మిస్ బా, విద్యార్థిని**

గత ఆరు నెలలుగా జాతీయ రహదారి శాఖ అధికారులు నిర్లక్ష్యం వల్ల రోడ్డు పనులు సెయింట్ మేరీస్ పాఠశాల వద్ద నిలిచిపోయాయి. వర్షం పడ్డ ప్రతిసారి ట్రాఫిక్ స్తంభించి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాము. ఇటీవల మిషన్ భగీరథ పైప్ లైన్ కోసం తవ్వి పైపులైన్లు వేశారు.. కానీ రోడ్డును మాత్రం చదును చేయడం మరిచారు. దీంతో సాయంత్రం వేళలో ట్రాఫిక్ సంభిస్తుంది. ఇక్కడికి వచ్చే అధికారులు విద్యార్థుల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని రోడ్డు పనులను పూర్తిచేస్తే ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఉంటుంది.

**■ నిద్రావస్థలో జాతీయ రహదారి అధికారులు : పగడాల నగేష్. రామవరం**

రోడ్డు నిర్మాణం కోసం పాఠశాల ప్రహరీ గోడ కూల్చివేయటంలో హడావుడి చేసిన అధికారులు ఆరు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ రోడ్డు పనులు పూర్తి ఎందుకు చేయడం లేదు. మా పిల్లలను పాఠశాలకు పంపాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. ఆరోజు చేసినా హడావుడి అంతా ఇంకా కాదు.. ఇప్పుడు జాతీయ రహదారి పనులు పూర్తి చేయకుండా అధికారులు ఎక్కడున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు స్పందించి రోడ్డు పనులను పూర్తి చేయాల్సిందే.

# అవయవాల ఇన్ఫెక్షన్ తో యువతి మృతి

- వరస మరణాలతో అంబేద్కర్ నగర్ కాలనీ విలవిల...
- మృతులపై ఆరా తీయని ప్రభుత్వ యంత్రాంగం...



**చర్చ, సత్తుపల్లి:** మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన నక్క మోషే (లేటు ), నక్క సుజాత దంపతుల కుమార్తె నక్క బ్లెస్సి (18సం") అవయవాల ఇన్ఫెక్షన్ తో శుక్రవారం మృతి చెందింది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం సత్తుపల్లి ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సరం విద్యను అభ్యసిస్తూ చలాకీగా ఉండే బ్లెస్సి వారం రోజుల క్రితం ఒక్కసారిగా అస్వస్థతకు గురై మలమూత్రాలు ఆగిపోవడంతో హుటాహుటిన బంధువుల సాయంతో పాలవంచలో వైద్యం నిర్వహించినట్లు తెలిపారు. బ్లెస్సి పరిస్థితి విషమించడంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం యువతి మృతి చెందింది. ఈ ఘటన తెలుసుకున్న పలువురు అంబేద్కర్ నగర్ కాలనీలో ఇలాంటి మరణాలు సర్వసాధారణమైపోయాయని, కాలుష్యంలో బ్రతుకుతున్నాం కాపాడమని 35 రోజుల పాటు భారీ నిరసన కార్యక్రమం నిర్వహించినప్పటికీ ప్రభుత్వంలో ఎటువంటి చలనం లేదని వాపోయారు. సింగరేణి శైలు బంకర్ వ్యర్థాల భారి నుండి పునరావాసం కోరుకున్న మాకు పునరావాసం కల్పించకపోగా, కాలనీలో వరుస మరణాలకు కారణమైన వాయు, నీటి కాలుష్యాల తీవ్రతపై ప్రభుత్వం దృష్టి సారించకపోవడం ఇబ్బందులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతకాలంగా పిన్న వయసుకు చెందిన యువతీ,యువకులు మృతి చెందడం పై కాలనీవాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి కాలనీవాసులు త్రాగే నీరు, పీల్చే గాలి పై పరీక్షలు నిర్వహించి కాలుష్య తీవ్రతను అంచనా వేయాలని, కాలనీలో సంభవించే వరస మరణాలపై ఆరా తీయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# గౌరవెల్లి ప్రాజెక్టు పై సమీక్ష సమావేశం



**చర్చ:- హుస్నాబాద్ :** హుస్నాబాద్ ప్రాంత రైతాంగానికి శాశ్వతంగా ఉపయోగపడే గౌరవెల్లి ప్రాజెక్ట్ కి సంబంధించి లీగల్ సమస్యను ఇటీవల సుప్రీం కోర్టు పరిష్కరించింది

గౌరవెల్లి ప్రాజెక్ట్ లో నీళ్ళు నింపడానికి,కాలువలు తవ్వడానికి భూసేకరణకు సంబంధించి అవసరమైన నిధులు ఇవ్వడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు,ఉప ముఖ్యమంత్రి గారు,ఇరిగేషన్ మంత్రి గారు అంగీకరించారు..పనులు వేగవంతం చేయడం తో పాటు లీగల్ సమస్యలు పరిష్కారం అయినప్పటికీ 55 ఎకరాల పునరావాసం కి సంబంధించిన సమస్య ఉంది వారిని తీసుకొచ్చి ఇరిగేషన్ మంత్రి కి కల్పించడం జరిగింది..వారి సమస్య పరిష్కారం చేయడానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు హామీ ఇచ్చారు..గౌరవెల్లి కి సంబంధించిన అన్ని అడ్డంకులు తొలగుతున్నాయి..వీలైనంత త్వరగా ఈ పనులన్నీ పూర్తి చేస్తూ కాలువలకు సంబంధించి భూసేకరణ లో రైతుల మద్దతు అభ్యర్థిస్తుతద్వారా బండ్ కంప్లీట్ అయింది కాలువలు తీసినట్లయితే గ్రామగ్రామాన గౌరవెల్లి నుండి గోదావరి నీళ్లు వచ్చే అవకాశం ఉందిస్థానికంగా ప్రజలు సహకరించాలని కోరుతున్నప్రభుత్వం పరంగా అన్ని అంశాలు వెంటవెంటనే పరిష్కారం చేసుకునే దిశలో నా కార్యాచరణ కొనసాగుతుంది

లక్ష ఎకరాలకు పైన ఆయకట్టు ఉన్న ఎత్తైన పీఠభూమి లో ఉన్న గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసే బాధ్యత నాది..వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు శంకుస్థాపన చేసినప్పటికీ 10 సంవత్సరాలుగా కేసీఆర్ కుర్చీ వేసుకొని కడతామని చెప్పిన ప్రాజెక్ట్ కూడా ఇదే..

పూర్తికాకున్న ఎవరిని నిందించకుండా ఇచ్చిన మాట ప్రకారం ఈ ప్రాంత రైతాంగానికి నీళ్ళు ఇచ్చే కార్యక్రమం కొనసాగుతుంది...

## నూతన లేబర్ కోడ్ లు రద్దు చేయాలంటూ సిఐటియు నిరసన




**చర్చ,గోదావరిఖని:** సింగరేణి సంస్థ రామగుండం ఏరియా వన్ గోదావరిఖని రెండో బొగ్గు గని పై సి.ఐ.టి.యూ ఆధ్వర్యంలో కార్మిక ఆందోళన జరిగింది. మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. దీనిలో భాగంగా ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రతులను దహనం చేశారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలు, గరిష్ట లాభాల కోసమే కేంద్రం పని చేస్తుందని ఆరోపించారు. కార్మిక హక్కులకు భంగం కలిగించే లేబర్ కోడ్‌ల అమలుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను వెంటనే ఉపసంహరిస్తే మంచిదని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మెండె శ్రీనివాస్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధంగా ఉండాలని, ఇతర కార్మిక సంఘాలు కూడా ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

## వనవాసీకి 50 కేజీల బియ్యం వితరణ

### దాతృత్వం చాటుకున్న ఫోటో గ్రాఫర్





**చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం :** చర్ల, వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయ విద్యార్థులకు తన జన్మదినం సందర్భంగా 50 కేజీల బియ్యం, విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేసి దాతృత్వం ప్రదర్శించారు సీనియర్ జర్నలిస్ట్, ఫోటోగ్రాఫర్, ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు మచ్చా రాజా. జన్మదినం సందర్భంగా అనవసరపు అట్టహాసాలకు పోయి డబ్బు వృదా చేయకుండా పేద గిరిజన విద్యార్థులకు ఆ నగదును అందించడం విశేషం. స్థానిక కొమరం భీం విద్యార్థి నిలయంలో జరిగిన కార్యక్రమంలో కమిటి సభ్యులకు ఈ వితరణ అందచేసారు. ఈ సందర్భంగా నిలయ కమిటి కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ మాట్లాడుతూ గత ఏడాది సైతం తన కుమార్తె జన్మదినంతో పాటు పలు సందర్భాలలో విద్యార్థులకు తనవంతు సహకారమందించిన రాజా పలువురికి ఆదర్శనీయుడని పేర్కొన్నారు. విద్యార్థుల చదువులకు మరింత మంది దాతలు ముందుకు వారి ఉన్నతిలో బాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేసారు. వనవాసీ విద్యార్థి నిలయం కేవలం దాతల సహకారంతో నడుస్తుందని అదికూడా నగదు రూపేనా కాకుండా వస్తు రూపేనా సేకరించి పారదర్శకంగా ఉంటుందని స్పష్టం చేసారు. విద్యార్థులు సైతం ఇటువంటి దాతలను స్పూర్తిగా తీసుకొని మంచి చదువుల ద్వారా జీవితంలో స్థిరపడి ఇతరులకు సహాయ సహకారాలను అందించాలని కోరారు. కార్యక్రమంలో నిలయ కమిటీ ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాధికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, కమిటి సభ్యులు లవన్ కుమార్ రెడ్డి, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, మచ్చా రాజా, చెన్నం రామ్మూర్తి పాల్గొన్నారు.

## పేదోడి చెంతకు ఎమ్మెల్యే కోరం కనకయ్య

- నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ళను సింగరేణి అధికారులు ఆపారు అంటూ క్యాంప్ కార్యాలయం నందు ఎమ్మెల్యే కు పేద దంపతులు వేడుకోలు
- పేదవారిపై సింగరేణి అధికారులు దాడికి పాల్పడడం పట్ల అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే





**చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం :** ఇల్లందు మున్సిపాలిటి పరిధిలో 10వ వార్డు లో ఫైర్ స్టేషన్ ఎదురుగా ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిధారుడు కంద్రాతి సతీష్ ఇంటి నిర్మాణం జరుపుతుండగా, భూమి సింగరేణి పరిధిలో ఉంది అని నిర్మాణం అపాలని సింగరేణి అధికారులు దాడికి పాల్పడుతున్నారని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు పేద దంపతులు విన్నవించగా, స్వయంగా నిర్మాణంలో ఉన్న ఇంటి వద్దకు వెళ్ళి మున్సిపాలిటి అధికారులను, సింగరేణి అధికారులను పిలిపించి ఇటువంటి సమస్యల మరలా తలెత్తకుండా చూడాలని, సింగరేణి అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేసి దగ్గర ఉండి ఇంటి నిర్మాణ పనులు మొదలు పెట్టించిన ఇల్లందు నియోజకవర్గం శాసన సభ్యులు శ్రీ కోరం కనకయ్య, వారి వెంట ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ శ్రీ బానోత్ రాంబాబు, మున్సిపాలిటి కమిషనర్ శ్రీకాంత్, నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, హరిహర క్షేత్రం చైర్మెన్ గందె సదానందం, అరెం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పోట్రు పుష్పవతి కి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



**చర్చ, సత్తుపల్లి:** కల్లూరు మండల పరిధిలో యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన యువ నాయకులు పోట్రు ప్రవీణ్ పిన్ని పోట్రు పుష్పవతి శనివారం ఉదయం అనారోగ్యంతో పరమపదించారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించినారు. వారి విషయాలు అడిగి తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలేపు రామారావు,మాజీ జెడ్పిటిసి కట్ట అజ య్ కుమార్, కాటమనేని వెంకటేశ్వరావు, కాటేపల్లి రజనీకాంత్, మాజీ సర్పంచ్ లు మాజీ ప్రజా ప్రతినిధులు మరియు స్థానిక బీఆర్ఎస్ నాయకులు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టూటౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ రెహమాన్

- రికార్డుల పరిశీలన.. సిబ్బందికి కీలక సూచనలు



**చర్చ, కొత్తగూడెం:** డీఎస్పీ ఎం.డి. రెహమాన్ శనివారం కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తనీఖీ చేశారు. స్టేషన్‌లోని పోలీస్ రికార్డులను సమగ్రంగా పరిశీలించి, నిర్వహణపై సిబ్బందితో చర్చించారు. ఈ సందర్భంగా సీఐ డి.ప్రతాప్, ఎస్సైలు కిషోర్, మనీషా, సూర్యనారాయణ తదితరులకు ముఖ్యమైన సూచనలు చేశారు. విధుల్లో ప్రత్యుత్తర సామర్థ్యం పెంచుకోవాలని, ప్రజలతో మరింత మమేకంగా పనిచేయాలని ఆదేశించారు. అదేవిధంగా త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు పూర్తిగా సిద్ధంగా ఉండాలని సూచించారు. చట్టం, వ్యవస్థ పర్యవేక్షణలో ఏ చిన్న లోపాలూ ఉండకూడదని సిబ్బందిని ఆదేశించారు. డీఎస్పీ పర్యటన సందర్భంగా స్టేషన్ పరిసరాలు, సిబ్బందుల హాజరు, పెండింగ్ కేసులపై వివరాలు కూడా సమీక్షి,చారు.

చర్చ
తెలుగు దిన పత్రిక
ఆదివారం, నవంబర్ 23, 2025



# పట్టపగలే మందుబాబుల హావా

- ఓపెన్ జిమ్‌లో భయం భయంగా మహిళల వ్యాయామం
- స్థానికుల ఫిర్యాదుతో ఘటనాస్థలానికి పోలీసులు









**చర్చ, కొత్తగూడెం:** పట్టణ పరిధిలోని రామవరం ప్రాంతంలో ఉన్న తెలంగాణ క్రీడా ప్రాంగణం మళ్లీ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. ఒకప్పుడు అడవిని తలపించిన ఈ పార్కును శుభ్రం చేయాలని 'చర్చ' దినపత్రికలో వరుస కథనాలు ప్రచురించగా, స్పందించిన మున్సిపల్ అధికారులు ఇటీవలే జేసీబీతో పిచ్చి మొక్కలను తొలగించారు. అయితే పిచ్చి మొక్కలు పోయి పార్కు శుభ్రంగా మారినా... మందుబాబుల ఆగడాలకు మాత్రం బ్రేక్ పడలేదు. శనివారం సాయంత్రం ఓపెన్ జిమ్, వాకింగ్ కోసం మహిళలు, స్థానికులు పార్కుకు రాగా, అక్కడ కొందరు యువకులు పట్టపగలే దర్జాగా మద్యం సేవిస్తున్నారు. వీరి వ్యవహారం చూసిన ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మందుబాబులకు ఇంకోసారి ఇలా చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అయితే ఇలాంటి ఘటనల వల్ల వాకింగ్, ఓపెన్ జిమ్‌లో వ్యాయామానికి వచ్చే మహిళలు, వృద్ధులు భయ భ్రాంతులకు గురవుతున్నారు. "పగలే ఇలా ఉంటే రాత్రి పరిస్థితి ఏంటో మీరే ఊహించండి" అంటూ స్థానికులు ఆగ్రహిస్తున్నారు. రామవరం ప్రధాన రహదారిలో మూడు వైన్ షాపులు, పదుల సంఖ్యలో బెల్ట్ షాపులు ఉండడం వల్ల తెలంగాణ క్రీడా ప్రాంగణం దగ్గరే మద్యం సేవించే వారి సంఖ్య పెరిగిపోతుందని ప్రజలు చెబుతున్నారు. పార్కును శుభ్రపరిచిన అధికారులు ఇప్పటికైనా వీధి లైట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, గేటుకు తాళం వేయడంతోపాటు సెక్యూరిటీ గార్డును ఏర్పాటు చేసి, ప్రాంగణం ఎదుట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పురపాలక శాఖ పోలీసు శాఖ సమన్వయంతో నిఘా పెంచి ప్రజలు భయపడకుండా వాకింగ్, వ్యాయామం చేసుకునేలా శాశ్వతంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# గిరిజన జనాభా దామాషా ప్రతిపాదికన గిరిజనులకు రిజర్వేషన్లు అమలు చేయాలి

- సీతారామ ప్రాజెక్ట్ నీళ్లను జిల్లాలోని ప్రతి ఎకరాకు అందించాలి
- జిఎల్ఎస్ జేఏసీ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్





**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాద్రి జిల్లాలో 80 శాతం గిరిజన జనాభా ఉంటె జీవో 33 ప్రకారం 10 శాతం రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని, జనాభా దామాషా ప్రకారం గిరిజనులకు 80 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని జిఎల్ఎస్ జేఏసీ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ డిమాండ్ చేశారు. శనివారం కొత్తగూడెం క్లబ్ లో భట్టు జుంకీలాల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన గిరిజన లంబాడి సంఘాల జాక్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగం అమలు కాకముందు నుండి లంబాడీలు ఎస్టీలుగా గుర్తించబడి ఉన్నారనీ, స్వాతంత్ర్యం అనంతరం కూడా షెడ్యూల్ తెగలుగానే గుర్తించబడి ఉన్నారన్నారు. ఏజెన్సీ గిరిజనులకు ప్రాణవాయువైన జీవో నెంబర్.3 స్థానంలో కొత్త జీవోను తీసుకువచ్చి ఏజెన్సీలో వంద శాతం ఉద్యోగాలు గిరిజనులతోనే భర్తీ చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అతి పెద్ద పారిశ్రామిక ప్రాంతం కావడం వల్ల స్థానిక ప్రజలు క్యాన్సర్ బారిన పడుతున్నారని, గిరిజన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో క్యాన్సర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలన్నారు. గోదావరి పరివాహక ప్రాంతమైన భద్రాద్రి జిల్లాకు సీతారామ ప్రాజెక్టు నీళ్లు అందించకపోవడం దారుణమని, జిల్లాలోని ప్రతి ఎకరాకు అందించాలనీ కోరారు. అనంతరం పూర్తిస్థాయి జాక్ కమిటీని ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా బోడా లాలు, జనరల్ సెక్రటరీగా బానోత్ రమేష్, వైస్ చైర్మన్‌లుగా లావుడియా ప్రసాద్, గురీగులోత్ రాజేష్, లాకావత్ వెంకటేశ్వర్లు, గుగులోతు శ్రీనివాస్, భూక్య వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శులుగా హలవత్ రామారావు, గుగులోత్ దేవీలాల్, మూడ్ బాలాజీ, ధరావత్ సురేష్, బర్మావత్ హరి, లావూరి శ్రీనివాస్, మాళోత్ శివ, బానోత్ దుర్గా ప్రసాద్, నూనావత్ రాంబాబు, పాడియా నాగేశ్వరరావు, అధికార ప్రతినిధులు, కోశాధికారి, సంయుక్త కోశాధికారి, లీగల్ అడ్వైజర్లు, సంయుక్త కార్యదర్శులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ, ప్రచార కార్యదర్శులు, సభ్యులను ఎన్నుకుని నియామకపత్రాలు అందించారు.

# అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల దాడి

- మందలపల్లి క్రాస్ రోడ్ వద్ద మూడు ఇసుక లారీలు సీజ్
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని కొవ్వూరు నుంచి అశ్వారావుపేట మీదుగా ఖమ్మం వైపు అక్రమ రవాణా
- దమ్మపేట పోలీసులు కేసులు నమోదు







**చర్చ:- దమ్మపేట :** అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల పరిధిలో మందలపల్లి క్రాస్ రోడ్ వద్ద ప్రత్యేక సమాచారంతో దమ్మపేట పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో మూడు భారీ ఇసుక లారీలు అక్రమ రవాణాలో పట్టుబడ్డాయి. ఈ లారీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కొవ్వూరు ప్రాంతం నుంచి ఖమ్మం వైపుగా అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండగా దమ్మపేట పోలీసుల పట్టుకున్నారు. పోలీసుల సమాచారం ప్రకారం.. కొవ్వూరు నుంచి సేకరించిన ఇసుకను ఖమ్మం జిల్లా లోని వివిధ ప్రాంతాల్లోని నిర్మాణ ప్రదేశాలకు సరఫరా చేసేందుకు రాత్రివేళల్లో ఈ లారీలు తరలింపులు చేస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. ప్రభుత్వ అనుమతులు, తగిన పత్రాలు లేకుండా పెద్ద ఎత్తున రవాణా చేస్తుండటంతో పోలీసులు వాహనాలను సీజ్ చేశారు. అక్రమ ఇసుక రవాణాను ఏ పరిస్థితుల్లోనూ ఉపేక్షించమని ఉన్నతాధికారుల ఆదేశాలు ఉన్నాయి. సమాచారం అందిన వెంటనే దమ్మపేట చెక్‌పోస్ట్ వద్ద నిఘా పెట్టి మూడు లారీలను అదుపులోకి తీసుకున్నాము. బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని దమ్మపేట పోలీసు అధికారులు వెల్లడించారు. ఇసుక మాఫియాల వల్ల రహదారులు దెబ్బతింటున్నాయన్న ప్రజల ఫిర్యాదులు ఇటీవల పెరుగుతున్న నేపథ్యంలో పోలీసులు చర్యలు మరింత వేగవంతం చేశారు. అక్రమ ఇసుక రవాణాతో రాత్రివేళ భారీ వాహనాల రాకపోకలతో గ్రామీణ రహదారులపై ప్రమాదాలు అధికం అవుతున్నాయని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు చేపట్టిన ఈ చర్యకు ప్రజలు స్వాగతం పలికారు. సీజ్ చేసిన మూడు లారీలను ప్రస్తుతం దమ్మపేట పోలీసుస్టేషన్‌కు తరలించి కేసులు నమోదు చేశారు. ఇసుకను ఎక్కడి నుంచి ఎక్కడికి తరలిస్తున్నారని? అక్రమ రవాణాకు వెనుక ఉన్న ముఠా ఎవరు? మధ్యవర్తులు ఎవరెవరు? అనే దానిపై పోలీసులు మరింత లోతుగా విచారణ చేపట్టారు. ఇసుక మాఫియాలకు గట్టి చెక్ పెట్టే దిశగా దమ్మపేట మండలం లో మరిన్ని తనిఖీలు చేపట్టనున్నట్లు సమాచారం. అక్రమ రవాణా నివారణకు ప్రత్యేక పహారా బృందాలను ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# మైదా పిండితో చేసిన ఆహారాలను అధికంగా తింటున్నారా



ఈ ఆధునిక యుగంలో చాలా మంది ఇంట్లో తయారు చేసిన ఆహారాల కన్నా బయట ఫుడ్స్‌నే ఎక్కువగా తింటున్నారు. అయితే అక్కడి వరకు బాగానే ఉన్నా చాలా మంది జంక్ ఫుడ్‌ను తింటున్నారు. జంక్ ఫుడ్‌కు అలవాటు పడిన ప్రజలు ఆ ఫుడ్స్‌ను తినకుండా ఉండలేకపోతున్నారు. గతంలో జంక్ ఫుడ్‌ను చాలా తక్కువగా తినేవారు. కానీ ప్రస్తుతం సోషల్ మీడియా పుణ్యమా అని ఫుడ్ రీల్స్‌ను చూసి చాలా మంది జంక్ ఫుడ్ ఎక్కడ లభిస్తుందో తెలుసుకుని మరీ తింటున్నారు. అయితే ఈ రకమైన ఆహారపు అలవాట్లు మన ఆరోగ్యానికి తీవ్రమైన హాని చేస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. జంక్ ఫుడ్‌ను అధికంగా తినడం మంచిది కాదని వారు సూచిస్తున్నారు. బయట మనం తినే అధిక శాతం ఆహారాల్లో చాలా వరకు మైదా కలుస్తుందని, ఇది మన ఆరోగ్యానికి ఎంతో కీడు చేస్తుందని అంటున్నారు. మైదా పిండి కలిసిన ఆహారాలను తినడం వల్ల అనేక వ్యాధులు వస్తాయని వారు హెచ్చరిస్తున్నారు.మైదా పిండి మనకు చాప కింద నీరులా అనేక రోగాలను కలిగిస్తుందని వైద్యులు అంటున్నారు. మైదా పిండితో తయారు చేసిన వంటకాలు రుచిగానే ఉంటాయి. కానీ వాటిని తరచూ తినడం మంచిది కాదని వారు చెబుతున్నారు. ప్రస్తుతం చాలా వరకు ప్రాసెస్ చేయబడిన ఆహారాలతోపాటు బయట లభించే అనేక రకాల ఆహారాల్లో మైదా పిండిని అధికంగా ఉపయోగిస్తున్నారు. మైదా పిండి అంటే రీఫైన్ చేయబడిన పిండి అని అర్థం. ఇందులో ఎలాంటి పోషకాలు ఉండవు. ఈ పిండిని ఎక్కువగా రోటీలు, పూరీ, చపాతీ, బేకరీ ఐటమ్స్ వంటి ఆహారాల్లో ఉపయోగిస్తున్నారు. అందుకనే ఈ ఆహారాలు టేస్టీగా ఉంటాయి. కానీ పోషక విలువలు అసలు ఉండవు. కనుక అలాంటి ఆహారాలను తింటే ఆరోగ్యానికి హాని కలుగుతుంది. మైదా పిండి తెల్లగా ఉంటుంది. ఎందుకంటే గోధుమ పిండిని బాగా ప్రాసెస్ చేసి రీఫైన్ చేసి దాన్ని తయారు చేస్తారు. కనుకనే మైదా పిండి తెల్లగా వస్తుంది.గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా ఎక్కువ..ఇక మైదా పిండి గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ చాలా అధికంగా ఉంటుంది. ఇది ఏకంగా 71 వరకు ఉంటుంది. అంటే ఈ పిండితో తయారు చేసిన ఆహారాలను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు అమాంతం పెరుగుతాయన్నమాట. ఇది డయాబెటిస్ ఉన్నవారికి ఏమాత్రం మంచిది కాదు. ఇక ఆరోగ్యవంతమైన వారు కూడా మైదా పిండితో తయారు చేసిన ఆహారాలను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు దీర్ఘకాలం పాటు అధికంగా ఉంటాయి. కనుక దీర్ఘకాలంలో ఈ పిండి డయాబెటిస్ వచ్చేలా చేస్తుంది. అలాగే మైదా పిండిని తినడం వల్ల శరీరంలో కొవ్వు అధికంగా చేరుతుంది. దీని వల్ల అధికంగా బరువు పెరుగుతారు. ఇక ఈ పిండిని అధికంగా తింటే క్యాన్సర్‌కు కారణం అవుతుందని కూడా హెచ్చరిస్తున్నారు.ఎట్టి పరిస్థితిలోనూ తినకూడదు..మైదా పిండిని రుమాలీ రోటీ, నాన్, కేకులు, రొట్టెలు, కాల్చిన ఆహారాలు, బిస్కెట్లు, స్నాక్స్, పాస్తా, నూడుల్స్, సమోసాలు వంటి ఆహారాల్లో ఉపయోగిస్తారు. ఇలా చెప్పుకుంటూ పోతే మైదా పిండి కలిసే ఆహారాల జాబితా చాంతాడంత అవుతుంది. కనుక మీరు ఆహారాలను ఎక్కువగా బయట తింటుంటే మైదా లేని వాటిని తినడం మంచిది. లేదంటే అనారోగ్యాలను కొని తెచ్చుకున్నట్లు అవుతుంది. హెూటల్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, రెస్టారెంట్లు, ఫుడ్ కోర్టులు, రహదారుల పక్కన చిరు వ్యాపారులు, బేకరీల్లో తయారు చేసే ఆహారాల్లో మైదా పిండిని అధికంగా ఉపయోగిస్తున్నారు. కనుక ఇలాంటి చోట్ల ఆహారాలను మీరు తింటుంటే జాగ్రత్తగా ఉండాల్సిందేనని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే ఇది తెల్లని విషంగా మారిందని, తీవ్రమైన అనారోగ్య సమస్యలను కలగజేస్తుందని అంటున్నారు. మైదా పిండి కలిసిన ఫుడ్స్‌ను తినడం వల్ల శరీరంలో కొవ్వు నిల్వలు పెరిగిపోతాయి. దీని వల్ల మెటబాలిజం మందగిస్తుంది. అధికంగా బరువు పెరుగుతారు. ఇన్సులిన్ నిరోధకత పెరుగుతుంది. ఇది టైప్ 2 డయాబెటిస్‌కు కారణం అవుతుంది. అలాగే గుండె జబ్బులు, క్యాన్సర్, అల్జీమర్స్, ఆర్థరైటిస్ వంటి వ్యాధులు వస్తాయి. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు అధికంగా పెరుగుతాయి. ఇలా మైదా పిండి అన్ని రకాలుగా మనకు కీడు చేస్తుంది, కనుక దీన్ని ఎట్టి పరిస్థితిలోనూ తీసుకోకూడదని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ మీట్‌లో జిల్లా క్రీడాకారుల ప్రతిభ



**చర్చ, కొత్తగూడెం:** హైదరాబాద్ జింఖానా స్టేడియంలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ మీట్‌లో కొత్తగూడెంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలను సాధించారు. ఈనెల 26 నుండి డిసెంబర్ 31 వరకు హర్యానా రాష్ట్రంలోని భీమ్ స్టేడియం, భీవానిలో జరగనున్న జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు వీరంతా ఎంపికయ్యారు. జిల్లా యువజన క్రీడా కార్యాలయం అధికారి ద
పరంధాం రెడ్డి, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహీధర్, జాతీయ కోచ్ ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్, జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ వాసిరెడ్డి నరేష్‌లు క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయిలో కూడా పతకాలు సాధించి జిల్లా పేరు ప్రఖ్యాతలు పెంచాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీఈటీ అరుణకుమారి, కోచ్‌లు డి.మల్లికార్జునరావు, సుష్మా బాయి తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకము





**చర్చ:- హుస్నాబాద్ :** సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా గ్రామాల్లో నేరాలను సమర్థవంతంగా నియంత్రించవచ్చుని హుస్నాబాద్ ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కూచనపల్లి గ్రామస్థులకు సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... నేరాల అదుపునకు ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని తెలిపారు. కూచనపల్లి గ్రామంలో 7 సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్థులు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానంగా పనిచేస్తుందని ఆయన ఉద్ఘాటించారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు లేదా దొంగతనాలు జరిగినప్పుడు సీసీ కెమెరాలు ఉంటే, నిందితులను గుర్తించి కేసు ఛేదించడానికి చాలా తక్కువ సమయంలో సాధ్యమవుతుందని చెప్పారు. కావున, ప్రతి గ్రామంలోనూ నేరాలు లేని వాతావరణం కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడానికి ప్రజలు చొరవ తీసుకోవాలని ఆయన కోరారు.

## ఎమ్మెల్యే జారే సుడిగాలి పర్యటన





**చర్చ:- అశ్వారావుపేట :** చంద్రుగొండ మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పర్యటన చేసి ముందుగా వెంగళరావుపాలెం గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసి పూర్తికాబడ్డ బానోత్ అంజిత ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం లబ్ధిదారుని ఇంట్లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి భోజనం చేశారు అలాగే తుంగారం గ్రామంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ఆయన ఈ సందర్భంగా వివరించారు పర్యటనలో భాగంగా అయ్యన్నపాలెం గ్రామంలో వాసం గౌతమి అనారోగ్యంతో అకాల మరణం చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మండల అధికారులు కార్యకర్తలు, అభిమానులు ఇందిర మహిళా శక్తి స్వయం సహాయక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయానికి పుస్తక వితరణ



**చర్చ, కొత్తగూడెం:** జిల్లా కేంద్ర గ్రంథాలయానికి సింగరేణి మాజీ డైరెక్టర్ డి .సత్యనారాయణ రావు వైద్య విద్య, ఇంజనీరింగ్ విద్యకు సంబంధించి రూ.5 వేల విలువగల పుస్తకాలు వితరణగా అందించారు. శనివారం జిల్లా గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో వీటిని గ్రంథాలయంలో ఇచ్చారు. ఈ సందర్భంగా సత్యనారాయణకు చైర్మన్ వీరబాబు గ్రంథాలయం తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు జి మణి మృదుల, పాఠకులు పాల్గొన్నారు.

## జాతి మనుగడ కోసం ప్రతి ఒక్కరు పోరాడాలి

- జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్



**చర్చ, జూలూరుపాడు:** జాతి మనుగడ కోసం ప్రతి ఒక్కరూ పోరాడాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బంజారా సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్ పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని మాచిన్నపేట తండాలో జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా బంజారా జాతిలో ఉన్న ప్రతి ఒక్కరూ జాతి కోసం పోరాలని పిలుపునిచ్చారు. బంజారాల సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకునేందుకు అందరు ముందుకు రావాలని కోరారు. తుల్జా భవాని జాతర ను ఘనంగా నిర్వహించుకునేందుకు బంజార జాతి అంతా కలిసి రావాలని అన్నారు. బంజారాలకు అన్ని విధాలుగా బంజారా సంఘాల జేఏసీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. యువత జేఏసీలో భాగస్వాములై భవిష్యత్ తరాలకు దిశ నిర్దేశం చేయాలని కోరారు. కో కన్వీనర్లుగా నియామక పత్రాలు అందజేసిన జేఏసీ చైర్మన్.. డాక్టర్ శంకర్ నాయక్ ..వైస్ చైర్మన్... బానోత్ వీరు నాయక్... జూలూరుపాడు మండలానికి చెందిన మూడ్ రమేష్. భూక్యా లలిత, నాగులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బంజారా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కో కన్వీనర్లుగా బాధ్యతలు ఇచ్చారు. ఈసమావేశంలో జేఏసీ వైస్ చైర్మన్ భానోత్ వీరు నాయక్, జూలూరుపాడు మజీ ఎంపిపి మూడ్ చిట్టిబాబు, జేఏసీ ప్రధాన కార్యదర్శులు కాన్షిరం గుగులోత్ కేశవ్, ట్రెజరర్ బానోత్ రమేష్, కో కన్వీనర్లు గూగులోత్ మోహన్, బానోత్ మోహన్, లావుడియా హనుమంతు, మురళి, భూక్య లలిత, స్రవంతి, మూడ్ రమేష్, బాలియా, హరికిషన్, భద్రం, జగదీష్ లక్ష్మి, నగేష్, నరేష్, రవి, ఆటో యూనియన్ వెంకటేష్, నాగు, ఇరియా, సునీత, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం,
నవంబర్ 23, 2025

నిజాల నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక



# ఇందిరమ్మ ఇళ్లకు కష్టం తీరింది ఇక లబ్ధిదారులకు ఆ టెన్షన్ అవసరం లేదు



**హైదరాబాద్ :** పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగాన్ని పెంచేందుకు ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటుంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'ఇసుక బజార్' విజయవంతంగా దూసుకుపోతోంది. మెదక్ జిల్లా నర్సాపూర్లో రెండు నెలల కిందట ప్రారంభించిన ఇసుక బజార్ ద్వారా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇసుక కొరత సమస్యలు తొలగిపోయాయి. ఫలితంగా జిల్లాలో ఇళ్ల నిర్మాణాలు ముమ్మరంగా సాగుతున్నాయి. నర్సాపూర్ఇసుక బజార్జిల్లాలోని దాదాపు సగం మండలాలకు ఇసుక సరఫరా కేంద్రంగా మారింది. గత రెండు నెలల్లో సుమారు 700 మంది లబ్ధిదారులకు మొత్తం 3,500 మెట్రిక్ టన్నుల ఇసుకను పంపిణీ చేశారు.మెదక్ జిల్లావ్యాప్తంగా మొత్తం 916 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు లక్షా 71 వేల టన్నుల ఇసుక అవసరమవుతుందని అధికారులు అంచనా వేశారు. ప్రతి ఇంటి నిర్మాణానికి 36 టన్నుల ఇసుకను ప్రభుత్వం సరఫరా చేస్తోంది. అక్రమాలకు తావు లేకుండా మైనింగ్, రెవెన్యూ, గృహనిర్మాణ, టీడీఎండీసీ అధికారులు సంయుక్తంగా ఈ ఇసుక సరఫరాను కట్టుదిట్టంగా పర్యవేక్షిస్తున్నారు. లబ్ధిదారుల ఇళ్లకు తక్కువ ధరకు నాణ్యమైన ఇసుకను అందించేందుకు రాష్ట్రంలోని వివిధ క్వారీల నుంచి సేకరిస్తున్నారు. నల్గొండ జిల్లాలోని వంగమర్రి, కరీంనగర్ జిల్లాలోని కొండపాక క్వారీల నుంచి ఇసుకను నర్సాపూర్ ఇసుక బజార్కు తరలిస్తున్నారు. నర్సాపూర్, కౌడిపల్లి, చిలప్చెడ్, టేక్మాలు, చేగుంట, శివ్వంపేట, తూప్రాన్, నార్సింగి తదితర మండలాల లబ్ధిదారులు ఈ బజార్ సేవలను వినియోగించుకుంటున్నారు.లబ్ధిదారులు ఇసుక పొందడానికి గృహ నిర్మాణ ఏఈ నుంచి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ఉద్దేశించిన ఉత్తరం పొందాలి. అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శి వద్ద టోకెన్ తీసుకోవాలి. ఆన్లైన్లో ఇసుక ధర చెల్లించి, తమ ట్రాక్టర్ను వేబ్రిడ్జి వద్దకు తీసుకొస్తే.. అక్కడే ఇసుకను కొలిచి నింపుతారు. ఒక టన్ను ఇసుకను రూ. 1200 చొప్పున అందజేస్తున్నారు. లబ్ధిదారులు కేవలం రవాణా ఛార్జీలు మాత్రమే చెల్లించడం వల్ల వారికి భారీ ప్రయోజనం చేకూరుతోందని శాండ్ బజార్ నిర్వాహకుడు రాకేశ్రెడ్డి తెలిపారు. టోకెన్ తెచ్చిన వెంటనే పంపిణీ చేపడుతుండడం వల్ల మంచి స్పందన లభిస్తోందని చెప్పారు.గతంలో ఇసుక దొరక్క, దొరికినా అధిక ధరలు చెల్లించి కొనుగోలు చేయడంతో లబ్ధిదారులు అనేక అవస్థలు ఎదుర్కొన్నారు. సెప్టెంబరులో మంత్రి వివేక్ వెంకటస్వామి ఈ ఇసుక బజార్ను ప్రారంభించడంతో తమ కష్టాలు తొలగిపోయాయని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మెదక్లో కూడా ఇలాంటి ఇసుక బజార్ను ఏర్పాటు చేస్తామని ప్రకటించినప్పటికీ.. ఆ ప్రక్రియ ఇంకా ముందుకు సాగలేదు. మిగిలిన మండలాల్లోని లబ్ధిదారుల కోసం త్వరలో మెదక్లోనూ ఇసుక బజార్ను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# సింగూరు డ్యాంను పరిశీలించిన అధ్యయన కమిటీ



**సంగారెడ్డి, నవంబర్ 22:** సింగూరు ప్రాజెక్టుమరమ్మతులపై ప్రభుత్వం దృష్టి సారించిన విషయం తెలిసిందే. మరమ్మతుల కోసం ఇటీవల ఏడుగురు సభ్యులతో కూడిన అధ్యయన కమిటీని సర్కార్ ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో ఆనకట్ట మరమ్మతుల కోసం సింగూర్ డ్యాంను అధ్యయన కమిటీ (శనివారం) పరిశీలించింది. డ్యాంను పూర్తిగా ఖాళీ చేసి మరమ్మతులు చేపట్టాలా లేక కాపర్ డ్యాం నిర్మించి పనులు చేపట్టాలా అనే విషయంలో ప్రత్యక్షంగా కమిటీ పరిశీలన చేసింది. అధ్యయన కమిటీలో ఓఎసీ చైర్మెన్ అంజద్ హుస్సేన్, మిషన్ భగీరథ ఈ.ఎన్.సి కృపాకర్ రెడ్డి , హైదరాబాద్ మెట్రో వాటర్ టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్ ఉన్నారు.ప్రాజెక్టు ఖాళీ చేస్తే మూడు జిల్లాలకు తాగు నీటి ఇబ్బందులు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై అధ్యయన కమిటీ చర్చించింది. సింగూరు ప్రాజెక్టులో నిల్వ ఉన్న 16 టీఎంసీల నీటిలో 6 టీఎంసీల నీటిని కిందకి వదిలి 10 టీఎంసీల నిల్వతో మరమ్మతులు చేసే యోచనలో నీటి పారుదల శాఖ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో సాధ్యాసాధ్యాలపై సింగూర్ డ్యాంను అధ్యయన కమిటీ పరిశీలించి. ఆపై ప్రభుత్వానికి నివేదికను సమర్పించనుంది. కమిటీ నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. ప్రాజెక్టు ఆనకట్ట దెబ్బ తిన్నదని.. వెంటనే మరమ్మ తులు చేపట్టకపోతే ప్రమాదమని గతంలో నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ హెచ్చరించిన విషయం తెలిసిందే. ఎన్డీఎస్ఏ హెచ్చరికల నేపథ్యంలో మరమ్మతులకు రూ. 26 కోట్లు, ఇతర పనులకు రూ. 61.5 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది.

# 'స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి'



**పటాన్ చెరు, నవంబర్ 22 :** శాసనసభకు ఉప ఎన్నిక వచ్చినా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని నియోజకవర్గ ఇంచార్జి ఆదర్శ రెడ్డి తెలిపారు. శుక్రవారం రాత్రి పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ స్వగృహంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. శాసనసభకు ఉప ఎన్నిక వచ్చినా పార్టీ అభ్యర్థి గెలుపు కోసం నాయకులంతా కలిసికట్టుగా పని చేయాలని నియోజకవర్గంలో పార్టీ బలంగా ఉందని గుర్తు చేశారు.గుమ్మడిదల , పటాన్ చెరు మండలంలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ప్రజలకు తెలుపాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమాన్ని మరిచిపోయిందని ప్రజలకు వివరించే ప్రయత్నం చేయాలన్నారు. సమన్వయంతో పనిచేసి గెలిపే లక్ష్యంగా.పార్టీ బలోపేతం కోసం పట్టణ స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి గెలిపే లక్ష్యంగా ముందుకు పోవాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని కోరారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం నాయకులంతా సమావేశాలు ఏర్పాటు చేసి కార్యకర్తలను సమన్వయం చేయాలని కోరారు. గుమ్మడిదల మండలానికి పార్టీ ఇంచార్జీలుగా బీఆర్ఎస్ సీనియర్ నాయ కులు సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డిలను నియమిం చారు.పార్టీ పరిశీలకు లుగా జిన్నారం మాజీ జెడ్పీటీసీ కోలన్ బాల్ రెడ్డి, జిన్నారం మండల పార్టీ సీనియర్ నాయకుడు వెంకటేశం గౌడ్ను నియమించారు. పటాన్ చెరు మండలానికి కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్ ఇంచార్జి లుగా నియమించారు. పార్టీ పరిశీలకులుగా తెల్లా పూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తోంట అంజయ్య, తెల్లాపూర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్ను నియమించారు. ఈ సమాజంలో ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఆ భూములు బడాబాబులకు కట్టబెట్టే యత్నం



**న్యూఢిల్లీ, నవంబర్ 22:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి పారిశ్రామిక భూములను లాక్కుని పెద్ద కుంభకోణానికి తెరలేపుతున్నారని ఆరోపించారు. తెలంగాణలో ఇండస్ట్రీ భూములను బడా బాబులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. దాదాపు పదివేల ఎకరాల పారిశ్రామిక భూములను లాక్కుంటున్నారని వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీకి కప్పం కట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఈ స్కాంకు పాల్పడుతున్నారంటూ ఎంపీ ఫైర్ అయ్యారు.నాడు కేసీఆర్ కూడా ఇందిరా పార్క్, ఎన్టీఆర్ స్టేడియం భూములను లాక్కునే ప్రయత్నం చేస్తే అడ్డుకున్నామని గుర్తుచేశారు. పారిశ్రామిక భూములను ప్రజా ప్రయోజనాల కోసమే కేటాయించాలని డిమాండ్ చేశారు. పారిశ్రామిక భూములను లాక్కునే పాలసీని క్యాబినెట్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తెలం గాణలో ఒక బీజేపీ ఎంపీకి అధిష్టానం నోటీసు ఇచ్చిన అంశం తన దృష్టికి రాలేదని చెప్పుకొచ్చారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమిపై ఎక్కడ తప్పు జరిగిందో సమీక్షించుకుంటామని చెప్పారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఎన్నికలు ఖాయమన్నారు. అందులో బీజేపీ గెలుస్తుందంటూ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ బీజేపీకి మంచి రోజులు రాబోతున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీ అధికారంలోకి వస్తే హైదరాబాద్లో పారిశ్రామిక భూములు కాపాడుతామని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు.

# మావోయిస్టులపై రూ.1.41కోట్ల రివార్డు చెప్పినట్లే చేసిన అధికారులు, డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట 37 మంది



తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ దిశగా ఒక చారిత్రక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో ఏకంగా 37 మంది మావోయిస్టులు లొంగిపోయారు. సాయుధ పోరాట మార్గాన్ని వీడి, జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకొచ్చారు. లొంగిపోయిన ఈ మావోయిస్టులు తమ వద్ద ఉన్న ఆయుధాలను కూడా పోలీసులకు అప్పగించారు.లొంగిపోయిన వారిలో ముగ్గురు కీలకమైన రాష్ట్ర కమిటీ సభ్యులు ఉండటం ఈ లొంగుబాటులో అత్యంత ముఖ్యమైన అంశం. కొయ్యల సాంబయ్య అలియాస్ ఆజాద్, నారాయణ అలియాస్ రమేశ్, సోమ్దా అలియాస్ ఎర్ర. వీరితో పాటు.. ముగ్గురు డివిజనల్ కమిటీ సభ్యులు, తొమ్మిది మంది ప్రాంతీయ కమిటీ సభ్యులు, 22 మంది దళ సభ్యులు కూడా లొంగిపోయిన వారిలో ఉన్నారు. ఈ 37 మందిలో.. ముగ్గురు మినహా మిగిలిన 34 మంది ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందినవారని డీజీపీ వెల్లడించారు.పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా గత అక్టోబర్ 21న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులకు జనజీవనంలో కలిసిపోవాలని ఇచ్చిన పిలుపుమేరకే వీరంతా ప్రభావితమై లొంగిపోయారని డీజీపీ శివధర్ రెడ్డి వివరించారు. ఈ లొంగుబాటుకు ప్రభుత్వం తరపున తక్షణ సాయం కింద ఒక్కొక్కరికి రూ.25 వేలు అందజేశారు. వీరిపై ప్రకటించిన మొత్తం రివార్డు విలువ భారీగా ఉంది. ఒక్క ఆజాద్‌పై రూ.20 లక్షలు, అప్పాస్ నారాయణపై రూ.20 లక్షలు చొప్పున రివార్డు ప్రకటించబడింది. లొంగిపోయిన మావోయిస్టులందరిపైనా కలిపి మొత్తం రూ.1.41 కోట్ల రివార్డు ఉంది. ఆ మొత్తాన్ని పూర్తిస్థాయిలో వారికే అందజేస్తామని డీజీపీ స్పష్టం చేశారు. తెలంగాణకు చెందిన మావోయిస్టులకు ప్రభుత్వం ఇచ్చే పునరావాస ప్యాకేజీ పూర్తిగా అందుతుందని భరోసా ఇచ్చారు.అజ్ఞాతంలో ఉన్న వారికి డీజీపీ సూచన.తెలంగాణ రాష్ట్రానికి చెందిన మరో 59 మంది మావోయిస్టులు ఇంకా అజ్ఞాతంలోనే ఉన్నారని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. వీరిలో ఐదుగురు కీలకమైన కేంద్ర కమిటీ సభ్యులు ఉన్నారు. ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, పాక హనుమంతు అలియాస్ గణేశ్, బడె చొక్కారావు అలియాస్ దామోదర్. వీరితో పాటు రాష్ట్ర కమిటీలో కూడా 10 మంది ఉన్నారని డీజీపీ వివరించారు.శాంతియుత సమాజాన్ని నిర్మించే లక్ష్యంతో.. మిగిలిన మావోయిస్టులు కూడా హింసా మార్గాన్ని విడిచిపెట్టి, వీలైనంత త్వరగా లొంగిపోవాలని ఆయన సూచించారు. లొంగిపోయిన వారికి జీవితాన్ని పునర్నిర్మించుకునేందుకు ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందుతాయని.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీజీపీ ఉద్బోధించారు. ఈ భారీ లొంగుబాటు రాష్ట్రంలో మావోయిస్టు కార్యకలాపాలను పూర్తిగా నిలువరించడానికి ఒక బలమైన సంకేతంగా చెప్పుకోవచ్చు.

# ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన మంత్రి వాకిటి శ్రీహరి



**మక్తల్ :** ఇందిరా మహిళా శక్తిలో భాగంగా మక్తల్ పట్టణంలో మహిళలకు శనివారం ఇందిరమ్మ చీరలను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడారు.ప్రభుత్వం మహిళలను నాణ్యమైన చీరలు అందజేస్తుం దన్నారు. ప్రధానమంత్రిగా ఇందిరమ్మ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటుగా, రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యమన్నారు. హాస్టల్ పిల్లలకు డైట్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలను పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. డిసెంబర్ ఒకటిన రూ.4,500 కోట్ల బడ్జెట్‌తో మక్తల్- నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని వివరించారు.మక్తల్- నారాయణపేట 4 లేన్ ల రహదారికి, నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనాలకు సీఎం శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తదితరులు పాల్గొన్నారు .

# ఫుట్‌పాత్‌లపై షాపులు కూల్చివేతలు మొదలు



**హైదరాబాద్ :** నగరాల్లో పాదచారులు సురక్షితంగా నడవడానికి.. రోడ్డు ప్రమాదాల నుంచి రక్షణ పొందడానికి ఫుట్‌పాత్‌లను (నడిచే దారులు) నిర్మిస్తారు. కానీ.. దురదృష్టవశాత్తూ, తెలంగాణలోని ప్రధాన నగరాలలో ఈ దారులు ఇప్పుడు తాత్కాలిక దుకాణాలు, వ్యాపార సంస్థల ఆక్రమణకు గురవుతున్నాయి. ముఖ్యంగా.. నిత్యం రద్దీగా ఉండే హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారిపై ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంది.హైదరాబాద్ లోని అతిపెద్ద కూడళ్లలో ఒకటైన ఆరాంఘర్ జంక్షన్ (పిల్లర్ నంబర్ 294 పరిధి) వద్ద.. ఇదే పరిస్థితి నెలకొంది. ఇక్కడ పలువురు వ్యాపారులు ఫుట్‌పాత్‌లను యథేచ్ఛగా ఆక్రమించి.. స్థిరమైన, తాత్కాలిక షాపులను నిర్మించుకున్నారు. దీని కారణంగా రోడ్డుపై నడవాల్సిన పాదచారులు బస్సుల దారిలో.. వాహనాల మధ్యలో నడవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇది కేవలం పాదచారులకే కాక.. ప్రధాన రహదారిపై ట్రాఫిక్ నెమ్మదించడానికి, ప్రమాదాలు జరగడానికి కూడా ప్రధాన కారణంగా మారుతోంది.ఈ ఆక్రమణల వల్ల స్థానిక ప్రజలు, ప్రయాణికుల నుంచి టౌన్ ప్లానింగ్ అధికారులకు తరచుగా ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదుల మేరకు.. రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి ఆదేశాల మేరకు.. టౌన్ ప్లానింగ్ సిబ్బంది శనివారం (నవంబర్ 22) ఉదయం భారీ స్థాయిలో కూల్చివేత ఆపరేషన్‌ను చేపట్టారు. ఆక్రమణలను తొలగించే క్రమంలో.. రంగంలోకి దిగిన కొందరు వీధి వ్యాపారులు అధికారుల పనిని అడ్డుకోవడానికి ప్రయత్నించారు. దీనితో ఆరాంఘర్ చౌరస్తా వద్ద కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పరిస్థితి చేయి దాటకుండా ఉండేందుకు.. అధికారులు భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలీసులు రంగంలోకి దిగి ఆందోళన చేస్తున్న వ్యాపారులను బలవంతంగా చెదరగొట్టి కూల్చివేత పనులను పూర్తి చేశారు.ఫుట్‌పాత్‌ల ఆక్రమణ అనేది పట్టణ ప్రణాళికలో తీవ్రమైన సమస్య. నగరపాలక సంస్థలు, రహదారులు, భవనాల శాఖ నిధులు ఖర్చు చేసి నడిచే వారి కోసం నిర్మించిన ఈ దారులను ఆక్రమించడం కేవలం ప్రజా ధనాన్ని వృథా చేయ డమే కాదు.. ప్రజల భద్రతా హక్కులను కూడా హరించడమే అవుతుంది. ఈ ఆక్రమణల వల్ల వీధి లబ్ధి పొందుతున్నప్పటికీ.. వందల మంది ప్రజలు నిత్యం ప్రమాదాల అంచున ప్రయాణిస్తున్నారు.

# సర్పంచ్ ఎన్నికల వేళకలెక్టర్ల బదిలీలు ఈ 4 జిల్లాలకు కొత్త కలెక్టర్లు




**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. పరిపాలన యంత్రాంగాన్ని మరిం త పటిష్టం చేసేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇప్పటికే 32 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేసిన ప్రభుత్వం.. ఇప్పుడు ఐఏఎస్ అధికారుల బదిలీలపై (కలెక్టర్ల బదిలీలు) దృష్టి సారించింది. ఈ మేరకు పలు జిల్లాల కలెక్టర్లను మార్చేందుకు కసరత్తు వేగవంతం చేసినట్లు ప్రభుత్వ వర్గాల సమాచారం. ముఖ్యంగా.. మూడు నుంచి నాలుగు జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించేందుకు రంగం సిద్ధమైంది. ఈ జాబితాలో రాజన్న సిరిసిల్ల, నిర్మల్, పెద్దపల్లి, రంగారెడ్డి వంటి కీలక జిల్లాలు ఉన్నట్లు తెలుస్తోంది. నూతన ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత పరిపాలనలో వేగం, పారదర్శకత కోసం ఈ మార్పులు అవసరమని ఉన్నతాధికారులు భావిస్తున్నారు.ప్రస్తుత కలెక్టర్ల పనితీరు.. ముఖ్యంగా సంక్షేమ పథకాల అమలులో వారి నిబద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నారు. పలు ప్రభుత్వ సమావేశాలు, సమీక్షా సమావేశాలలో అధికారుల పనితీరును మెరుగుపరుచుకోవాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచనలు చేస్తూనే వస్తున్నారు. ఈ క్రమంలో.. ఎన్నికల నిర్వహణకు ముందు సమర్థవంతంగా, కావడానికి ముందుగానే.. ఎన్నికల విధులను పర్యవేక్షించడానికి వీలుగా.. సమర్థులైన జిల్లా అధికారులను నియమించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఎన్నికల నిర్వహణలో జిల్లా కలెక్టర్ల పాత్ర అత్యంత కీలకం కాబట్టి, ఈ బదిలీలు కీలకమైనవిగా పరిగణించబడుతున్నాయి.అదనంగా.. గత ప్రభుత్వ హయాంలో పనిచేసిన కొందరు అధికారులపై కొన్ని ఆరోపణలు, పనితీరు లోపాలు ఉన్నట్లుగా ప్రభుత్వానికి నివేదికలు అందాయి. అటువంటి వారిని తప్పించి, నూతన ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా పనిచేసే అధికారులకు బాధ్యతలు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. ఈ ఐఏఎస్‌ల బదిలీల పరిపాలన వేగం పెరిగి, ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని ప్రభుత్వం ఆశిస్తోంది. ఈ బదిలీల ప్రక్రియ వచ్చే వారంలోనే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# శివాలయ భూమిపై సర్వే చేపట్టాలి

**మోటకొండూర్, నవంబర్ 22 :** మోటకొండూర్ మండల కేంద్రంలోని శివాలయానికి సంబంధించిన భూమిపై వెంటనే సర్వే నిర్వహించాలని, అట్టి భూమిని గుర్తించి హద్దులు పెట్టాలని కోరుతూ శివాలయ, అయ్యప్ప స్వామి భక్తులు శుక్రవారం తాసీల్దార్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. అనంతరం తాసీల్దార్ నాగదివ్యకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఆలయానికి చెందిన సుమారు 3 ఎకరాల భూమి కబ్జాకి గురైందని ఆరోపించారు. ఈ భూమిని కొంతమంది ఆక్రమించుకున్నట్లు తెలిపారు. కావునా ఈ భూమికి సంబంధించిన రికార్డులను పరిశీలించి, శాశ్వత పరిష్కారం కోసం వెంటనే క్షేత్ర స్థాయి సర్వేను చేపట్టాలని కోరారు. భక్తుల భావోద్వేగాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు భాస్కరుణి రఘునాథరాజు, ఎగ్గిడి కృష్ణ, గాజుల బాలరాజు, కనపర్తి నాగేశ్వర్ రావు, జీవిలికపల్లి రాములు, సిరబోయిన వెంకట్ మల్లేశ్, బాల్ద నర్సింహులు, తండ మల్లేశ్, వంగాల మల్లేశ్ పాల్గొన్నారు

## అల్లూరి జిల్లాలో పోలీసుల ఆంక్షలు




**అల్లూరి జిల్లా, నవంబరు 22:** మారేడుమిల్లి అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో ప్రజాప్రతినిధులకు ఏపీ పోలీసులు ఆంక్షలు విధించారు. మన్యంలోకి రావద్దని ప్రజాప్రతినిధులకు ఆదేశాలు జారీ చేశారు. సురక్షిత ప్రాంతాల్లోనే ఉండాలని సూచించారు. (ఆది వారం) దేశవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చారు మావోయిస్టులు. ఈ క్రమంలో ప్రజాప్రతినిధుల ఇళ్ల వద్ద పోలీసులు భద్రత చర్యలు చేపట్టారు. అయితే, వరుస ఎన్‌కౌంటర్లతో హడలిపోతున్నారు గిరిజనులు. ఏవోబీ సరిహద్దు ప్రాంతంతో పాటు మారేడుమిల్లి అడవుల్లో పోలీసుల కూంబింగ్ కొనసాగుతోంది. మైదాన ప్రాంతాల్లోనూ మావోయిస్టుల కోసం నిఘా పెట్టారు ఏపీ పోలీసులు.మృతదేహాలకు పోస్టుమార్టమ్ పూర్తి..మరోవైపు, మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన రెండు వరుస ఎన్‌కౌంటర్లలో 13 మంది మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు 10 మంది మృతదేహాలకు పోస్టుమార్టమ్ పూర్తి చేసి మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. మావోయిస్టు కీలకనేత సెంట్రల్ కమిటీ సభ్యుడు హిడ్మా, ఆయన సతీమణి రాజేతో పాటు మరో కీలకనేత ఏవోబీ ఇన్‌చార్జ్ టెక్ శంకర్, మల్ల, జ్యోతి, లోకేశ్, కరమ్ షమ్మీ, లక్మల్, కమ్లు మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు.సురేశ్ అలియాస్ రమేశ్, సైను అలియాస్ వాసు, అనిత, మృతదేహాలకు (శనివారం) పోస్టుమార్టమ్ నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. రంపచోడవరం ఏరియా ఆస్పత్రిలో పోస్టుమార్టమ్ నిర్వహించి మృతదేహాలను కుటుంబ సభ్యులకు పోలీసులు అప్పగిస్తున్నారు. కుటుంబ సభ్యుల డీఎన్ఏ ఆధారంగా మావోయిస్టుల మృతదేహాలను అప్పగిస్తున్నారు. టెక్ శంకర్ మినహా మృతిచెందిన మావోయిస్టులంతా చత్తీస్‌ఘడ్ సుక్మా జిల్లాకు చెందిన వారేనని పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో రంపచోడవరం ఏరియా ఆస్పత్రి వద్ద భారీ భద్రత ఏర్పాటు చేశారు ఏపీ పోలీసులు.

## పోలీసులు ఖాకీ బదులు ఎల్లో దుస్తులు వేసుకుంటున్నారని వైసీపీ ఎమ్మెల్సీ తీవ్ర వ్యాఖ్య




**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ పోలీస్ వ్యవస్థ పనితీరు నానాటికి దిగజారిపోతుందని వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణివిమరి్శంచారు. ప్రజల కోసం కాకుండా పాలకుల రక్షణ కోసం పనిచేస్తుందని శనివారం మీడియా సమావేశంలో ఆరోపించారు. కేంద్ర హెూంశాఖ ఇచ్చిన నివేదిక ప్రకారం బిహార్ లాంటి రాష్ట్రానికి 15 వ స్థానం రాగా , ఏపీ పోలీసు శాఖకు వందకు 16.70 పాయింట్లు మాత్రమే వచ్చాయని పేర్కొన్నారు.పోలీసు వ్యవస్థలను చంద్రబాబు, లోకేష్ భ్రష్టు పట్టించారని వెల్లడించారు. పోలీసులు ఖాకీ బదులు ఎల్లో దుస్తులు వేసుకుంటున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మూడు సింహాల పోలీసులు, మూడు పార్టీలకు తొత్తులుగా మారాయని విమర్శించారు. ఏపీలో రెడ్‌బుక్ పాలనను కొనసాగిస్తున్నారని విరుచుకుపడ్డారు.హెూంమంత్రి వంగలపుడి అనిత అసమర్ధ పాలన కారణంగా పోలీసు వ్యవస్థ దిగజారిందని అన్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి అమ్మకాలు, మహిళలు, చిన్నారులపై దౌర్జన్యాలను అరికట్టడంలో విఫలమయ్యారని తెలిపారు. అసమర్థ పాలనకు కారకులైన చంద్రబాబు, హెూంమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వైసీపీ హయాంలో పోలీసు శాఖకు 85 అవార్డులు వచ్చాయని తెలిపారు.

## పరకామణి చోరీ కేసు జర్నలిస్టు భద్రతపై హైకోర్టు కీలక ఆదేశాలు




**అమరావతి, నవంబర్ 22:** పరకామణి చోరి కేసులో సీఐడీ విచారణకు ఆదేశించాలని పిటిషన్ వేసిన జర్నలిస్ట్ శ్రీనివాసులుకు భద్రత కల్పించాలని ఏపీ హైకోర్టుఆదేశాలు జారీ చేసింది. తనకు బెదిరింపులు వస్తున్నాయని, భద్రత కల్పించాలని కోరుతూ జర్నలిస్ట్ హైకోర్టులో వ్యాజ్యం వేశారు. ఈ నెల 15న తనకు భద్రత కల్పించాలంటూ వినతి పత్రం సమర్పించినా కూడా పోలీసుల నుంచి స్పందన రాలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై (శనివారం) హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక ఉత్తర్వులు ఇచ్చింది.జర్నలిస్టుకు భద్రత కల్పించాలని తిరుపతి జిల్లా ఎస్పీకి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. పరకామణి కేసులో సాక్షులు, నిందితుడికి భద్రత కల్పించేలా సంబంధిత జిల్లా ఎస్పీకి ఆదేశాలు ఇవ్వాలని సీఐడీ డీజీ, రాష్ట్ర డీజీపీకి లేఖ రాసిన విషయాన్ని ఈ సందర్భంగా న్యాయస్థానం గుర్తుచేసింది. కేసు దర్యాప్తు ముగిసే వరకు పిటిషనర్‌కు భద్రత కల్పించాలని తిరుపతి జిల్లా ఎస్పీకి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.కాగా.. రెండు రోజుల క్రితం ఇదే కేసులో నిందితుడు సీవీ రవికుమార్, సాక్షులకు భద్రత కల్పించాలని సీఐడీ డీజీని హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఫిర్యాదుదారుడు సతీష్ కుమార్.. తిరుపతిలో దర్యాప్తు అధికారి ముందు హాజరయ్యేందుకు వెళుతూ అనూహ్యరీతిలో మరణించడం రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపింది. ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన న్యాయస్థానం నిందితుడు, సాక్షులకు దర్యాప్తు పూర్తి అయ్యే వరకు భద్రత కల్పించాలని ఆదేశించిన సంగతి తెలిసిందే.

## జనసేన కమిటీలపై పవన్ కల్యాణ్ ఫోకస్




**అమరావతి, నవంబరు 22:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పార్టీ నిర్మాణంపై ఫుల్ ఫోకస్ పెట్టారు. జనసేన కమిటీల నిర్మాణం, కూర్పుపై కసరత్తు చేస్తున్నారు. ఆయా నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతం, కార్యక్రమాల నిర్వహణపై కార్యకర్తల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని పవన్ కల్యాణ్ నిర్ణయించారు. పార్టీ కమిటీల నిర్మాణం, వాటి కూర్పుపై పార్టీ ముఖ్యులకు దిశానిర్దేశం చేశారు పవన్ కల్యాణ్పార్టీ కార్యక్రమాల నిర్వహణ, కార్యకర్తల మనో భావాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని పవన్ సూచించారు. ముఖ్యంగా ఉమ్మడి నెల్లూరు జిల్లా, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో బలమైన నేతలు ఉన్నారని పార్టీ హై కమాండ్ భావిస్తోంది. అక్కడ నాయకత్వాన్ని మరింత పటిష్టం చేసి, పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం నిర్ణయించారు. అధినేత ఇప్పటికే ఇచ్చిన ఆదేశాలను అనుసరించి వివిధ నియోజకవర్గాల నుంచి పార్టీ శ్రేణులు, వీర మహిళలతో చర్చిస్తోంది పార్టీ కేంద్ర కార్యాలయ బృందం.పార్టీ శ్రేణులు అందిస్తున్న సూచనలను నమోదు చేస్తున్నారు జనసేన హై కమాండ్.

## పుట్టపర్తికి ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్



**శ్రీ సత్యసాయి జిల్లా:** సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలు ప్రపంచవ్యాప్తంగా అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. పుట్టపర్తిలో సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ సహా అనేక రంగాల ప్రముఖులు హాజరవుతున్నారు. శనివారం ఉదయం వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. తాజాగా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు పుట్టపర్తికి ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ చేరుకున్నారు.సీఎం చంద్రబాబు, మంత్రులు లోకేశ్, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, సవిత, అధికారులు పుట్టపర్తి విమానాశ్రయం వద్ద ఉపరాష్ట్రపతికి ఘనస్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి పూర్ణచంద్ర ఆడిటోరియం వద్దకు చేరుకున్నారు. శ్రీసత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవంలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. వారితోపాటు ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్, శ్రీ సత్యసాయి సెంట్రల్ టెస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలను తిలకిస్తున్నారు. కాగా, మరికాసేపట్లో సత్యసాయి బాబా మహా సమాధిని ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ దర్శించుకోనున్నారు.

## అమరావతిపై తొందరలోనే అధికారిక గెజిట్



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని అధికారికంగా ధ్రువీకరించే గెజిట్ బిల్లును త్వరలోనే పార్లమెంట్‌లో పెట్టనున్నారు. ఈ గెజిట్ ప్రక్రియ ముగింపు దశకు చేరుకుందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. త్వరలో జరిగే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో అమరావతి రాజధాని బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుతం హెూం శాఖలో ఫైల్ క్లియర్ అయ్యిందని.. న్యాయ శాఖలో పరిశీలనలో ఉందని సమాచారం. అమరావతిలోని సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయంలో పెమ్మసాని చంద్రశేఖర్ మీడియాతో మాట్లాడుతూ.. రైతులకు ఇచ్చిన హామీల అమలులో భారీ పురోగతి సాధించామని తెలిపారు. ఇప్పటివరకు 98 శాతం మంది రైతులకు రిటర్న్ ప్లాట్ల పంపిణీ పూర్తయ్యిందని పేర్కొన్నారు. మిగిలిన రెండు శాతం సమస్యలను కూడా తొందరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దేందుకు దీర్ఘకాలిక మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తున్నట్లు తెలిపారు. వచ్చే 15 ఏండ్లలో జనాభా పెరుగుదల, ఆర్థిక కార్యకలాపాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రవాణా, మౌలిక సదుపాయాలు, గ్రీన్ ఏరియాలను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఇప్పటికే అనేక అంతర్జాతీయ సంస్థలు ఈ ప్రాజెక్టుపై ఆసక్తి చూపిస్తున్నాయని తెలిపారు.

## అపోహలు నమ్మొద్దు ఆరు నెలల్లో పరిష్కరిస్తాం



**అమరావతి, నవంబర్ 22:** రాజధాని రైతుల సమస్యలపై చర్చించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నియమించిన కమిటీ (శని వారం) భేటీ అయ్యింది. ముగ్గురు సభ్యులతో కమిటీని సీఎం నియమించారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ నేతృత్వంలో రాయపూడి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రధాన కార్యాలయంలో సమావేశం జరుగగా.. రైతుల సమస్యలపై చర్చించారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. రాజధాని కోసం 30 వేల మంది రైతులు 34 వేల ఎకరాలు ఇచ్చారన్నారు. ఇంత మంది రైతులు ఉన్నప్పుడు అనుకున్నంత వేగంగా అన్నీ జరగవని చెప్పుకొచ్చారు. 700 ఎకరాల భూమిలో రైతులకు సమస్యలు ఉన్నాయని.. వీటిలో వివిధ కారణాలతో సమస్యలు వచ్చాయని తెలిపారు.సమస్యలను ఏ విధంగా పరిష్కరించాలని భేటీలో చర్చించినట్లు తెలిపారు. ముఖ్యంగా జరిబు ల్యాండ్ సమస్యల విషయంలో నిజమైన జరిబు రైతులకు న్యాయం చేస్తామని వెల్లడించారు. దీనిలో కూడా 180 ఎకరాల్లో మాత్రమే సమస్య వచ్చిందని.. 30 రోజుల్లో నిజనిర్ధారణ చేసి పరిష్కారం చేస్తామని కేంద్రమంత్రి తెలిపారు.గ్రామకంఠాల విషయంలో గైడ్ లైన్స్ పాటించకుండా చేసినందు వల్ల 36 ఎకరాల్లో సమస్యలు వచ్చాయని కేంద్రమంత్రి వివరించారు. గ్రామ కంఠాలలో ఎవ్వరికైనా ఎక్కువ ఇచ్చినట్టు గుర్తిస్తే వాటిపై రీ సర్వే చేస్తామన్నారు. 30 రోజుల్లో అడిషనల్ కమిషనర్ రిపోర్ట్ తీసుకొని పరిష్కరిస్తామన్నారు. అసైన్డ్ ల్యాండ్స్ విషయంలో, జగన్ వచ్చాక లంక భూముల విషయంలో కోర్టు చిక్కులు ఏర్పడ్డాయని అన్నారు. అసైన్డ్ ల్యాండ్స్ విషయంలో అమ్ముకునే అవకాశం ఇచ్చినప్పటికీ గత ప్రభుత్వం కుదరదని చెప్పడంతో ఇబ్బందులు వచ్చాయన్నారు.90 శాతం మందికిపైగా రిటర్నబుల్ ప్లాట్లు ఇచ్చేసినట్లు తెలిపారు. గ్రామాల వారీగా అభివృద్ధికి 20 రోజుల్లో 25 గ్రామాలకు డీపీఆర్ సిద్ధం చేస్తామన్నారు. 2026 జూన్ నాటికి గ్రామాల్లో మౌలికవసతులను అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. లే ఔట్‌లు ఇచ్చిన చోట సరిహద్దు రాళ్ళుపోయాయన్నారు. దీంతో డిసెంబర్ 5 నుంచి సరిహద్దు రాళ్ళ సమస్య పరిష్కరిస్తామన్నారు. అపోహాలు నమ్మొద్దని రైతులకు చెబుతున్నామని.. రెండు వారాలకు ఒకసారి ఈ కమిటీ సమావేశమ వుతుందని తెలిపారు. సమస్యలన్నింటినీ ఆరు నెలలలోగా పరిష్కరిస్తామని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్పష్టం చేశారు.అందువల్లే ఆలస్యం: మంత్రి నారాయణరాజధాని ప్రాంత రైతుల సమస్యలపై సమావేశంలో చర్చించామని మంత్రి నారాయణ తెలిపారు. ఖచ్చితంగా ఆరు నెలల్లో రైతుల సమస్య లకు పరిష్కారం వస్తుందన్నారు. కోర్ట్ కేసులు.. ఇతర కారణాల వల్ల ఆలస్యం అయిందని చెప్పారు. ఒకరిద్దరు వాళ్ల స్వార్ధం కోసం చెప్పే అంశాలను నమ్మవద్దని మంత్రి అన్నారు.త్వరలో డీపీఆర్ సిద్ధం: ఎమ్మెల్యే శ్రావణ్రాజధాని ప్రాంతంలో ఉన్న లే ఔట్లలో సరిహద్దు రాళ్లు వేయాలని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం రెండు వైపుల మాత్రమే సర్వే రాళ్లు వేయగలిగామన్నారు. డ్రైనేజ్ వ్యవస్థ సెట్ అయ్యాక మిగిలిన రెండు వైపులా సర్వే రాళ్లు వేస్తామని చెప్పారు. రాజధాని గ్రామాల్లో ప్రస్తుతం ఉన్న పైప్ లైన్లు పనికి రావని.. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ రావాలని తెలిపారు. రాజధాని గ్రామాల్లో శ్మశానాలు లేవన్నారు. మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాలని అన్నారు. త్వరలో డీపీఆర్ రెడీ చేస్తామని.. డీపీఆర్ తయారు చేశాక గ్రామ సభలు పెట్టి నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు.

## తమిళంలో పలకరించిన భువనేశ్వరి ఎలారిక్కిం సౌగ్యమా అంటూ



**కుప్పం(చిత్తూరు):** సీఎం సతీమణి, ఎన్టీయార్ మెమోరియల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి శుక్రవారం శాంతి పురం, రామకుప్పం మండలాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పలు విశేషాలు చోటు చేసుకున్నాయి. శాంతిపురం మండలం తుమ్మిశి పెద్ద చెరువు, రామకుప్పం మండలం విజలాపురం చెరువులవద్ద ఆమె జలహారతి ఇచ్చారు. ఆయా చెరువులవద్దకు పెద్దయెత్తున ప్రజలు తరలివచ్చారు. చెరువుల పరిసరాలు టీడీపీ జెండాలతో పసుపుమయమయ్యాయి. చంద్రబాబు జిందాబాద్ అన్న నినాదాలతో మార్మోగాయి. శాంతిపురం మండలం కడపల్లెనుంచి తుమ్మిశి చెరువు దాకా భువనేశ్వరి ఆర్టీసీ బస్సులో మహిళలతో కలసి ప్రయాణించారు. స్త్రీ శక్తి పథకం గురించి, తద్వారా వారికి చేకూరుతున్న లబ్ధిని గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బస్సులోని అందరికీ ఆధార్ కార్డు చూసి, మహిళా కండక్టర్ జీరో ఫేర్ టికెట్టు ఇచ్చింది. అదే బస్సులో ప్రయాణిస్తున్న భువనేశ్వరిని కూడా ఆధార్ కార్డు చూపించమని కోరింది. అయితే ఆధార్ కార్డు తనవద్ద లేదని, ఫోన్‌లో ఉన్నా, దాన్ని ఇంటివద్దనే మరచిపోయానని భువనేశ్వరి సమాధానం ఇచ్చింది. ఆధార్ కార్డు చూపించకుంటే టికెట్టు తీసుకోవాల్సిందేనని కండక్టర్ చెప్పడంతో భువనేశ్వరి టికెట్టు కొనుగోలు చేసింది.నడింపల్లెలో మహిళలతో ముఖాముఖి సంభాషించిన భువనేశ్వరి తాను తరచూ కుప్పం వస్తున్న కారణం ఏమిటో వివరించారు. మూడు నెలలకోసారి కుప్పం వచ్చి ప్రజలను పలకరిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. రాష్ట్రాభివృద్ధి యజ్ఞంలో ఆయనకు టైం చిక్కడం లేదన్నారు. దీంతో కుప్పం వెళ్లి ప్రజలను పలకరించి వారి సమస్యలను తెలుసుకుని తనకు చెప్పాల్సిందిగా చంద్రబాబే తనను అడిగారన్నారు. అందుకే ఆయన బదులుగా తాను కుప్పం వస్తున్నానని రహస్యాన్ని విప్పారు. అంతేకాదు భువనేశ్వరి తన ప్రసంగాన్ని ఎలారిక్కిం సౌగ్యమా (అందరూ బాగున్నారా) అంటూ తమిళంలో ప్రారంభించారు. సుమారు 50 సెకండ్లపాటు సభలోని మహిళలను తన తమిళ సంభాషణతో అలరించారు. కుప్పం నియోజకవర్గం తమిళనాడు సరిహద్దుల్లో ఉండడంతో ఇక్కడ తమిళ భాష మాట్లాడే ప్రజలు ఎక్కువ. అందుకనే ఆమె తమిళంలో ప్రసంగాన్ని ప్రారంభించారు.అంతకు ముందు స్థానిక మహిళలు కొందరు కోలాటమాడారు. వారితో కలిసి భువనేశ్వరి కూడా అడుగులు వేశారు. శాంతిపురం మండలం కెనమాకులపల్లెలో మొక్కలు నాటే కార్యక్రమానికి భువనేశ్వరి శ్రీకారం చుట్టారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి పరిరక్షించడం బాధ్యతగా తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. కెనమాకులపల్లెలో నూతనంగా నిర్మించిన లక్ష్మీ వైభవ్ కాంప్లెక్స్‌ను భువనేశ్వరి ప్రారంభించారు.- రామకుప్పం మండలం విజలాపురం నుంచి ప్రయాణిస్తున్న సమయంలో మార్గమధ్యంలో చిన్నారులను చూసి వాహనం దిగారు. వారివద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించారు.

## జిల్లాకు గుడ్ న్యూస్ వచ్చేసింది మంత్రి కొండపల్లి కృషితో




**విజయనగరం:** విజయనగరం జిల్లాలో మరో భారీ పరిశ్రమ రానుంది. అందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చింది. జిల్లాలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు గట్టి ప్రయ త్నమే చేశారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు తక్కువగా ఉన్న తమ జిల్లాలో పెట్టేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబును పలుమార్లు కలిసి ఆయన్ను ఒప్పించినట్లు తెలుస్తుంది. ఇప్పటికే స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కోసం ప్రభుత్వం భూమిని కేటాయిస్తూ నిర్ణయం కూడా తీసుకుంది. పరిశ్రమ ఏర్పాటుపై వడివడిగా అడుగులు వేస్తుంది. గుర్ల మండలం కెల్ల సమీపంలో గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ పరిశ్రమ ఏర్పాటుకు సూపర్ స్మెల్టర్స్ లిమిటెడ్ సంస్థ ముందుకు రావడంతో ప్రభుత్వం మొత్తం 1,085 ఎకరాల భూమిని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రాజెక్టు కోసం సంస్థ రూ. 8,570.50 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. ఏడాదికి 2 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి సామర్థ్యంతో ఈ యూనిట్ రెండు దశల్లో నిర్మాణం కానుంది. ప్లాంట్ ఏర్పాటు ద్వారా 750 మందికి ప్రత్యక్ష ఉపాధి లభించనుంది.అదనంగా టౌన్‌షిప్ కోసం 97 ఎకరాలు, రైల్వే సైడింగ్ కోసం 53 ఎకరాలు కేటాయించనున్నారు. అందుకోసం జిల్లాలో విస్తీర్ణపరంగా పెద్ద మండలం అయినా, గుర్లలో ఈ పరిశ్రమ ఏర్పాటు చేయడానికి నిర్ణయించుకుంది. ఈ మండలంలో 47 పంచాయతీలు, 52 గ్రామాలు ఉన్నప్పటికీ స్థానికంగా పెద్దగా ఉద్యోగ, ఉపాధి లేక వేలాది మంది యువకులు విజయనగరం, విశాఖపట్టణం వెళ్లి చిన్నచితకా పనులు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడ పరిశ్రమ ఏర్పాటు ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తుంది. పరిశ్రమ ఏర్పాటుకు కావలసిన నీటి వనరులు కూడా ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. గడిగడ్డ రిజర్వాయర్, తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టులు కూడా ఇక్కడ ఉండటంతో పరిశ్రమకు సరిపడా నీరు ఇవ్వొచ్చన్న అంచనా వేస్తున్నారు. అయితే పరిశ్రమ ఏర్పా టు కోసం కావలసిన భూమిని ఎస్ఎస్ఆర్ పేట, సోలిపి, సోమ రాజుపేట, మన్యపురిపేట, బెల్లానపేట, దమరసింగి గ్రామాల్లో భూముల సేకరణ చేసినట్లు తెలుస్తుంది. ఈ గ్రామాల్లోనే ప్రభుత్వం భూములను గుర్తించి రికార్డులను సిద్ధం చేశారు. ఎస్ఎస్ఆర్ పేట నుంచి కొండచుట్టు ప్రక్క ప్రాంతాల్లో భూములను సర్వే చేశారు. వాటిలో కెల్ల రెవెన్యూ పరిధిలో విస్తీర్ణం ఎక్కువగా ఉంది. స్టీల్ ప్లాంట్ కోసం కావలసిన మొత్తం 1,080 ఎకరాల సర్వే కూడా పూర్తయింది. కాబట్టి ఇక అనుమతులు అయితే నిర్మాణం ప్రారంభానికి లైన్ క్లియర్ అయినట్లే.

## ఢిల్లీ ఉగ్రదాడి దర్యాప్తు- రూ.5 లక్షలతో ఏకే 47 కొనుగోలు చేసిన ముజిమ్మల్- పేలుడు పదార్థాల నిల్వకు డీప్ ఫ్రీజర్

**ఢిల్లీ:** ఉగ్రదాడి కేసును దర్యాప్తు చేస్తున్న నిఘా సంస్థలు విస్తృతమైన అంతర్జాతీయ ఉగ్రవాద నెట్‌వర్క్, హ్యాండ్లర్లు, బహుళ సమన్వయ దాడులకు సంబంధించిన సన్నాహాలకు సంబంధించిన వివరాలను వెలికితీశాయి. ఫరీదాబాద్‌లో 2500 కిలోల అమ్మోనియం నైట్రేట్ స్వాధీనం చేసుకున్న తర్వాత అరెసె ్టన నిందితుడు ముజమ్మిల్ రూ. 5 లక్షలకు పైగా ఖర్చు చేసి ఏకే-47 రైఫిల్‌ను కొనుగోలు చేసినట్లు నిఘా వర్గాలు తెలిపా యి. అయితే ముజమ్మిల్ అరెస్ట్ తర్వాతఏకే-47 రైఫిల్‌ను మరో నిందితుడు ఆదీల్ లాకర్ నుంచి స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొ న్నాయి. ఆయుధ కొనుగోలు వెనుక ఒక బలమైన లింక్ ఉన్నట్లు వెల్లడించాయి.నిఘా వర్గాల ప్రకారం, ఫరీదాబాద్ మాడ్యూల్‌లోని ప్రతీ నిందితుడు వేరే హ్యాండ్లర్?కు రిపోర్ట్ చేశాడు. ముజమ్మిల్ హ్యాండ్లర్ వేరేగా ఉండగా, ఢిల్లీ పేలుడు నిందితుడు ఉమర్ మరొకరికి రిపోర్ట్ చేశాడు. మన్సూర్, హాషీమ్ అనే ఇద్దరు కీలక హ్యాండర్లు మాడ్యూల్ మొత్తం కార్యకలాపాలను పర్యవేక్షించారు. ఈ హ్యాండ్లర్లు అన్ని స్థాయిల్లో పనిచేస్తున్నారు. ఢిల్లీ కారు పేలుడు నిందితులు 2022లో ముజమ్మిల్, ఆదీల్, ముజఫర్ అహ్మద్ తెహ్రీక్-ఈ-తాలిబాన్ పాకిస్థాన్ (టీటీపీ)తో సంబంధం ఉన్న ఒకాసా అనే వ్యక్తి సూచనల మేరకు తుర్కియేకు వెళ్లారు. అక్కడి నుంచి వారు అఫ్ఘనిస్థాన్‌కు వెళ్లాల్సి ఉంది. కానీ దాదాపు వారం రోజులు వేచి ఉంచిన తర్వాత హ్యాండ్లర్ వెనక్కి తగ్గాడు. దీంతో వెళ్లలేదు.టెలిగ్రామ్ ద్వారా సంభాషణలుఒకాసా టెలిగ్రామ్ ఐడీ



ద్వారా ముజమ్మిల్‌తో సంభాషించాడని దర్యాప్తు అధికారులు కనుగొన్నారు. ఆ తర్వాత వారి కమ్యూనికేషన్ మరింత పెరిగింది. ఢిల్లీ బ్లాస్ ప్రధాన నిందితుడు ఉమర్ బాంబు తయారీ వీడియోలు, మాన్యువల్ లు, ఓపెన్ సోర్స్ కంటెంట్‌ను ఆన్‌లైన్‌లో అధ్యయనం చేశాడు. అతను నుహ్ నుంచి రసాయన పదార్థాలను, భగీరత్ ప్యాలెస్, ఫరీదాబాద్ ఎన్ఐటీ మార్కెట్ నుంచి ఎలక్ట్రానిక్ భాగాలను సేకరించాడు. రసాయనాలను నిల్వ చేయడానికి, పేలుడు మిశ్రమాన్ని సిద్ధం చేయడానికి అతను డీప్ ఫ్రీజర్‌ను కూడా కొనుగోలు చేశాడు. సమ్మేళనాన్ని స్థిరీకరిం చడానికి, ప్రాసెస్ చేయడానికి ఫ్రీజర్?ను ఉపయోగించాడు.

ఇద్దరు నిందితుల మధ్య గొడవఫరీదాబాద్‌లోని అల్-ఫలా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ముజిమ్మిల్, ఉమర్ మధ్య డబ్బు విషయంలో పెద్ద గొడవ జరిగింది. ఈ సంఘటనను విశ్వవిద్యాలయంలో అనేక మంది విద్యార్థులు చూశారు. ఘర్షణ తర్వాత పేలుడు పదార్థాలు ఉన్న తన ఎర్ర ఎకో స్పోర్ట్ కారును ముజిమ్మల్‌కు ఉమర్ అప్పగించాడు. ఈ మాడ్యూల్ బహుళ ప్రదేశాలలో పేలుడు పదార్థాలను నిల్వ చేయడానికి, ఏకకాలంలో దాడులు చేయడానికి ప్రణాళిక వేసింది. అంతలోనే ఫరీదాబాద్‌లో భారీగా పేలుడు పదార్థాలు పట్టుబడ్డాయి. అయితే నవంబరు 10న ఉమర్ కారు బాంబు ద్వారా 15 మంది ప్రాణాలను పోగొట్టాడు. అలాగే ఈ దాడిలో ఉమర్ నబీ కూడా మరణించాడు.అయితే ఈ కేసులో ఇప్పటికే నలుగురు ప్రధాన నిందితులు, పుల్వామాకు చెందిన డాక్టర్ ముజమ్మిల్ షకీల్, అనంతనాగ్‌కు చెందిన డాక్టర్ అదీల్ అహ్మద్, లఖ్‌నవూకు చెందిన డాక్టర్ షాహీన్ సయీద్, షోపియాన్‌కు చెందిన ముఫ్తీ ఇర్ఫాన్ అహ్మద్‌లను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అదుపులోకి తీసుకుంది. ఢిల్లీ ఉగ్ర కుట్రలో పాల్గొన్న విస్తృత నెట్‌వర్క్, ఆర్థిక మూలా లు, అంతర్జాతీయ హ్యాండ్లర్లను గుర్తించడానికి ముమ్మరంగా దర్యాప్తు చేపడుతోంది.

## తమిళనాడు ఎన్నికలు- డీఎంకేతో సీట్ల పంపకాలపై కాంగ్రెస్ ప్యానెల్ ఏర్పాటు



**తమిళనాడు:** 2026 తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల వేడి అప్పుడే మొదలైంది. ఇప్పటికే పార్టీల మధ్య పొత్తులపై చర్చలు మొదలయ్యాయి. ఈ క్రమంలో అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమితో దూకుడుగా ఉంది. అధికార డీఎంకేతో కలిసి పోటీ చేసేందుకు కాంగ్రెస్ సిద్ధమైంది. డీఎంకేతో సీట్ల పంపకాలపై చర్చలు జరిపేందుకు హస్తం పార్టీ ఓ కమిటీని ఏర్పాటు చేసింది. మరోవైపు తమిళనాట విజయ్ తమిళగ వెట్రి కజగం(టీవీకే) పార్టీతో కాంగ్రెస్ పొత్తుపై వస్తున్న వార్తలకు కూడా చెక్ పెట్టింది.అధికార డీఎంకేతో చర్చలు జరపడానికి నియమించిన కమిటీలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సహా ఐదుగురు సభ్యులు ఉన్నారు. ఈ విషయాన్ని తమిళనాడు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కే సెల్వపెరుంతగై తెలిపారు. ఈ బృందానికి తమిళనాడు, పుదుచ్చేరి పార్టీ ఇన్?ఛార్జ్ నాయకత్వం వహిస్తారని చెప్పారు. సెల్వపెరుంతగై, శాసనసభాపక్ష నాయకుడు ఎస్.రాజేశ్? కుమార్ కమిటీ సభ్యులుగా ఉన్నారు.మరోవైపు ఈ కమిటీ ఏర్పాటును కాంగ్రెస్ సీనియర్ నాయుకుడు పి చిదంబరం స్వాగతించారు. ఇది కూటమి ఐక్యతను బలపరుస్తుందని అన్నారు. అంతేకాకుండా పొత్తుపై వస్తున్న వార్తలకు చెక్ పెడుతుందని? చెప్పారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో అధికార డీఎంకేతో కాకుండా నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీతో చేతులు కలపవచ్చని వార్తలు ప్రచారం జరిగాయి. చిదంబరం వ్యాఖ్యలతో టీవీకే పొత్తు లేనట్లుగానే తెలుస్తోంది.

## యుద్ధవిమానం కూలడం దురదృష్టకరం, దర్యాప్తు జరుగుతోంది

**దుబాయ్ :** ఎయిర్ షోలో భారత్‌కు చెందిన తేజస్ ఫైటర్ జెట్ కుప్పకూలడంపై కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ స్పంది ంచారు. యుద్ధవిమానం కూలడం దురదృష్టకరమని అన్నారు. ఈ ప్రమాదంపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిగే వరకూ దీనిపై ఎలాంటి నిర్ధారణకు రాలేమని ఆయన స్పష్టం చేశారు.“ఈ ప్రమాదం జరగడం దురదృష్టకరం. దీనిపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉంది. పూర్తి దర్యాప్తు జరిగే వరకూ ఈ ఘటనపై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేం” - కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ఈ ప్రమాదంపై గతంలో భారత వైమానిక దళంలో పనిచేసిన పలువురు రిటైర్డ్ అధికారులు కూడా స్పందించారు. తేజస్ విమాన ప్రమాదాన్ని పరిశీలిస్తే పైలట్ నియంత్రణ కోల్పోవడం లేదా గురుత్వాకర్షణ శక్తి ఒత్తిడి తీవ్రమై అతను స్పృహ కోల్పోయి ఉండవచ్చని కెప్టెన్ అనిల్ గౌర్ (రిటైర్డ్) అన్నారు. కాక్‌పీట్ నుంచి పూర్తి డేటాను సేకరించిన తర్వాత మాత్రమే ప్రమాదానికి సంబంధించిన కచ్చితమైన కారణాలను తెలుసుకోగలమని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో నమన్ సయాల్ (పైలెట్) ప్రాణాలు కోల్పోవడం విచారకరమైన విషయం. ఒకవేళ పైలట్లు కాళ్లలో రక్తం నిలిచిపోకుండా ఉండటానికి జి-సూట్ ధరిస్తారు. దానితో కూడా సమస్య అయి ఉండవచ్చని తెలిపారు. పైలట్ కుటుంబానికి నా సంతాపాన్ని



తెలియజేస్తున్నాను అంటూ కెప్టెన్ అనిల్ గౌర్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ఈ ప్రమాదంలో ప్రాణనష్టం జరిగిన కుటుం బం పట్ల విచారం వ్యక్తం చేస్తూ భారత వైమానిక దళం ఒక ప్రకటన విడుదల చేసింది. “ దుబాయ్ ఎయిర్ షోలో వైమానిక ప్రదర్శన సందర్భంగా ఐఏఎఫ్ తేజస్ విమానం ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో పైలట్ మరణించడం చాలా బాధాకర మైన విషయం. ప్రాణనష్టం పట్ల ఐఏఎఫ్? తీవ్ర విచారం వ్యక్తం చేస్తోంది. ఈ సమయంలో పైలెట్? కుటుంబానికి అండగా నిలుస్తాం” అని తెలిపింది. పైలట్ మరణానికి గల కారణాలని నిర్ధారించడానికి విచారణ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఐఏఎఫ్? తెలిపింది.ప్రమాదం ఎలా జరిగిందంటే ఫైటర్ జెట్ కూలిన నేపథ్యంలో విన్యాసాలు జరుగుతున్న దుబాయ్ వరల్డ్ సెంట్రల్?లోని అల్ మక్తూమ్ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద నల్లటి పొగ ఆకాశాన్ని అలుముకుంది. ఈ క్రమంలో ఒక్కసారిగా సైరన్లు మోగాయి. యుద్ధ విమానం ఒక్కసారిగా కూలి మంటలు చెలరేగిన దృశ్యాలు సోషల్? మీడియాలో వైరల్‌గా మారాయి. నెగెటివ్ జీ-ఫోర్స్ టర్న్ నుంచి పైలట్ యుద్ధవిమానాన్ని వెనక్కి మళ్లించే క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3 గంటల 40 నిమిషాల సమయంలో ప్రదర్శన చేస్తూ కూలిపోయింది. ఈ ప్రమాదంలో పైలట్ మృతి చెందారు. ఈ ఘటనపై భారత వైమానక దళం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. దీనిపై సమగ్ర విచారణ జరపాలంటూ కోరింది.

## చైనా అవకాశవాదం- ‘ఆపరేషన్ సిందూర్’లో పాక్ ద్వారా ఆధునిక ఆయుధాల పరీక్ష





**అమెరికా :** అత్యాధునిక ఆయుధ పరీక్షలపై అమెరికా కీలక విషయాలను వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్‌ను చైనా తనకు అనుకులంగా వాడుకుందని పేర్కొంది. భారత్-పాక్ మధ్య జరిగిన సైనిక ఘర్షణను అవకాశంగా ఉపయో గించుకుని తమ అత్యాధునిక ఆయు ధాలను చైనా పరీక్షించిందని తెలిపింది. రక్షణ సామర్థ్యాలను వాస్తవ పరిస్థితుల్లో పరీక్షించుకోవడానికి, ఆయుధాల అమ్మకాలను ప్రోత్సహిం చడానికి ఈ ఘర్షణను చైనా ఓ అవకాశంగా చూసిందని వెల్లడించింది.భారత్‌తో పోరులో పాకిస్థాన్ ఎక్కువగా చైనా ఆయుధాలనే వాడింది. తద్వారా చైనా తమ ఆయుధాలను వాస్తవ యుద్ధంలో పరీక్షిం చుకుంది. తమ ఆయుధ సామర్థ్యాన్ని ప్రపంచానికి తెలియజేసేందుకు కూడా ఈ ఘర్షణను చైనా ఉపయోగించుకుంది. భారత్-పాక్ ఘర్షణ సమయంలో తన ఆయుధ సంపత్తిలో ఉన్న హెచ్‌క్యూ-9 వాయు రక్షణ వ్యవస్థ, పీఎల్-15 గగనతల క్షిపణులు, జే-10 ఫైటర్ విమానాలను చైనా పరీక్షించిందని అమెరికా నివేదిక పేర్కొంది. భారత్-పాక్ మధ్య ఘర్షణలు ముగిసిన తర్వాత 40 జే-35 ఐదో తరం యుద్ధ విమానాల్ని, కేజే-500 విమానాలతో పాటు బాలిస్టిక్ క్షిపణులను పాక్‌కు విక్రయించడానికి చైనా ముందుకొచ్చినట్లు తెలిపింది. ఈ ఏడాది జూన్‌లో ఇరుదేశాల మధ్య దీనిపై ఒప్పందం కుదిరినట్లు వెల్లడించింది.ఆయుధాలు అమ్ముకోవడమే లక్ష్యంగా!భారత్, పాక్ సంక్షోభ సమయంలో వాడిన ఆయుధాలు విజయవంతమయ్యాయని చైనా రాయబార కార్యాలయాలు గొప్పగా ప్రచారం చేసుకున్నట్లు ఈ నివేదికలో అమెరికా స్పష్టం చేసింది. ఇదే సమయంలో ఫ్రాన్స్‌కు చెందిన రఫేల్ యుద్ధ విమానాల ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు చైనా ఓ తప్పుడు ప్రచార కార్యక్రమాన్ని పేర్కొంది.

## హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచానికే ఉనికి ఉండదు

**ఇంఫాల్:** ప్రపంచాన్ని నిలబెట్టడంలో హిందూ సమాజం కీలకమని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచానికే ఉనికి ఉండదని పేర్కొన్నారు. ప్రపంచంలోని ప్రతి దేశం అన్ని రకాల పరిస్థితులను చూసిందని, యునాన్ (గ్రీస్) మిస్ర్ (ఈజిప్టు), రోమ్ వంటి సామ్రాజ్యాలు, నాగరికతలు కనువ ంరుగైనా హిందూ సమాజం చెక్కుచెదరలేదని చెప్పారు.జాతుల మధ్య ఘర్షణలతో ఇటీవల కాలంలో అట్టుడికిన మణిపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మోహన్ భాగవత్ మాట్లాడుతూ, హిందూ సమాజం ధర్మానికి ప్రపంచ సంరక్షుడిగా ఉందన్నారు. భారత్ అంటే అమర నాగరికతకు పేరని, సమాజంలో అలాంటి నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నందునే హిందూ కమ్యూనిటీ చెక్కుచెదరకుండా ఉందని, హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచమే ఉనికి కోల్పోతుందని అన్నారు. ఇండియాలో ఉన్నవారంతా హిందువులేనని, హిందూ వారసత్వానికి చెందిన వారే ముస్లింలు, క్రిస్టియన్లని చెప్పారు.ఆర్థిక స్వావలంభనదేశ పటిష్టతకు ఆర్థిక స్వావలంభన చాలా కీలకమని మోహన్



భాగవత్ అన్నారు. దేశ నిర్మాణంలో మిలటరీ సామర్థ్యం, నాలెడ్జ్ కెపాసిటీకి సమ ప్రాధాన్యత ఉందని చెప్పారు. దేశ నిర్మాణం జరగలాంటే బలం కావాలని, బలం అంటే ఆర్థిక సామర్థ్యమని చెప్పారు. ఆధిపత్యం అనే పదానికి ఒక్కోసారి విపరీత అర్థం వస్తుందన్నారు. అయితే మన దేశ ఆర్థిక వ్యవస్థ ఎవరిపైనా ఆధారపడకూడదని అన్నారు. ఇదేమంత కష్టమైన పని కూడా కాదని చెప్పారునక్సలిజం తగ్గుముఖం పట్టడంపై మాట్లాడుతూ, నక్సలిజాన్ని ఇంకెంత మాత్రం సహించేది లేదని సమాజం నిర్ణయించుకోవడమే ఇందుకు కారణమని అన్నారు. బ్రిటిష్ వారిపై జరిగిన స్వాతంత్ర్య పోరాటాన్ని ఈ సందర్భంగా ఆయన ఉదహరించారు. ‘బ్రిటిష్ సామ్రాజ్యంలో రవి అస్తమించదు. కానీ ఇండియాలో వారి సూర్యుడు అప్పటికే అస్తమించాడు. 90 ఏళ్లపాటు ప్రయత్నాలు సాగించాం. అణచివేతకు ఎన్నడూ తలవంచలేదు. కొన్నిసార్లు మన గళం బలహీనంగా ఉండి ఉండ వచ్చు, కొన్ని సార్లు బలంగా వినిపించి ఉండవచ్చు. కానీ మన ఎన్నడూ మూగవోలేదు’ అని మోహన్ భాగవత్ వివరించారు.

## ఎస్ఐఆర్ కోసం ఇంకెంత మంది చావాలి



**పశ్చిమబెంగాల్ :** పోల్ అధికారిణి ఆత్మహత్యపై బెంగాల్ సీఎ పశ్చిమబెంగాల్ లో ఎన్నికల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పని ఒత్తిడిని తట్టుకోలేక మరో అధికారిణి ఆత్మహత్యకు పాల్పడటంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జి స్పందించారు. ‘ఇంకెంత మంది ఎన్నికల అధికారులు చనిపోవాలి..’ అని కేంద్ర ఎన్నికల సంఘాన్ని, ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.నదియా జిల్లా శాస్తితలాలోని కృష్ణనగర్‌లో ఎస్ఐఆర్ పని ఒత్తిడిని తట్టుకోలేక రింకు తరఫ్‌దార్ అనే మహిళా అధికారిణి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ మేరకు రెండు పేజీల సూసైడ్ నోట్ కూడా రాశారు. గత బుధవారం కూడా ఇదే కారణంతో మరో మహిళా అధికారిణి కూడా ఆత్మహత్య చేసుకున్నారు. ఈ నేపథ్యంలో సీఎం మమతాబెనర్జి స్పందించారు.ఒక పద్ధతి అనేది లేకుండా రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టడం అధికారులపై పనిభారం పెంచుతోందని మమతాబెనర్జి మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర ఎన్నికల సంఘం తన ప్రయత్నాన్ని మానుకోకపోతే మరింత మంది అధికారులు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు. కేంద్రం వెంటనే తన నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

## అల్ ఫలా యూనివర్సిటీకి ఎన్‌సీఎంఈఐ నోటీసుల

దిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన బాంబు పేలుడు ఘటనకు సంబ ంధించి దర్యాప్తు వేగంగా కొనసాగుతుంది. ఈ ఉగ్రవాద చర్యతో సంబంధాలు ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఫరీదా బాద్‌లోని ‘అల్-ఫలా యూనివర్సిటీ’పై కొరడా ఝుళిపి ంచేందుకు జాతీయ మైనారిటీ విద్యాసంస్థల కమిషన్ (ఎన్‌సీఎ ంఈఐ) సిద్ధమవుతోంది. అందులో భాగంగా ఎన్‌సీఎంఈఐ యూనివ ర్సిటీకి షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఈ వర్సిటీకి ఉన్న ‘మైనారి టీ’ హోదాను ఎందుకు రద్దు చేయకూడదో కారణాలు చెప్పాల ంటూ ఎన్‌సీఎంఈఐ అడిగింది.పేలుడుతో లింకులు నవంబర్ 10న ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడులో 15మంది మరణించారు. ఈ దారుణానికి పాల్పడిన డాక్టర్ ఉమర్ నబీ (పేలుడు పదార్థాలున్న కారును నడిపిన వ్యక్తి), ఈ కుట్రలో మరో నిందితుడు డాక్టర్ ముజమ్మిల్ షకీల్ ఇద్దరూ అల్-ఫలా యూనివర్సిటీలో పనిచేసినవారే. విద్యా సంస్థ ముసు గులో ఉగ్రవాద కార్యకలాపాలకు ఇది అడ్డాగా మారిందన్న అను మానాలతో కమిషన్ ఈ తీవ్రమైన చర్యకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది.డిసెంబర్ 4న విచారణ మైనారిటీ కమిషన్ వర్గాల ప్రకారం, యూనివర్సిటీకి ఉన్న మైనారిటీ హోదాను ఎందుకు వెనక్కి తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని నోటీసులో ఎన్ సీఎంఈఐ పేర్కొంది. ఈ కేసు విచారణను డిసెంబర్ 4వ తేదీకి షెడ్యూల్ చేసింది. వర్సిటీ రిజిస్ట్రార్‌తో పాటు హరియాణా విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి కూడా నివేదిక సమర్పించా లంటూ ఆదేశాలు జారీ చేసింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 30(1) ప్రకారం మైనారిటీలకు విద్యాసంస్థలు స్థాపించుకోడానికి,





నిర్వహించుకనేందుకు ప్రథమిక హక్కు ఉంది. కానీ, దేశ భద్రతకు ముప్పు వాటిల్లితే ఆ హోదాను సమీక్షించే అధికారం ఎన్‌సీఎంఈఐకు ఉందని ఆ నింబధలో ఉంది.ఛైర్మన్ ఆస్తికి ఎసరు ఇదే సమయంలో అల్-ఫలా గ్రూప్ ఛైర్మన్ జావాద్ అహ్మద్ సిద్ధిఖీకి మధ్యప్రదేశ్ సర్కారు మరో షాక్ ఇచ్చింది. మధ్యప్రదేశ్‌లోని ఇందౌర్ జిల్లాలో (మౌ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో) ఉన్న ఆయన పూర్వీకుల ఆస్తులు అక్రమ నిర్మాణాలని అధికారులు తేల్చారు. డిసెంబర్ 4న విచారణ మైనారిటీ కమిషన్ వర్గాల ప్రకారం, యూనివర్సిటీకి ఉన్న మైనారిటీ హోదాను ఎందుకు వెనక్కి తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని నోటీసులో ఎన్ సీఎంఈఐ పేర్కొంది. ఈ కేసు విచారణను డిసెంబర్ 4వ తేదీకి షెడ్యూల్ చేసింది. వర్సిటీ రిజిస్ట్రార్‌తో పాటు హరియాణా విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి కూడా నివేదిక సమర్పించా లంటూ ఆదేశాలు జారీ చేసింది. ఆ నిర్మాణాలు రక్షణ శాఖకు చెందిన భూమిలో ఉందని అధికారులు స్పష్టం చేశారు. మూడు రోజుల్లోగా ఆ కట్టడాన్ని తొలగించాలని కుటుంబ సభ్యులకు అధికారులు నోటీసులు జారీ చేశారు. అలా చేయకపోతే బోర్డు అధికారులే స్వయంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలోనూ ఉగ్ర లింకులుఅల్-ఫలా యూనివర్సిటీకి ఉగ్రవాదం తో సంబంధాలు ఉండటం ఇది తొలిసారి కాదని ఇంటెలిజెన్స్ వర్గాలు చెబుతున్నాయి. ఇండియన్ ముజాహిదీన్ (ఐఎం) కీలక సభ్యుడు మీర్జా షాదాబ్ బేగ్ కూడా అల్-ఫలా యూనివర్సిటీ పూర్వ విద్యార్థే. అతడు 2007లో ఇక్కడి నుంచే బి.టెక్ పూర్తి చేశాడు. ఆ తర్వాత ఏడాదికే, అంటే 2008లో జరిగిన అహ్మదాబాద్ వరుస బాంబు పేలుళ్లలో అతడికి భాగస్వామ్యం ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. మరోవైపు, ఫరీదాబాద్ పోలీసులు శనివారం అల్-ఫలా యూనివర్సిటీ సమీపంలోని ధౌజ్ గ్రామంలో సోదాలు నిర్వహించారు. అనుమానితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఒకవైపు మైనారిటీ హోదా రద్దు భయం, మరోవైపు ఛైర్మన్ ఆస్తుల కూల్చివేత నోటీసులు, ఇంకోవైపు ఉగ్రవాద లింకులపై దర్యాప్తుతో అల్-ఫలా యూనివర్సిటీ కష్టాల్లో కూరుకుపోయింది.

## అమెరికాలో మరోసారి కాల్పుల కలకలం



**అమెరికా:** మరోసారి కాల్పుల కలకలం రేగింది. నార్త్ కరోలినా లో శుక్రవారం సాయంత్రం జరిగిన కాల్పుల ఘటనలో అనేక మంది గాయపడ్డారు. క్రిస్మస్ నేపథ్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని (నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు దాదాపు 200 మందికిపైగా హాజరయ్యారు. రాత్రి 7:30 గంటల సమయంలో అక్కడ కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనలో అనేక మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. కాల్పులకు పాల్పడిన వ్యక్తిని పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. కాగా, ప్రమాద సమయంలో అక్కడ 200 నుంచి 300 మంది ఉన్నట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.

# 2025 యాషెస్‌లో ఆస్ట్రేలియా శుభారంభం

**తొలి టెస్టులో ఇంగ్లాండ్‌పై ఘన విజయం**

**ఆసీస్‌ను ఊచకోత కోసిన ట్రావిస్ హెడ్**

**10 వికెట్లతో సత్తా చాటిన మిచెల్ స్టార్క్**

ప్రతిష్ఠాత్మక యాషెస్ సిరీస్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియా శుభారంభం చేసింది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో ఆస్ట్రేలియా 8 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసింది. 205 పరుగుల లక్ష్యఛేదనలో భాగంగా రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన ఆసీస్.. ట్రావిస్ హెడ్(83 బంతుల్లో 16 ఫోర్లు, 4 సిక్సలతో 123) విధ్వంసకర శతకంతో 28.2 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి విజయాన్ని కైవసం చేసుకుంది.రెండు రోజుల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌లో ట్రావిస్ హెడ్ అసాధారణ బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. బ్యాటింగ్‌కు ప్రతికూలంగా ఉన్న వికెట్‌పై టీ20 తరహా బ్యాటింగ్‌తో విరుచుకుపడ్డాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగి 36 బంతుల్లోనే హాఫ్ సెంచరీ నమోదు చేసిన ట్రావిస్ హెడ్.. 69 బంతుల్లోనే శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. అతని దూకుడైన బ్యాటింగ్‌తో హోరాహోరీ తప్పదనుకున్న మ్యాచ్ ఏకపక్షంగా ముగిసింది. అతనికి తోడుగా మార్నస్ లబుషేన్(49 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 51 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించాడు.ఇంగ్లండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్ ఒక్కడే రెండు వికెట్లు తీయగా.. మిగతా బౌలర్లు తేలిపోయారు. ఈ విజయంతో ఐదు టెస్ట్‌ల యాషెస్ సిరీస్‌లో ఆసీస్ 1-0తో ఆధిక్యంలో నిలిచింది. ఇరు జట్ల మధ్య రెండో టెస్ట్ నవంబర్ 29 నుంచి కాన్‌బెర్రా వేదికగా ప్రారంభం కానుంది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 172 పరుగులకే కుప్పకూలింది. హ్యారీ బ్రూక్(61 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 52) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా.. ఓలీ పోప్(58 బంతుల్లో 4 ఫోర్లతో 46), జెమీ స్మిత్(22 బంతుల్లో 6 ఫోర్లతో 33) పర్వాలేదనిపించారు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్(7/58) ఏడు వికెట్లతో నిప్పులు చెరిగాడు. బ్రెండన్ డొగ్గెట్(2/27) రెండు వికెట్లు తీయగా.. కామెరూన్ గ్రీన్‌కు ఓ వికెట్ దక్కింది. అనంతరం ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 132 పరుగులకు ఆలౌటైంది. అలెక్స్ క్యారీ(26), కామెరూన్ గ్రీన్(24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ట్రావిస్ హెడ్(21) విఫలమయ్యాడు. బెన్ స్టోక్స్(5/23) ఐదు వికెట్లు తీయగా.. బ్రైడన్ కార్స్ (3/45) మూడు వికెట్లు పడగొట్టాడు. జోఫ్రా ఆర్చర్(2/11)కు రెండు వికెట్లు దక్కాయి.ఇక 40 పరుగుల స్వల్ప ఆధిక్యంతో రెండో రోజు రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ 164 పరుగులకు ఆలౌటైంది. గస్ అట్కిన్సన్(32 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సలతో 37), ఓలీ పోప్(57 బంతుల్లో 2 ఫోర్లతో 33) టాప్ స్కోరర్లుగా




నిలిచారు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్(3/55)తో పాటు స్కాట్ బోలాండ్(4/33) నాలుగు వికెట్లు పడగొట్టాడు.బ్రెండన్ డొగ్గెట్(3/51) మూడు వికెట్లు తీసాడు. దాంతో ఆసీస్ ముందు 205 పరుగుల లక్ష్యం నమోదైంది. బ్యాటింగ్‌కు ప్రతికూలంగా ఉన్న ఈ వికెట్‌పై ఈ లక్ష్యాన్ని ఛేదించడం ఆసీస్‌కు కష్టమవుతుందని అంతా అనుకున్నారు. కానీ ట్రావిస్ హెడ్ ఓపెనర్‌గా బరిలోకి దిగి టీ20 బ్యాటింగ్‌తో మ్యాచ్‌ను ఏకపక్షం చేశాడు. ట్రావిస్ హెడ్ ఈ టెస్ట్ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో ఐదో




స్థానంలో బ్యాటింగ్ చేసి కేవలం 21 పరుగులే చేశాడు. కానీ, చివరి ఇన్నింగ్స్‌లో ఓపెనింగ్ చేసే అవకాశం రావడంతో, దాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకున్నాడు. హెడ్ మొదటి నుంచే వేగంగా పరుగులు చేశాడు, పెర్త్ పిచ్‌పై కష్టంగా కనిపించిన 205 పరుగుల టార్గెట్‌ను సులభతరం చేశాడు. కేవలం 36 బంతుల్లోనే హెడ్ తన హాఫ్ సెంచరీని పూర్తి చేశాడు. ఇది యాషెస్ చరిత్రలో మూడవ ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ రికార్డ్. ఆ తర్వాత కూడా హెడ్ ఆగకుండా కేవలం 69 బంతుల్లోనే తన సెంచరీని పూర్తి చేశాడు. ఈ వేగంతో ఆస్ట్రేలియా తరఫున టెస్టుల్లో అత్యంత వేగవంతమైన సెంచరీ చేసిన వారి జాబితాలో హెడ్ సంయుక్తంగా మూడో స్థానానికి చేరుకున్నాడు. అలాగే, టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే ఇది ఐదవ వేగవంతమైన సెంచరీ రికార్డు.ట్రావిస్ హెడ్ చేసిన ఈ సెంచరీ యాషెస్ సిరీస్ చరిత్రలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. యాషెస్ సిరీస్ చరిత్రలో ఇది రెండవ అత్యంత వేగవంతమైన సెంచరీ. హెడ్ తన 69 బంతుల సెంచరీతో గిల్‌బర్ట్ జెస్సోప్ రికార్డును బద్దలు కొట్టాడు. జెస్సోప్ 1902లో ఆస్ట్రేలియాపై 76 బంతుల్లో సెంచరీ కొట్టాడు. యాషెస్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డు మాత్రం ఆడం గిల్‌క్రిస్ట్ పేరిట ఉంది. అతను 2006-07 యాషెస్‌లో కేవలం 57 బంతుల్లోనే సెంచరీ సాధించాడు.



# హల్దీ వేడుకలో స్మృతి మంధాన డ్యాన్స్

భారత మహిళా క్రికెట్ జట్టు వైస్-కెప్టెన్, డాషింగ్ బ్యాటర్ స్మృతి మంధాన పెళ్లి సందడి మొదలైంది. రేపు (నవంబర్ 23) మ్యూజిక్ కంపోజర్ పలాష్ ముచ్చల్‌ను పెళ్లి చేసుకోబోతున్న స్మృతి మంధాన, తాజాగా జరిగిన తన హల్దీ వేడుకతో అభిమానులను ఆకట్టుకుంది. ఈ వేడుకలో మంధాన తన భారతీయ టీమ్ మేట్స్‌తో కలిసి ఉత్సాహంగా డ్యాన్స్ చేసింది. అంతా పసుపు రంగు దుస్తుల్లో మెరిసిపోతూ ఆ వేడుకకు ప్రత్యేక కళ తీసుకొచ్చారు. మంధాన హల్దీ వేడుక డ్యాన్స్ ఫ్లోర్‌పై ఏకంగా ఏడుగురు భారత క్రికెట్ స్టార్లు సందడి చేశారు. షఫాలీ వర్మ, రిచా ఘోష్, శ్రేయాంక పాటిల్, రేణుకా సింగ్, శివాలి షిండే, రాధా యాదవ్, జెమీమా రోడ్రిగ్స్ వంటి ఆటగాళ్లు అందరూ పసుపు దుస్తుల్లో వచ్చి హల్దీ థీమ్‌కు మ్యాచ్ అయ్యారు. అందరూ కలిసి ఉత్సాహంగా పెళ్లి పాటలకు డ్యాన్స్ చేస్తూ, మంధాన పెళ్లి వేడుకను పండుగలా మార్చేశారు. ఈ స్నేహం, టీమ్ స్పిరిట్ చూడముచ్చటగా ఉంది. వరల్డ్ కప్ విన్నర్ షఫాలీ వర్మ, ఈ డ్యాన్స్ వీడియోను తన సోషల్ మీడియాలో షేర్ చేస్తూ దానికి లడ్కీ వాలే(వధువు తరపువారు) అని క్యాప్షన్ ఇచ్చింది. ఈ వేడుక కేవలం పసుపు వేడుక మాత్రమే కాదు, ఇదొక చిన్న క్రికెట్ రీయూనియన్ లా మారింది. ఇటీవల మహిళల వరల్డ్ కప్ గెలిచిన జట్టులోని సభ్యులుషఫాలీ, రాధా, రిచా, రేణుక, జెమీమా అందరూ కలిసి మంధాన పెళ్లి వేడుకలో పాల్గొనడం హైలైట్‌గా నిలిచింది. మహారాష్ట్ర ప్రీమియర్ లీగ్‌లో స్మృతి మంధాన సహచర క్రీడాకారిణి అయిన శివాలి షిండే కూడా ఈ సెలబ్రేషన్‌లో భాగమైంది. చాలా రోజుల తర్వాత పబ్లిక్‌గా కనిపించిన శ్రేయాంక పాటిల్ కూడా ఈ వేడుకలో పాల్గొనడం అభిమానులను ఆకట్టుకుంది.స్మృతి మంధాన గురువారం రోజు తన టీమ్ మేట్స్‌తో కలిసి బాలీవుడ్ పాట సంఝో హో హీ గయాకు డ్యాన్స్ చేస్తూ సరదాగా తన ఎంగేజ్‌మెంట్‌ను కన్ఫర్మ్ చేసింది. శుక్రవారం రోజు పలాష్ ముచ్చల్ ఒక ఎమోషనల్ వీడియోను షేర్ చేశాడు. ఆ వీడియోలో భారత్ వరల్డ్ కప్ గెలిచిన ముంబైలోని డీవై పాటిల్ స్టేడియం పిచ్‌పై మంధాన కళ్లకు గంతలు కట్టి తీసుకొచ్చి, మోకాలిపై కూర్చుని ఉంగరం ఇచ్చి ప్రపోజ్ చేశాడు. ఆమె యస్ చెప్పింది అంటూ పలాష్ ఆ వీడియోకు క్యాప్షన్ ఇచ్చాడు.కాగా స్మృతి మంధాన ఇటీవల ముగిసిన వరల్డ్ కప్‌లో అద్భుతంగా ఆడింది. ఆమె 9 ఇన్నింగ్స్‌లలో 434 పరుగులు చేసి, ఒక ఎడిషన్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత క్రీడాకారిణిగా నిలిచింది. ఫైనల్‌లో కూడా 45 పరుగుల కీలక ఇన్నింగ్స్ ఆడి, భారత్ టైటిల్ గెలవడంలో ముఖ్యపాత్ర పోషించింది.



# ఎలైట్ లిస్ట్‌లో రిషభ్ పంత్

గువాహటి వేదికగా భారత్- సౌతాఫ్రికా మధ్య రెండో టెస్టు ప్రారంభమైంది. ఈ మ్యాచ్‌లో టాస్ నెగ్గిన సౌతాఫ్రికా బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గాయం కారణంగా ఈ టెస్టుకు దూరం కావడం వల్ల, రిషభ్ పంత్ పగ్గాలు అందుకున్నాడు. ఈ క్రమంలో పంత్ అరుదైన ఘనత సాధించాడు. భారత్‌కు టెస్టుల్లో సారథ్యం వహించిన 38వ కెప్టెన్‌గా నిలిచాడు.ఈ టెస్టుకు కెప్టెన్‌గా ఎంపిక అవ్వడంపై పంత్ మాట్లాడాడు. ఇది తనకు ఓ గౌరవం అని చెప్పాడు. 'కెప్టెన్‌గా ఒకే టెస్టుకు సారథ్యం వహించడం బాగా అనిపించదు. కానీ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు బీసీసీఐకి కృతజ్ఞతలు. ఏ పరిస్థితుల్లో అయినా సరే జట్టును నడిపించడం గర్వకారణమే. కొన్నిసార్లు సంప్రదాయబద్ధంగా



నిర్ణయాలు తీసుకోవడం బాగుంటుంది. మరికొన్నిసార్లు కొత్తగా ట్రై చేస్తే మంచి ఫలితాలు అందుకోవచ్చు. కానీ ఈ రెండింటినీ బ్యాలెన్స్ చేయడం తెలిసి ఉండాలి. ఆటను ఆస్వాదిస్తూ జట్టు కోసం నేను చేయాల్సింది వంద శాతం చేస్తా' అని పంత్ మ్యాచ్‌కు ముందు ప్రెస్ కాన్ఫిరెన్స్‌లో పేర్కొన్నాడు.ఈ టెస్టుకు కెప్టెన్‌గా వ్యవహరించడంతో పంత్ అరుదైన రికార్డు సాధించాడు. టెస్టుల్లో భారత్ జట్టుకు సారథ్యం వహించిన రెండో వికెట్ కీపర్, బ్యాటర్‌గా నిలిచాడు. పంత్ కంటే ముందు మహేంద్రసింగ్ ధోనీ మాత్రమే (వికెట్ కీపర్, బ్యాటర్) టీమ్‌ఇండియాను టెస్టుల్లో నడిపించాడు. 100ఏళ్ల చరిత్ర ఉన్న భారత టెస్టు జట్టుకు ఈ ఇద్దరు వికెట్ కీపర్లే కెప్టెన్సీ వహించిన ఘనత అందుకున్నారు.టెస్టుల్లో అత్యధిక ప్లేయర్లు కెప్టెన్‌గా ఉన్న నాలుగో జట్టుగా భారత్ కొనసాగుతోంది. 1928లో భారత్ ఆడిన తొలి టెస్టు నుంచి ఇప్పటిదాకా జట్టుకు 38 మంది ఆటగాళ్లు కెప్టెన్లుగా వ్యవహరించారు.

# ఈ ఓటమితో ఎంతో విలువైన పాఠాన్ని నేర్చుకున్నాం

**● ఇదో అద్భుతమైన క్రికెట్ మ్యాచ్: జితేష్ శర్మ**

ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ 2025 టీ20 టోర్నీలో టీమిండియా పోరాటం ముగిసింది. శుక్రవారం బంగ్లాదేశ్‌తో జరిగిన సెమీఫైనల్లో జితేష్ శర్మ సారథ్యంలోని భారత్-ఏ సూపర్ ఓవర్‌లో ఓటమిపాలై టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఆద్యాంతం హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్.. ఆఖరికి బంగ్లాదేశ్ వశమైంది. అయితే సెమీఫైనల్లో తమ జట్టు ఓటమికి పూర్తి బాధ్యత తనదేనని కెప్టెన్ జితేష్ శర్మ తెలిపాడు. తానే మ్యాచ్‌ను ముగించాల్సిందని అభిప్రాయపడ్డాడు. తన బ్యాటింగ్ వైఫల్యంతో పాటు తప్పుడు నిర్ణయాల కారణంగానే భారత్-ఏ ఫైనల్ చేరలేకపోయిందని అంగీకరించాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్-ఏ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 194 పరుగులు చేసింది. అనంతరం భారత్ కూడా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 194 పరుగులే చేసింది. దాంతో సూపర్ ఓవర్ ఆడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే సూపర్ ఓవర్‌లో విధ్వంసకర బ్యాటర్, చిచ్చర పిడుగు వైభవ్ సూర్యవంశీని బ్యాటింగ్ పంపించకుండా జితేష్ శర్మ, రమణ్‌దీప్ సింగ్, అషుతోష్ శర్మలు బరిలోకి



దిగారు.సూపర్ ఓవర్‌లో వరుసగా రెండు బంతుల్లో జితేష్ శర్మ, అషుతోష్ శర్మలు ఔటవ్వడంతో భారత్-ఏ ఒక్క పరుగు చేయకుండానే ఆలౌటైంది. రూల్స్ ప్రకారం సూపర్ ఓవర్‌లో రెండు వికెట్లు కోల్పోతే ఆలౌటైనట్లు. అనంతరం బంగ్లాదేశ్.. తొలి బంతికే వికెట్ కోల్పోగా.. రెండో బంతిని సుయాష్ శర్మ వైడ్ వేయడంతో విజయం లాంఛనమైంది. ఈ టోర్నీలో అసాధారణ బ్యాటింగ్ ప్రదర్శన కనబర్చిన వైభవ్ సూర్యవంశీ, ప్రియాన్ష్ ఆర్యలను సూపర్ ఓవర్‌లో ఆడించకపోవడంపై విమర్శలు వచ్చాయి. ఈ ఇద్దర్నీ ఆడించి ఉంటే భారత్ గెలిచేదనే అభిప్రాయం వ్యక్తమైంది. మ్యాచ్ అనంతరం మాట్లాడిన జితేష్ శర్మ.. వైభవ్ సూర్యవంశీని సూపర్ ఓవర్‌లో ఆడించకపోవడం వెనుక ఉన్న కారణాన్ని వెల్లడించాడు. ఈ ఓటమికి తనదే పూర్తి బాధ్యత అని కూడా చెప్పాడు. 'మా జట్టులో వైభవ్ సూర్యవంశీ, ప్రియాన్ష్ ఆర్య పవర్ ప్లే ఆడటంలో మాస్టర్లు. డెత్ ఓవర్లలో నాతో పాటు అషుతోష్ శర్మ, రమణ్‌దీప్‌లు భారీ షాట్లు ఆడగలరు. ఈ క్రమంలోనే సూపర్ ఓవర్ లైనప్‌ను జట్టుగా నిర్ణయించాం. కానీ ఎవర్నీ ఆడించాలనే తుది నిర్ణయం మాత్రం నేను తీసుకున్నా. ఇదో అద్భుతమైన క్రికెట్ మ్యాచ్. ఈ ఓటమితో ఎంతో విలువైన పాఠాన్ని నేర్చుకున్నాం. ఈ ఓటమికి పూర్తి బాధ్యత నాదే. జట్టులో సీనియర్ ఆటగాడిగా నేను ఈ మ్యాచ్‌ను ముగించాల్సింది. ఈ టోర్నీలో ఎన్నో విషయాలను నేర్చుకున్నాం. ఈ కుర్రాళ్లు ఏదో ఒక రోజు భారత్‌కు ప్రపంచకప్ అందిస్తారు. ప్రతిభ విషయంలో మా కుర్రాళ్లు ఆకాశాన్ని తాకుతున్నారు.

# ట్రావిస్ హెడ్ మా ఆశలను చిదిమేశాడు

**● ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ వెల్లడి**

ఆస్ట్రేలియా బ్యాటర్ ట్రావిస్ హెడ్ విధ్వంసకర బ్యాటింగ్‌తోనే యాషెస్ సిరీస్‌లో శుభారంభం అందుకోలేకపోయామని ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ తెలిపాడు. ఈ మ్యాచ్ పూర్తిగా తమ నియంత్రణలో ఉందని భావించామని, కానీ ట్రావిస్ హెడ్ తనదైన బ్యాటింగ్‌తో తమ విజయవకాశాలను లాగేసుకున్నాడని చెప్పాడు.పెర్త్ వేదికగా శనివారం ముగిసిన తొలి టెస్ట్‌లో ఆస్ట్రేలియా 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. బౌలర్లు ఆధిపత్యం చెలాయించడంతో రెండు రోజుల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌లో ట్రావిస్ హెడ్(83 బంతుల్లో 16 ఫోర్లు, 4 సిక్సలతో 123) విధ్వంసకర శతకంతో చెలరేగాడు. టీ20 తరహా బ్యాటింగ్‌తో హోరాహోరీ తప్పదని భావించిన మ్యాచ్‌ను ఏకపక్షంగా ముగించాడు.ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన బెన్ స్టోక్స్.. ట్రావిస్ హెడ్‌పై ప్రశంసల జల్లు కురిపించాడు. 'ఈ పరాజయంతో షాక్‌కు గురయ్యాను. ట్రావిస్ హెడ్ అద్భుతమైన ప్రదర్శన కనబర్చాడు. దూకుడుగా ఆడాడు. ఇది ఓ గొప్ప ఇన్నింగ్స్. ఆసీస్ ఆటగాళ్లు చాలా ధైర్యంగా ఆడి..



మ్యాచ్‌ను తమ నియంత్రణలోకి తీసుకున్నారు. క్రీజులో సెట్ అయితే భారీ ఇన్నింగ్స్ ఆడేందుకు ప్రయత్నించాలి. ట్రావిస్ హెడ్ తన విధ్వంసంతో మా ఆశలను చిదిమేశాడు. ఈ పిచ్‌పై రిస్క్ తీసుకొని ఆడినవారికే ఆశించిన ఫలితం దక్కింది. ముఖ్యంగా బౌలర్లపై ఒత్తిడి తెచ్చినవారే పరుగులు చేయగలిగారు.ట్రావిస్ హెడ్‌ను ఔట్ చేసేందుకు మేం మూడు, నాలుగు ప్రణాళికలను ప్రయత్నించాం.

## ప్రభాస్ ఫౌజీపై ప్రీక్వెల్ ఊహాగానాలు...




ఇప్పటి వరకు రెబల్ స్టార్ 'ప్రభాస్' సీక్వెల్ మూవీస్ మాత్రమే చేశారు. రెండు భాగాలుగా వచ్చిన 'బాహుబలి' భారీ విజయాన్ని సాధించగా.. నెక్ట్స్ కల్కి 2, సలార్ 2 రెడీ అవుతున్నాయి. ఈ లిస్ట్‌లో రాజాసాబ్ కూడా ఉంది. అయితే ఇవన్నీ సీక్వెల్స్ మాత్రమే. ఇప్పుడు ఓ సినిమాకు ప్రీక్వెల్ ప్రయత్నాలు జరుగుతున్నట్టుగా తెలుస్తోంది. ప్రస్తుతం ప్రభాస్ నటిస్తున్న సినిమాల్లో 'ఫౌజీ' కూడా ఒకటి. సెకండ్ వరల్డ్ వార్ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాకు హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. వచ్చే ఏడాది ఆగష్టులో ఈ సినిమా రిలీజ్‌కు ప్లాన్ చేస్తున్నారు. ఇమాన్వీ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ వారు భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. అయితే ఫౌజీ చిత్రానికి ప్రీక్వెల్ చేసే ప్లానింగ్‌లో ఉన్నారట రాఘవపూడి. ఇప్పటి వరకు వచ్చిన ఫౌజీ అవుట్ పుట్ పట్ల ప్రభాస్ చాలా హ్యాపీగా ఉన్నారట. హను వర్క్‌కు ఫిదా అవుతున్నాడట డార్లింగ్. అందుకే ఆయనతో మరో సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా ఓ టాక్ ఉంది. ఇప్పుడు దాదాపుగా ప్రీక్వెల్ ఫిక్స్ అయినట్టేనని తెలుస్తోంది. అయితే ఫౌజీ రిజల్ట్‌ను బట్టి ఈ ప్రాజెక్ట్ ఉంటుందా?, ఉండదా? అనేది డిసైడ్ కానుంది. పౌజీ హిట్ అయితే ప్రీక్వెల్ ఉండే ఛాన్స్ ఉంది, లేదంటే లేదు. ఏదేమైనా ఫౌజీ మాత్రం మామూలుగా ఉండదనేది ఇండస్ట్రీ ఇన్‌సైడ్ టాక్. ఇందులో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నారు. యుద్ధంలో పుట్టిన ప్రేమకథగా ఈ సినిమా ఉంటుందని ముందు నుంచి ప్రచారంలో ఉంది. మరి ఈసారి హను ఎలా ప్లాన్ చేస్తున్నాడో చూడాలి.

## మహిళలు బలహీనులు కాదు..
# బలవంతులు

### నటి రష్మిక మందన్నా కామెంట్స్



ప్రస్తుతం ఫుల్ ఫామ్‌లో దూసుకెళ్తున్న హీరోయిన్ రష్మిక మందన్నా, భాష ఏదైనా పట్టించుకోకుండా వరుస సినిమా ప్రాజెక్టులతో బిజీగా గడుపుతోంది. అదే వేగంతో విజయాలు కూడా అందిపుచ్చుకుంటూ స్టార్ హీరో రేంజ్ ఫ్యాన్‌బేస్‌ను సంపాదించుకుంది. తాజాగా విడుదలైన 'గర్ల్‌ఫ్రెండ్' సినిమాతో మరో హిట్ తన ఖాతాలో వేసుకున్న రష్మిక, సినిమాలకే కాకుండా సోషల్ మీడియాలో కూడా యాక్టివ్‌గా ఉండి అభిమానులతో కంటిన్యూ టచ్‌లో ఉంటుంది. ఇటీవల ఆమె స్త్రీశక్తి గురించి ఓ ఆసక్తికరమైన పోస్ట్‌ను షేర్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షించింది. అమ్మాయిలంతా ఏకమై నిలిస్తే ఆ శక్తిని ఎవరూ ఆపలేరని ఆమె స్పష్టంగా తెలిపింది. మహిళల మధ్య ఉండే భావోద్వేగ అనుబంధం వేరే స్థాయిలో ఉంటుందని, మంచి స్నేహితురాలితో దగ్గరైతే జరగబోయే విషయాలు ముందే అర్థమైపోతాయనే ఫీలింగ్ కలుగుతుందని చెప్పింది. స్త్రీలు ఒకరికొకరు మద్దతు ఇస్తే జీవితం మరింత సులభమవుతుందని, వారు బలహీనులు కాదు, ఎంతో ప్రేమతో, బలంతో ఉండే వ్యక్తులని రష్మిక పేర్కొంది. ఎల్లప్పుడూ తనతో ఉండే స్నేహితురాళ్లకు కృతజ్ఞతలు చెబుతూ, ప్రతి ఒక్కరి జీవితంలో కూడా ఇలాంటి మంచి ఫ్రెండ్స్ ఉండాలని కోరుకుంటు న్నానని ఆమె

## సినిమాలో ఎఐ ట్రెండ్
# మహ్మదన్ రఫీతో సోనూ నిగమ్ పాట

కృత్రిమ మేధ ఏఐ సంగీత రంగంలోనూ సరికొత్త ట్రెండ్‌ను క్రియేట్ చేస్తోంది. ఏఐతో ఇప్పటి వరకూ దివంగత గాయకుల గొంతులను సినిమాల్లో వినిపించారు సంగీత దర్శకులు. ఇప్పుడీ ట్రెండ్‌ను గాయకుడు సోనూ నిగమ్ లైవ్ కాన్సర్ట్‌లోకి తెచ్చారు. లైవ్‌లో ఏఐ వినియోగించి దివంగత గాయకుడు మహమ్మద్ రఫీతో కలిసి డ్యుయెట్ పాడి ఔరా అనిపించారు. ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్‌లో సోనూ నిగమ్ కాన్సర్ట్ ఏర్పాటు చేశారు. అందులో రఫీకి సోనూ నిగమ్ అద్భుతమైన నివాళు లర్పించారు. ఏఐ టెక్నాలజీని ఉపయోగించి రఫీతో గొంతుకలిపారు. స్క్రీన్‌పై రఫీ వీడియో, ఆయన



గొంతు వినిపించడంతో అభిమానులు భావోద్వేగానికి గురయ్యారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'ఇది మరపురాని అనుభూతి' అని అభిమానులు పేర్కొనగా, 'ఏఐని సరిగ్గా ఉపయోగించారు. ఇది కొత్త ట్రెండ్' అంటూ పలువురు ప్రశంసలు కురిపించారు. 1924 డిసెంబరు 24న జన్మించిన ఆయన ఎన్నో భాషల్లో వేల పాటలు పాడి రికార్డులు సృషించారు. ఆయన బయోపిక్ తీసేందుకు బాలీవుడ్‌లో సన్నాహాలు జరుగుతున్నాయి. ఇక సోనూ నిగమ్ హిందీతో పాటు దక్షిణాది చిత్రాల్లోనూ సూపర్ హిట్ సాంగ్స్‌తో అలరిస్తున్నారు.

## మోహన రాగ మ్యూజిక్ లాంచ్ చేసిన మంచుమనోజ్

టాలీవుడ్ నటుడు మంచు మనోజ్ తన కెరీర్‌లో కొత్త అధ్యాయాన్ని ఆరంభించారు. ఈసారి సినీ సెట్‌లో కాదు? సంగీత ప్రపంచంలోకి అడుగుపెట్టారు. ఆయన కొత్త మ్యూజిక్ లేబుల్ 'మోహన రాగ మ్యూజిక్' శనివారం అధికారికంగా లాంచ్ అయింది. చాలా ఏళ్లుగా తన మనసులో దాగి ఉన్న ఈ కల నేడు నెరవేరిందని మనోజ్ భావోద్వేగంగా వెల్లడించారు. ట్విటర్‌లో 'మోహన రాగ మ్యూజిక్' పేరుతో ఓ సరికొత్త సంగీత సంస్థను ప్రారంభించబోతున్నట్టు చెప్పుకొచ్చారు మంచు మనోజ్. మ్యూజిక్ అంటే తనకు ఎంతో ఇష్టమని? ఈ సంస్థ ద్వారా న్యూ యంగ్ టాలెంట్‌ను ప్రోత్సహించనున్నట్లు చెప్పుకొచ్చాడు. 'లోకల్ హార్ట్స్, గ్లోబల్ బీట్' అంటూ క్యాప్షన్ ఇచ్చారు. సంగీతం ఎల్లప్పుడూ నా ఎస్కేప్. నా ఎక్స్‌ప్రెషన్, నా నిజం. ఈ రోజు ఆ జర్నీ డెవలప్ అవుతోంది. నా కొత్త ప్రపంచ మ్యూజిక్ వెంచర్ ఇంట్రడ్యూస్ చేస్తున్నాను. మోహన రాగ మ్యూజిక్? యంగ్ టాలెంట్, కరేజ్, నిర్భయమైన సృజనాత్మక కోసం నిర్మించాం అని మంచు మనోజ్ స్పష్టం చేశాడు. నటుడిగా ఎన్నో సినిమాల్లో తనకంటూ ప్రత్యేకమైన మార్క్ సంపాదించిన మనోజ్, సంగీతంపై కూడా మంచి పట్టు ఉన్న సంగతి చాలా మందికి తెలియదు. పోటుగాడు సినిమాలో 'ప్యార్ మే




పడిపోయా' పాటను స్వయంగా పాడారు. కరోనా సమయంలో విడుదల చేసిన 'అంతా బాగుంటాంద్రా' పాటకు విపరీతమైన స్పందన వచ్చింది అంతేకాదు పిస్తా పిస్తా, ఎన్నో ఎన్నో, ప్రాణం పోయే బాధ వంటి పాటలకు లిరిక్స్ కూడా రాశారు. అతని స్వరంలో ఉండే సహజమైన ఎమోషన్, సంగీతాన్ని వ్యక్తీకరించే తీరు ప్రత్యేకమని ఆయన అభిమానులు అప్పుడప్పుడూ చెబుతుంటారు. మనోజ్ తండ్రి డాక్టర్ మంచు మోహన్ బాబు, అన్న మంచు విష్ణు, అక్క లక్ష్మీ మంచు సినిమాలకు సంగీతం, యాక్షన్ విభాగాల్లో కూడా పనిచేసిన విషయాన్ని మనోజ్ గుర్తుచేశారు. మోహన రాగ అనే పేరుకు తనకూ, తన కుటుంబానికీ ప్రత్యేకమైన అనుబంధం ఉందని తెలిపారు.

# వారణాసిలో మ్యూజిక్ అదుర్స్

### ఆరు పాటలుంటాయని హింట్ ఇచ్చిన కీరవాణి




ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ట్రెండింగ్‌లో ఉన్న సినిమా 'వారణాసి'. రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా తెరకెక్కుతోన్న ఈ యాక్షన్ అడ్వెంచర్ మూవీకి సంబంధించిన ప్రతి వార్త క్షణాల్లో వైరల్ అవుతోంది. ప్రజలు కూడా ఈ మూవీపై క్యూరియసిటీతో ఉన్నారు. తాజాగా చిత్ర సంగీత దర్శకుడు కీరవాణి ఈ సినిమాపై మ్యూజికల్ అప్‌డేట్ ఇచ్చారు. గోవా వేదికగా జరుగుతోన్న ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫి) వేడుకలకు హాజరైన కీరవాణి.. 'వారణాసి'లో సంగీతం ఎవరూ ఊహించని స్థాయిలో ఉంటుందన్నారు. 'అభిమానులు ఈ చిత్రంలో అద్భుతమైన సంగీతాన్ని వింటారు. అంతకు మించి ఇప్పుడే ఈ ప్రాజెక్ట్ గురించి ఏం చెప్పలేను. 'వారణాసి'లో మొత్తం ఆరు పాటలు ఉంటాయి. మనం చేసే పని ఏదైనా కానీ.. దానిపై మనకు స్పష్టత, మనపై మనకు నమ్మకం ఉంటే ఏవిషయమూ గందరగోళంగా అనిపించదు. ఒత్తిడిగా కూడా ఉండదు. నాకు ఈ ప్రాజెక్ట్ విషయంలో ఎటువంటి గందరగోళం లేదని చెప్పారు. ఇప్పటికే ఈ సినిమాలో 'రణ కుంభ' ఆడియో సాంగ్ ప్రేక్షకులను ఆకట్టుకుంటూ యూట్యూబ్‌లో ట్రెండ్ సృష్టిస్తోంది. రాజమౌళి తెరకెక్కించే సినిమాలకు ఆయన సోదరుడు కీరవాణి సంగీతం అందిస్తారు. గతంలో వీరిద్దరి కాంబోలో వచ్చిన 'స్టూడెంట్ నెం.1', 'యమదొంగ', 'మగధీర', 'ఈగ', 'బాహుబలి'లోని పాటలు నేటికీ సోషల్‌మీడియా రీల్స్‌లో వైరల్ అవుతూనే ఉన్నాయి. ఇక వీరి కాంబోలో వచ్చిన 'ఆర్ఆర్ఆర్'లోని 'నాటు నాటు' పాటను ఆస్కార్ వరించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం 'వారణాసి'కి సంబంధించిన ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



# పెళ్లి తర్వాత మరింత స్పీడ్..

### కొత్త ప్రయాణాన్ని మొదలు పెట్టబోతున్న కీర్తి సురేశ్



జాతీయ ఉత్తమ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేశ్ తన కెరీర్‌లో మరో కీలక అడుగు వేయడానికి సిద్ధమవుతున్నారు. నటిగా ఉన్నత స్థాయిలో రాణిస్తున్న ఆమె, ఇప్పుడు దర్శకత్వం వైపు దృష్టి సారించారు. తాను సొంతంగా ఓ స్క్రిప్ట్ రాస్తున్నట్లు తాజాగా వెల్లడించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రస్తుతం ఆమె నటిస్తున్న 'రివాల్వర్ రీటా' సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఈ ఆసక్తికర విషయాన్ని బయటపెట్టారు. పెళ్లి తర్వాత హీరోయిన్ల కెరీర్ నెమ్మదిస్తుందనే అభిప్రాయాన్ని కీర్తి సురేశ్ పూర్తిగా మార్చేశారు. వివాహం తర్వాత కూడా వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. తాను మహానటిగా వెండితెరపై ఆవిష్కరించిన సావిత్రి కూడా దర్శకురాలు కావడం, ఇప్పుడు కీర్తి కూడా అదే బాటలో పయనించాలని అనుకోవడం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. నటిస్తూనే దర్శకత్వం చేయడం అంత సులభం కాకపోయినా, ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇదే సమయంలో తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుతూ, తన భర్త సినిమాల్లోకి వచ్చే అవకాశం లేదని స్పష్టం చేశారు. "ఆయనకు నటనపై ఆసక్తి లేదు, నాతో నటించే ఛాన్స్ లేదు" అని నవ్వుతూ చెప్పారు.

Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com